


# పరిశుద్ధ గ్రంథము
# నందలి
# పేర్లు - వాటి అర్థములు


రెవ. వి. దాసుబాబు
సెల్ : 98488 58035

# గమనిక

క్రైస్తవ సహోదరులకు శుభములు....

మనము ప్రయాణములలో వున్నప్పుడు, ఇతర ప్రాంతములకు వెళ్ళినప్పుడు వాక్యము ధ్యానించు సమయంలో బైబిల్‌లోని కొన్ని పేర్లకు అర్ధములు తెలియక ఇబ్బందిపడుతూ ఉంటాము. గనుక బైబిల్‌లోని పేర్లకు అర్ధాలు కలిగిన ఈ పుస్తకమును మొబైల్‌లోకి **PDF Format** లో పంపిస్తున్నాము. మీ మొబైల్‌లో **PDF Format** లేని యెడల **Adobe Reader** అనే **Software** ని **Download** చేసుకోండి.

ఈ**PDF** పుస్తకము మీకు సహకారంగా వుంటుందని ఆశిస్తున్నాము. దీని అనేక మందికి **Forward** చేసి మీరు వారికి సహకరించవలసినదిగా కోరుతున్నాము.

అ ------------------ 1-7
ఆ ------------------ 7-8
ఇ ------------------ 8-10
ఈ ------------------ 10
ఉ ------------------ 10
ఎ ------------------ 11-13
ఏ ------------------ 13-15
ఐ ------------------ 15
ఒ ------------------ 15,16
ఓ ------------------ 16
ఔ ------------------ 16
క ------------------ 16,17
కా ------------------ 17,18
కి ------------------ 18
కీ ------------------ 18
కు ------------------ 18
కూ ------------------ 18
కృ ------------------ 18
కె ------------------ 18,19
కే ------------------ 19
కై ------------------ 19
కొ ------------------ 20
కో ------------------ 20
కౌ ------------------ 20
ఖో ------------------ 20
గ ------------------ 20
గా ------------------ 20, 21
గి ------------------ 21
గీ ------------------ 21
గు ------------------ 21,22
గె ------------------ 21
గే ------------------ 22
గొ ------------------ 22
గో ------------------ 22
జ ------------------ 23
జా ------------------ 23
జి ------------------ 23
జీ ------------------ 23
జూ ------------------ 23
జె ------------------ 23, 24
జే ------------------ 24
జొ ------------------ 24
ట ------------------ 24
టా ------------------ 24
టి ------------------ 24
టె ------------------ 25
టో ------------------ 25
త ------------------ 25

తా ------------------ 25
తి ------------------ 25,26
తీ ------------------ 26
తు ------------------ 26
తూ ------------------ 26
తె ------------------ 26
తే ------------------ 26,27
తొ ------------------ 27
తో ------------------ 27
థూ ------------------ 27
థె ------------------ 27
ద ------------------ 27
దా ------------------ 27
ది ------------------ 28
దీ ------------------ 28
దు ------------------ 28
దూ ------------------ 28
దె ------------------ 28
దే ------------------ 28
దై ------------------ 29
దొ ------------------ 29
దో ------------------ 29
న ------------------ 29
నా ------------------ 29
ని ------------------ 30
నీ ------------------ 30
నె ------------------ 30
నే ------------------ 31
నో ------------------ 31
ప ------------------ 31,32
పా ------------------ 32
పి ------------------ 32
పీ ------------------ 32
పు ------------------ 32
పూ ------------------ 33
పె ------------------ 33
పే ------------------ 33
పొ ------------------ 33,34
పో ------------------ 34
పౌ ------------------ 34
ఫ ------------------ 34
ఫి ------------------ 34
ఫీ ------------------ 34
ఫు ------------------ 34
ఫే ------------------ 34
ఫొ ------------------ 34

బ ------------------ 34,35
బా ------------------ 35,36
బి ------------------ 36
బు ------------------ 36
బూ ------------------ 36
బె ------------------ 36,37
బే ------------------ 37,38
బొ ------------------ 38
బో ------------------ 39
మ ------------------ 39,40
మా ------------------ 40
మి ------------------ 41
మీ ------------------ 41
ము ------------------ 41
మూ ------------------ 42
మ్య ------------------ 42
మె ------------------ 42,43
మే ------------------ 43
మొ ------------------ 43
మో ------------------ 43
య ------------------ 43, 44
యా ------------------ 44,45
యి ------------------ 45
యు ------------------ 45
యూ ------------------ 46
యె ------------------ 46,47,48
యే ------------------ 48
యొ ------------------ 48
యో ------------------ 48,49
ర ------------------ 49
రా ------------------ 49,50
రి ------------------ 50
రీ ------------------ 50
రూ ------------------ 50
రె ------------------ 50
రే ------------------ 51
రొ ------------------ 51
రో ------------------ 51
ల ------------------ 51
లా ------------------ 51
లి ------------------ 51
లు ------------------ 52
లూ ------------------ 52
లె ------------------ 52
లే ------------------ 52
లో ------------------ 52

వ ------------------ 52
వా ------------------ 52
వీ ------------------ 53
వై ------------------ 53
శ ------------------ 53
శా ------------------ 53
శి ------------------ 53
శూ ------------------ 53
శె ------------------ 53
శో ------------------ 53
ష ------------------ 53,54
షా ------------------ 54
షి ------------------ 54,55
షీ ------------------ 55
షు ------------------ 55
షూ ------------------ 55,56
షె ------------------ 56
షే ------------------ 57
షో ------------------ 57
స ------------------ 57,58
సా ------------------ 58
సి ------------------ 58
సీ ------------------ 58,59
సు ------------------ 59
సూ ------------------ 59
సె ------------------ 59,60
సే ------------------ 60
సొ ------------------ 60
సో ------------------ 60
సౌ ------------------ 60
హ ------------------ 60,61,62
హా ------------------ 62,63
హి ------------------ 63
హీ ------------------ 63
హు ------------------ 63
హూ------------------ 63,64
హె ------------------ 64
హే ------------------ 64,65
హొ ------------------ 65
హో ------------------ 65

# అ

అంతిప = తండ్రి కొరకు, లేక పుట్టిన దేశము నకు విరోధి
అంతిపత్రి = అంతిపత్రు అను వాని పురము
అంతియొకయ = ఎదురుగా కొట్టబడినది.
అంతోతియా = యెహోవా యొక్క ప్రత్యుత్తరములు
అంద్రెయ = పౌరుషము గలవాడు
అంద్రోనీకు = విజయశాలి
అంఫిపొలి = ఇరుకుపురము
అంప్లీయతు = విస్తరించినవాడు లేక విశాలపరచబడినవాడు
అకయ = ప్రలాపించుట లేక అకయకు యొక్క దేశము
అక్కదు = దుర్గము
అక్రబ్బీము = తేళ్లు
అకాను = బాధ లేక హింస
అకాయికు = అకయ నుండి వచ్చినవాడు లేక అకాయ దేశీయుడు.
అక్సా = కడియము లేక అందె
అక్జీబు = అబద్ధము లేక శూన్యము
అకుల = పక్షిరాజు లేక గ్రద్ద
అక్కూబు = పొంచి యుండుట లేక కుయుక్తి గలవాడు
అకెల్దమ = రక్తభూమి
అక్కో = ఇరుకైనది లేక వేడిగా నుండు ఇసుక
అక్బోరు = చుంచు
అక్షాపు = ప్రతిష్ఠితమైనది లేక భ్రమ
అగగు = ఉన్నతుడు లేక మండుచున్నవాడు
అగబు = మిడుత
అగాగీయుడు = అగగు వంశస్థుడు
అగ్రిప్ప = వేటకాడు
అజజ్యాహు = యెహోవా శక్తిమంతుడు లేక యెహోవా చేత బలమునొందిన వాడు
అజన్యా = యెహోవా వినువాడు
అజనోత్తాబోరు = తాబోరు పర్వత శిఖరములు లేక తాబోరు చెవులు
అజరేలు = దేవుడు సహాయుడై యున్నాడు.
అజర్యా = యెహోవా సహాయకుడైయున్నాడు.
అజల్యా = యెహోవా చేత ప్రత్యేకింపబడినవాడు
అజాజేలు = ప్రత్యేకింపబడినది లేక విడిచిపెట్టునది
అజాను = బలవంతుడు
అజ్గాదు = అదృష్టమే బలము లేక బలము గల సైన్యము
అజ్మావెతు = మరణము బలము గలది
అజ్మావెతు = యూదా బెన్యామీనీయులు
అజీజా = బలాఢ్యుడు లేక బలసినవాడు
అజీయేలు = దేవుడు బలపరచును
అజ్రీకాము = సహాయము కలిగెను
అజ్రీయేలు = దేవుడు నాకు సహాయకుడే
అజూబా = విడువబడినది
అజ్జూరు = సహాయకరము
అజ్బూకు = క్షమాపణ
అజేకా = కంచె వేయబడిన స్థలము లేక క్రొత్త ద్రాక్షతోట
అజోతు = కోట లేక దుర్గము లేక నేను పాడు చేసెదను
అజోరు = సహాయకుడు
అజ్మావెతు = మరణము, బలము గలది
అజ్రీకాము = సహాయము కలిగెను.
అటారా = కిరీటము లేక భూషణము
అటేరు = చూడుము
అతల్యా = యెహోవా బోధపరచేది లేక యెహోవా యొక్క అనుకూల సహాయము

అత్తయి = సమయోచితమైన సహాయము
అత్తలియ = సాధువైన తండ్రి
అతాకు = అనుకూల సమయము లేక బస
అతాయా = యెహోవాయే సహాయుడు లేక యెహోవాయే అనుకూలమైన సమయము
అతారోతు = కిరీటములు
అతారోతు అద్దారు = మహిమ గల కిరీటములు
అత్లాయి = నా అనుకూలమైన సహాయము
అతోరోతీయులు= అతారోతు కాపురస్థులు
అత్రోతుషోపాను= అపహరింపబడిన కిరీటములు
అదల్యా = సాక్షి లేక ఆభరణము
అద్బయేలు = దేవుడు శిక్షించును
అద్రముత్తియ = మరణం యొక్క న్యాయస్థానం
అద్రమ్మెలెకు = మహిమ గల రాజు
అద్లయి = న్యాయము
అదాదా = నాత్యాలంకరమైనది లేక పండుగ
అదామా = నేల లేక కోట
అదామి = నరుడు లేక బలపరచబడిన స్థలము
అదాయా = యెహోవా అలంకరించెను లేక యెహోవా చేత నలంకరింపబడినవాడు
అదారు = మహిమ గలది
అద్దారు = ఘనత లేక అధిక మహిమ
అద్దాను = విశాలమైనది లేక ఘనమైనది
అద్నా = సుఖానుభవము లేక సంతోషము
అద్మా = ఎర్రనిది
అద్మాతా = మరణము యొక్క మేఘము
అద్ది = నా సాక్షి, అలంకరించినది,
ఆహారమును వేటాడు పక్షి, బాధకు గురైన వ్యక్తి
అద్రియ = కర్రలేనిది
అదీతాయము= విస్తారమైన దోపుడు గల గ్రామము లేక రెట్టింపలంకారము
అదీనా = మృదువైనది లేక భూషణము
అదీయేలు = దేవుని అలంకారము లేక దేవుని భూషణము
అద్రీయేలు = దేవుని మంద లేక దేవుని ఘనత
అదుమ్మీము = ఎర్రమన్ను లేక ఎర్రని స్థలము
అదుల్లామీయుడు = అదుల్లాము కాపురస్థుడు
అదుల్లాము = దొడ్డి లేక విశ్రాంతి స్థలము
అదోనీకాము = నా ప్రభువు లేచియున్నాడు లేక దేవుడు లేచియున్నాడు
అదోనీబెజెకు = బెజెకు యొక్క ప్రభువు లేక మెరుపు గల ప్రభువు
అదోనియా = యెహోవా నా ప్రభువు
అదోనీరాము = నా ప్రభువు సర్వోన్నతుడు
అదోనీసెదెకు = నీతికి ప్రభువు
అదోను, అద్దాను = వారి అదృష్టము లేక దురుదృష్టము
అదోరయీము= రెండు దిబ్బలు
అదోరాము = మహా ఘనత, మహా మహిమ
అనన్యా = యెహోవా మేఘము లేక యెహోవా కప్పివేసెను
అననీయ = యెహోవా దయ లేక యెహోవా కృప
అనహారాతు = భయమువలని మూలుగులు లేక ఇరుకు మార్గము
అన్న = దయ గల
అనా = జవాబిచ్చువాడు లేక ఆలకించువాడు
అనాకు = కంఠహారము లేక పొడుగు మెడ గలవాడు
అనాతు = జవాబిచ్చుట లేక ఆలకించుట
అనాతోతు = జవాబులు
అనాతోతు = అనాతు యొక్క ఊరు
అనాని = నా మేఘము

అనాబు = ద్రాక్ష పండ్ల సమృద్ధి
అనాయా = యెహోవా ప్రత్యుత్తరమిచ్చును
అనీయాము = ప్రజల నిట్టూర్పులు లేక జనులు విలాపములు
అనెమ్మెలెకు = రాజు యొక్క శ్రమ లేక రాజే బండ
అపర్సత్కాయ్యులు = అష్షూర జనులలోని ఒక జాతి
అప్పయీము = ముఖము
అపార్వాయులు= అష్షూరు జనులలోని ఒక జాతి
అప్పీయా సంతపేట = రోమా పట్టణమునకు 43 మైళ్ల దూరమునున్న ఒక గ్రామము
అపెల్లె = రోమా కాపురస్థుడైన ఒక క్రైస్తవ సహోదరుడు
అపోల్లుయోను= నాశకుడు
అపోల్లో = అపొల్లో దేవతకు సంబంధి
అపోల్లోనియ = అపోల్లో స్థానము లేక పూర్ణ నాశనము
అఫియ = అలసట తీర్చుకొనుట
అప్ఫియ = ప్రియురాలు
అఫెకా = కోట లేక ఆటంకము
అబగ్తా = ద్రాక్షగానుగకు తండ్రి
అబద్దోను = నాశకుడు
అబానా = రాళ్ళుగలది
అబారీము = అవతలి ప్రదేశములు లేక వాగులు
అబ్దా = యెహోవా దాసుడు
అబ్యాతారు = సమృద్ధికి తండ్రి
అబ్రాము = తండ్రి హెచ్చింపబడెను
అబ్రాహాము = అనేక జనములకు తండ్రి
అబ్షాలోము = సమాధానమునకు తండ్రి
అబిలేనే = పాలస్తీనకు ఉత్తర ప్రదేశమందలి ఒక రాష్ట్రము
అబీ, అబీయా = నా తండ్రి

అబీగయీలు = సంతోషాస్పదము లేక ఆనందమునకు కారణము
అబీటలు = మంచు పుట్టించెడిది
అబీదా = తండ్రి వివేకి లేక వివేకాస్పదము
అబీదాను = తండ్రి న్యాయాధిపతి లేక తీర్పుకుతండ్రి
అబీనాదాబు = తండ్రి దయగలవాడు లేక ఔదార్యము గల తండ్రి
అబీనోయము= మధురమైన తండ్రి
అబీమాయేలు= దేవుడే నా తండ్రి
అబీమెలెకు = రాజుకు తండ్రి
అబీమల్బోను, అబీయేలు = బలము గల తండ్రి
అబీయా, అబీయాము = యెహోవా నా తండ్రి
అబీయాసాపు = తండ్రి సమకూర్చువాడు
అబీయెజ్రీయులు = మనష్షే గోత్రికులు
అబీయెజెరు = తండ్రి సహాయకుడై యున్నాడు.
అబీయేతాము= మిక్కిలి ఆకలి గల తండ్రి
అబీయేలు = నా తండ్రి బలవంతుడు లేక దేవుడే నా తండ్రి
అబీరాము = తండ్రి హెచ్చింపబడును లేక ఉన్నతుడైన తండ్రి
అబీషగు = తండ్రి తిరుగును లేక నా తండ్రీ తప్పు చేసినవాడు
అబీషాలోము = సమాధానములనకు తండ్రి
అబీషూవ = తండ్రి రక్షకుడు
అబీషూరు = తండ్రి గోడ వంటి వాడు
అబీషై = ధనాస్పదము లేక దానమునకు తండ్రి
అబీహయిలు = తండ్రి బలము గలవాడు
అబీహు = ఆయనే నా తండ్రి
అబీహూదు = నా తండ్రి ఘనుడు, ఘనుడైన తండ్రి
అబ్దీ = దాసుడు
అబ్దీయేలు = దేవుని దాసుడు
అబెసు = తెలుపు లేక తగరము
అబ్దెయేలు = దేవుని దాసుడు

అబెద్నెగో = నెగోదాసుడు, దానియేలుతో కూడ రాజైన నెబుకద్నెజరు చెరపట్టిన యూదుల ప్రధానులలో అజర్యాయను పేరు గల ఒక యౌవనుడు

అబ్నేరు = వెలుగు గల తండ్రి

అబ్దోను = దాస్యము

అమజ్యా = యెహోవా శక్తిమంతుడు

అమర్యా = యెహోవా సెలవిచ్చిన మాట

అమష్షయి = దోపుడు సొమ్ము మోసికొనిపోవుట

అమస్యా = యెహోవా భరించునున లేక యెహోవా బలవంతుడు

అమాదు = నివసించు ప్రజలు

అమాన = ఖాయమైనది, స్థిరమైన ఏర్పాటు

అమాము = కూర్పు లేక కూడిక

అమాలేకీయుడు = అమాలేకు వంశస్థుడు

అమాలేకు = లోయ నివాసి లేక నాకెడువాడు లేక యుద్ధసన్నద్ధుడు

అమాశా = భారము

అమాశై = భారము గలది లేక భారములు మోయువాడు

అమ్మా = తలికల లేక జలవాసిక

అమ్రాపేలు = బలవంతమైన జనము

అమ్రామీయులు = అమ్రాము వంశస్థులు

అమ్రాము = అనుభవము లేనివాడు లేక హెచ్చింపబడిన జనము

అమిత్తయి = యెహోవా సత్యవంతుడు లేక నమ్మతగినవాడు

అమ్మినాదాబు = జనులు దయగలవారు లేక నా జనులు ఇష్టపూర్వకముగానిచ్చువారు

అమీషదాయి = సర్వశక్తుడు నాబంధువుడు లేక నా జనులు శక్తిగలవారు

అమీహూదు = బంధువుడు మహిమ కలిగించును లేక నా జనులు ఘనులు

అమ్మీజాబాదు = బంధువుడు దానమిచ్చెను

అమ్మీయేలు = నా జనులు బలవంతులు

అమ్జీ = పుష్టిగలవాడు

అమోరీయుడు= పర్వత నివాసి

అమోరీయులు= పర్వత నివాసులు

అమ్మోను = నమ్మకమైనవాడు, నమ్మతగినవాడు

అమ్మోనీయుడు= బెన్నమ్మి వంశస్థులలో ఒకడు

అమ్మోనీయురాలు= బెన్నమ్మి వంశస్థురాలు

అమ్మోను = తోటి దేశస్థుడు

అయ్యలెత్‌షహర్ = వేకువ లేడి

అయ్యా = పాడు దిబ్బ, గద్ద లేక రాబందు

అయ్యాలోను = లేళ్ల ఉనికిపట్టు

అయిన్ = హెబ్రీ అక్షరములలో పదహారవది

అయీను, ఆయిని = నేత్రము లేక ఊట

అరబి, అరేబియా = అరణ్యము లేక గొడ్డుప్రదేశము

అరబీయుడు = అరణ్య నివాసి

అరబీయులు = అరబి అను అరణ్యమందలి నివాసులు

అరమ్నహరాయీమీయులు = రెండు నదుల మధ్య నుండు ఆరాము వారు

అర్తహషస్త = మహారాజు

అర్పక్షదు = షేము కుమారులలో నొకడు

అర్వదు = తిరుగుచున్నది లేదా ఆశ్రయము

అరా = బలముగలవాడు

అరాదు = పారిపోయినవాడు లేక అడవి గాడిద

అరాను = అడవి మేక

అరాబా = మైదానము

అరామ్నహరయిము = మెసపొతేమియ దేశము

అరామీయురాలు = మనష్షే ఉపపత్ని

అరాము = హెచ్చింపబడినది

అరారాతు = శాపనివారము లేక సృష్టి
అర్నాను = చురుకుగలవాడు లేక నిత్యమైన సింహము
అర్వాదు = ఆశ్రయము లేక విశ్రాంతి స్థలము బలమైన ఒక పురము
అర్బా = అనాకీయుల వంశకర్త
అర్బాతీయుడు = అరబాగ్రామస్థుడు
అర్వాదీయులు = అర్వాదు నివాసులు
అర్వా = వేడుక
అరిమతయియ = ఎత్తయిన స్థలము లేక పర్వత శిఖరము
అరిస్తర్కు = అధికారులలో శ్రేష్టుడు
అరిస్టొబూలు = ఆలోచన కర్తలలో శ్రేష్టుడు
అర్థిప్ప = గుఱ్ఱమునకధిపతి
అరీదాత = శాసన సంబంధమైన సింహము
అరీదై = సింహము చాలును
అరీయేలు = దేవుని సింహము
అరీసై = నా ధ్వజముల యందలి సింహం
అరీహేను = సింహము
అర్కీయుడు = పొడుగు గలవాడు
అర్కీయులు = అర్కా అను గ్రామస్థులు
అర్బీయుడు = అరాబు అను ఊరివాడు
అరుబ్బోతు = అల్లిక కిటికీలు లేక ఆవరణములు
అరూమా = ఉన్నత స్థలము లేక హెచ్చింపబడుదును
అరెత = సన్మార్గుడు
అర్కెలాయి = ప్రజల పాకుడు
అర్కెవాయులు= అర్కె అను గ్రామస్థులు
అర్తెమా = అర్తెమి దేవిక సంబంధి లేక క్షేమముగా నుండువాడు
అర్తెమిదేవి = ఆకాశరాణి
అరేబియా = అరబి దేశము
అరేయొపగు = ఒక సభకూడుకొనెడు

అరేయొపాగీతుడు = అరెయొపాగను సమాజ సభికుడు
అరేలీ = సింహముకున్న పరాక్రమము గలవాడు
అరేలీయులు = అరేలీ వంశస్థులు
అరోయేరు = అరొయేరు కాపురస్థుడు
అరోయేరు = దిక్కులేనిది, దిగంబరమైనది
అర్గోబు = సింహముల గుహ లేక రాళ్ల కుప్ప లేక సేద్య భూమి
అర్దోను = జయశాలి లేక సంతతివాడు
అర్నోను = వడిగా బోవునది లేక నిత్య సింహము
అర్మోని = నగరమునకు సంబంధమైనది లేక నారాజు నగరు
అర్యోకు = ఆకాశరాణి యొక్క దాసుడు
అరౌనా = సంతోషముతో కేకలు వేయువాడు
అల్తష్షేతు = కొట్టివేయకూడదు లేక నశింపజేయకూడదు
అలమ్మేలెకు = రాజు యొక్క సింధూర వృక్షము
అల్వయి = మారుట లేక ప్రధాని
అలామోతు = కన్యకలు
అల్ఫా = గ్రీకు అక్షరములలో మొదటిది
అల్వా = మహోన్నతుడు, ఎత్తయినవాడు
అల్వాను = ఎత్తయిన వాడు, మహోనీయుడు
అలెక్సెంద్రియ = అలెక్సందరు యొక్క పురము
అలెక్సెంద్రియులు = అలెక్సంద్రియ పట్టణస్థులు
అలెక్సంద్రు = మానవులను కాపాడువాడు లేక మానవులకు సహాయకుడు
అల్లెమెతు = దాగుచోటు, మరుగుస్థలము
అల్మోదాదు = షేము వంశస్థులలో నొకడు
అల్మోను = మరుగుచేయబడుట లేక దాగుచోటు

అల్మోనుదిబ్లాతాయీము = సీహోను దేశమందలి ఒక గ్రామము
అల్లోను = సింధూర వృక్షము
అల్లోనుబాకూత్= ఏడ్పు చెట్టు లేక అంగలార్పు గల సింధూర వృక్షము
అవ్వా = చెరపబడినది లేక ప్రవేశము
అవీతు = పాడు శేషములు
అశర్యేలు = దేవుడు బంధించెను లేక దేవుని ప్రధానుడు
అశాయా = యెహోవా కర్త
అశాహేలు = దేవుడు చేసెను లేక దేవుడే కర్త
అశ్విని = చిహ్నము లేక పౌలు రోమాకు ప్రయాణము చేయుట కెక్కిన ఓడ యొక్క పేరు
అశీయేలు = దేవుడే కర్త
అశ్రీయేలీయులు = అశ్రీయేలు సంతతివారు
అశ్రీయేలు = దేవుని మ్రొక్కుట
అషర్యేలా = దేవుని యెడల యదార్థవంతుడు
అష్కనజు = ప్రోక్షింపబడినవాడు
అష్టమశ్రుతి = ఒక రాగము యొక్క పేరు
అస్తారోత్ కర్నాయిము = రెండు కొమ్ములు గల అష్తరోతు
అష్తారోతు = భార్య, ఫిలిష్తీయుల పూజించెడి ఒక దేవత, అన్యదేవతతో సంబంధించినది.
అష్నా = బలముగలది లేక దుర్గము
అష్వాతు = ఆలోచన గలవారు
అష్మీమా = ఒక విగ్రహము
అష్షూరీయులు = మహాబలవంతులు
అష్షూరు = మహాబలవంతుడు
అష్షూరు = లోయ లేక మెట్ట లేక సరళమైనది
అష్కెలోనీయులు = అష్కెలోనను ఫిలిష్తీయుల పట్టణములోని నివాసులు
అష్కెలోను = వలసపోవుట
అష్పెనజు = రాజైన నెబుకద్నెజరు నపుంసకులకు అధిపతి
అషేరా = కనానీయులు దేవతలలో నొకటి
అష్బేయ = సాక్షిగా పెట్టనిమ్ము లేక ప్రమాణము చేయింతును
అష్బేలీయులు = అష్బేలు వంశస్థులు
అష్బేలు = ప్రభువు మనుష్యుడు లేక బయలు సంబంధుడు
అష్డోదీయులు= అష్డోదను ఫిలిష్తీయులపట్టణము లోని నివాసులు
అష్డోదు = కోట, ఫిలిష్తీయుల ముఖ్య పట్టణములలో ఒకటి
అస్నా = ఎజ్రా కాలమందు నెతీనీయులలో నొకడు
అస్పాతా = హామాను మూడవ కుమారుడు
అసీరు = చెరపట్టబడినవాడు
అస్సీరు = చెరపట్టబడినవాడు
అసుంక్రితు = నిరుపమాని, ఉపమానరహితుడు
అసుప్పీము = కూడికల లేక గాదులు
అస్సు = ఎక్కువ సమీపమందున్నది.
అస్మోను = పుష్టి లేక దుర్గము
అహజ్యా = యెహోవా స్థిరపరచువాడు
అహజై = స్వాస్థ్యము లేక నా స్వాధీనము
అహరహు = మిగిలిన సహోదరుడు
అహరోనీయులు = అహరోను వంశస్థులు
అహరోను = వెలుగునిచ్చువాడు
అహర్హేలు = బలము నిలిచినది
అహవా = నేను బ్రదుకుదును లేక ఏరు
అహష్వేరోషు = మహారాజు
అహస్బయి = దావీదు పరాక్రమ శాలులలో నొకని తండ్రి
అహబ్బాను = తెలివి గల సహోదరుడు
అహ్లాబు = ఫలవంతమైన స్థలము

అహీమయస్సు= కోపము గల సహోదరుడు లేక బుద్ధి చెప్పగల సహోదరుడు
అహీ = నా సహోదరుడు
అహీకాము = నిలుచు సహోదరుడు లేక నా సహోదరుడు లేచియున్నాడు
అహీటూబు = దయకు తండ్రి లేక మంచి సహోదరుడు
అహీతోపెలు = బుద్ధిహీనునికి తమ్ముడు లేక బుద్ధిహీనుడైన సహోదరుడు
అహీనాదాబు = ఔదర్యము గల సహోదరుడు
అహీనోయము = కృపకు సహోదరి
అహీమాను = దానమునకు సహోదరుడు లేక ఎవరి సహోదరుడు
అహీమెలెకు = రాజుకు సహోదరుడు
అహీమోతు = మరణమునకు సహోదరుడు
అహీయా = యెహోవా సహోదరుడు
అహీయాము = తల్లి సహోదరుడు
అహీయెజెరు = సహాయకుడైన సహోదరుడు
అహీర = కీడుకు సహోదరుడు
అహీరామీయులు = అహీరాము వంశస్థులు
అహీరాము = హెచ్చించిపబడిన సహోదరుడు
అహీలూదు = పుత్రుని సహోదరుడు
అహీషహరు = సూర్యోదయ సహోదరుడు
అహీషారు = గాయకుని సహోదరుడు
అహీసామాకు = ఉద్ధరించు సహోదరుడు
అహీహూదు = ఘనమునకు సహోదరుడు లేక మర్మమునకు సహోదరుడు
అహుజతు = స్వాధీనము లేక స్వాస్థ్యము
అహుజాము = వారి స్వాస్థ్యము
అహూమై = యాకోబుకుమారుడైనయూదా మనుమలలో నొకడు
అహెయాను = దినమునకు సహోదరుడు
అహేరు = వెనుకనుండువాడు
అహోలీబామా = ఉన్నత స్థలమందలి గుడారము
అహోలీయాబు= తండ్రి డేరా
అహోయహు = వేడిమి లేక సహోదరుని రెల్లు
అహోహీయుడు = అహోయహు వంశస్థుడు
అహ్యో = సహోదర భావము

## ఆ

ఆకాను = ప్రజలను బాధించువాడు
ఆకీము = యెహోవా స్థిరపరచును లేక శ్రమలు
ఆకీషు = గాతు రాజులలో నొకడు
ఆకోరు = బాధ లేక ప్రలాపముల లోయ
ఆగూరు = కూర్చరి
ఆగే = దేశ దిమ్మరి
ఆజాజు = బలవంతుడు
ఆజీలు = సమీపము లేక ఘనమైనది
ఆజేలు = ప్రత్యేకింపబడినవాడు, ఘనుడు
ఆటేరు = బంధించువాడు లేక బంధింపబడువాడు
ఆతదు = ముళ్లపొద
ఆదా = అలంకారము, భూషణము
ఆదాము = ఎర్రనివాడు, నరుడు, దేవుడు సృజించిన మొదటివాడు
ఆదాము = ఎర్రనిది లేక భూసంబంధమైనది
ఆదీను = మృదువైనది లేక భూషణము
ఆనాను = మేఘము
ఆనీము = ఊటలు
ఆనేము = రెండు ఊటలు
ఆనేరు = తీసివేయబడిన దీపము లేక జలపాతము
ఆఫెకు = బలము లేక ఆటంకము
ఆబీబు = అంకురించుట

ఆబేల్ మిస్రాయిము = ఐగుప్తీయుల మైదానము
ఆబేల్మాయీము= జలముల మైదానము
ఆబేలు = అవిరి మైదానము
ఆబేలుషిత్తము= తుమ్మచెట్ల మైదానము
ఆబేల్కెరామీము= ద్రాక్షతోటల మైదానము
ఆబేల్బేత్మయకా= హింసపు యింటి మైదానము
ఆబేల్మెహోలా = మత్స్యపులోయ లేక నాట్యమాడు మైదానము
ఆమాబు = గుంపులుగా కూడినది లేక అతుకబడినది
ఆమాలు = కుటిల స్వభావము లేక కష్టము
ఆమీ, అమోను = దాసుడు
ఆమేన్ = నిశ్చయముగా లేక అట్లు జరుగును
ఆమోకు = అగాధము లేక లోతైనవాడు
ఆమోజు = బలవంతుడు, ధైర్యశాలి
ఆమోను = నిర్భయము లేక నమ్మకస్థుడు
ఆమోసు = భారము లేక బరువులు మోయువాడు
ఆయాతు = కుప్ప లేక శిథిలమైన స్థలము
ఆరహు = దేశదిమ్మరి
ఆరాబు = ఆవరణము
ఆర్దీయులు = ఆర్దు వంశస్థులు
ఆరు = పురము లేక మేలుకొనుట
ఆర్టు = లొంగదీయుట లేక సంతానము
ఆరోదీ, ఆరోదు = సంతానము
ఆరోదీయులు = ఆరోదు సంతతివారు
ఆలూషు = మానవుల యల్లరి లేక అడవి ప్రదేశము
ఆలెఫ్ = హెబ్రీ అక్షరములలో మొదటిది
ఆలెమెతు = కప్ప, దాగుచోటు
ఆలోతు = పాలిచ్చెడిది
ఆవీము = బేతేలు సమీపమున బెన్యామీను గోత్ర స్వాస్థ్యమందలి ఒక పట్టణము
ఆవీయులు = గ్రామస్థులు
ఆవెను = చెరువు లేక శూన్యము
ఆషాను = పొగ
ఆష్తెరాతీయుడు = దావీదు పరాక్రమశాలులలో ఉజ్జీయా యనువాని జాతీయుడు
ఆషేరీయులు = ఆషేరు వంశస్థులు
ఆషేరు = సౌఖ్యము లేక సంతోషము
ఆషేరు = సంతోషము గలది
అస్నప్పరు = కొమ్ములుగల అబోతు
ఆసా = వైద్యుడు
ఆసాపు = సమకూర్చువాడు
ఆసియ = ఆసియ ఖండములో వాయువ్య మూల యందలి దేశము
ఆసెనతు = నాతు అను ఐగుప్తు దేవతకు శిష్యురాలు
ఆహోజు = భోక్త లేక సొత్తుగాడు

## ఇ

ఇక్కేషు = మూర్ఖత్వము లేక యుక్తిగలవాడు
ఇగాలు = విమోచనకర్త లేక న్యాయము చేయువాడు
ఇజ్రహయా = యెహోవా ప్రకాశించును
ఇజ్లీయా = యెహోవా కుమ్మరించును
ఇటలీ = దూడవంటిది
ఇత్తయి, ఈతయి = దున్నువాడు లేక నాతో కూడ నుండుట
ఇత్కాచీను = చివర భాగమునకు సంబంధము లేక రెక్కలు లేని స్థితిగలవాడు
ఇత్మా = మరణము వలని దు:ఖము లేక రెక్కలు లేని స్థితి గల వాడు

ఇత్రా = శ్రేష్ఠత లేక సమృద్ధి
ఇత్రాను = శ్రేష్ఠమైనది లేక సమృద్ధి గలవాడు
ఇత్రీయుడు = యెతెరు వంశస్థుడు లేక
యత్తీరు కాపురస్థుడు
ఇతూరయ = సరిహద్దు అవతలది
ఇత్రెయాము = జనుల శేషభాగము లేక ప్రజల సమృద్ధి
ఇదలా = దేవునికి జ్ఞాపకార్థమైనది
ఇద్భాషు = తేనె మధురమైనది
ఇదూమయ = ఎరుపు
ఇద్దో = అలంకరింపబడిన వాడు
ఇపెదెయా = యెహోవా రక్షించును
ఇబ్సాను = సువాసన గలది లేక ప్రసిద్ధమైనది
ఇబ్నీయా = యెహోవా కట్టువాడు
ఇబ్రీ = హెబ్రీయుడు లేక అద్దరికి దాటినవాడు
ఇబ్లెయాము = ప్రజలు తగ్గిపోవుదురు లేక వారిని మ్రింగివేయును
ఇభారు = ఏర్పరచుకొనువాడు
ఇమ్నా = దేవుడడ్డగించును
ఇమ్మానుయేలు = దేవుడు మనకు తోడైయున్నాడు
ఇమ్రా = మంకుతనము గలవాడు లేక తిరుగుబాటు చేయువాడు
ఇమ్లా = యెహోవా నింపును
ఇమ్రీ = వాక్శక్తి గలవాడు
ఇమ్మెరు = వదురుబోతు లేక ఇట్లు చెప్పెను
ఇరీయా = యెహోవా చూచును లేక యెహోవా కావలివాడు
ఇర్పేయేలు = స్వస్థపరచువాడు దేవుడు
ఇర్షెమెషు = సూర్యపురము
ఇరోను = భయంకరము
ఇల్లూరికు = వీణ వంటి వాద్యముతో పాడువాడు

ఇవ్వా = చెరచునది లేక పల్లెటూరు
ఇశ్రాయేలీయుడు = అబ్రాహాము, ఇస్సాకు, యాకోబుల సంతతివాడు.
ఇశ్రాయేలీయురాలు = ఇశ్రాయేలు అను వంశస్థురాలు
ఇశ్రాయేలీయులు = యాకోబు వంశస్థులు
ఇశ్రాయేలు = దేవునితో పోరాడువాడు
ఇశ్రాహేతీయుడు = దావీదు బలాఢ్యులలో ఒకని కుటుంబ నామము
ఇశ్శాఖారీయులు = యాకోబు కుమారుడైన ఇశ్శాఖారు వంశస్థులు
ఇశ్శాఖారు = కొనబడెను లేక కూలి లేక ప్రతిఫలము
ఇష్మయా = యెహోవా ఆలకించువాడు
ఇష్బా = బట్టతల లేక బలాఢ్యుడు
ఇష్బాను = ముఖ్యుడు లేక బలాఢ్యుడు
ఇష్బాకు = అతడు వదలి పెట్టును
ఇష్బాహు = స్తుతించువాడు లేక శాంతిపరచువాడు
ఇష్మా = పాడైనది లేక ఉన్నతుడు
ఇష్మాయేలీయుడు = ఇష్మాయేలు సంతతివాడు
ఇష్మాయేలు = దేవుడాలకించువాడు
ఇష్వా = సమానము లేక సమము చేయును
ఇష్బిబేనోను = నోబు నివాసి లేక నివాసమున్నతమైనది
ఇషీ = నా సహాయకుడు లేక ఆదరణకర్త
ఇష్వీ = నన్ను నీతిమంతునిగా తీర్చును
ఇష్వీయులు = ఇష్వీ వంశస్థులు
ఇష్షీయా = యెహోవా మరిచిపోవును లేక అప్పిచ్చువాడు
ఇష్మెరై = వారు కాపాడుదురు లేక యెహోవా కాపాడువాడు

ఇషోదు = ఘనుడు లేక ప్రకాశము గలవాడు
ఇష్బోషెతు = సిగ్గుపడవలసిన వాడు
ఇస్కరియోతు= కెరియోతు అను గ్రామ కాపురస్థుడు
ఇస్మక్యాహు = యెహోవా ఉద్ధరించువాడు
ఇస్కా = వివేచించునది లేక యెహోవా అభిషేకించును
ఇస్సాకు = అతడు నవ్వును
ఇస్హారీయులు= కహాతు కుమారుడైన ఇస్హారు కుటుంబీకులు
ఇస్హారు = మంచి నూనె లేక ప్రకాశమైనది

## ఈ

ఈకాబోదు = మహిమపోయెను లేక ప్రభావయెక్కడిది
ఈకొనియ = వచ్చువాడు లేక విగ్రహమును పోలినది
ఈజరీయులు= మనష్షే మనువడైన గిలాదు వంశస్థులు
ఈజరు = సహాయము
ఈతామారు = ఈత చెట్ల తీరము
ఈతీయేలు = దేవుడు నాకు తోడైయున్నాడు.
ఈయ్యె = కుప్పలు లేక పాడు శేషములు
ఈయ్యె అబారీము = అవతలి ప్రదేశములోని పాడు శేషము
ఈయోను = పాడు శేషములు లేక కుప్ప
ఈరా = మెలకువగా నుండుట లేక కావలివాడు
ఈరాదు = కయీను మనుమలలో నొకడు
ఈరాము = మెలకువ
ఈర్నాహాము = నాహాషు గ్రామము లేక నాగపురం
ఈరీ = నా పట్టణము
ఈరు = మెలకువ లేక కావలివాడు
ఈరూ = మేలుకొని యుండుట, కావలి యుండుట
ఈలై = ఉన్నతుడు

## ఉ

ఉక్కాలు = నేను బలముగలవాడను లేక గెలిచెదను
ఉజ్జా = బలము లేక త్రాన
ఉజ్జీయా = యెహోవాయే నా బలము
ఉజ్జీ = నా బలము
ఉజ్జీయేలీయులు = ఉజ్జీయేలు వంశస్థులు
ఉజ్జీయేలు = దేవుడు బలముగలవాడు
ఉజ్జెన్ షయెరా= షయెరా యొక్క శిభిరము
ఉన్నీ = బాధపరచబడువాడు
ఉపాజు = మేలిమి బంగారము
ఉప్పలోయ = ఉప్ప సముద్రపు దక్షిణ దిక్కున నున్న లోయ
ఉఫార్సీను = విభాగింపబడినది
ఉమ్మా = చేరిక లేక ఏకత్వము
ఉల్లా = కాడి లేక భారము

## ఊ

ఊజాలు = నోవహు కుమారుడైన షేము వంశస్థులలో నొకడు
ఊజు = ఆలోచన లేక స్థిరత్వము
ఊజై = నెహెమ్యా కాలమందు యెరూషలేము గోడ బాగు చేసిన వారిలో ఒకని తండ్రి
ఊతై = సహాయకరము
ఊయేలు = దేవుని చిత్తము
ఊరకులోను = ఈశాన్య మూలము నుండి విసురు తుఫాను వంటి గాలి

ఊర్బాను = మర్యాదస్థుడు లేక పురమందలి నివాసి
ఊరు, ఊరి = కాంతి గలవాడు లేక నా వెలుగు
ఊరియా = యెహోవా నాకు వెలుగైయున్నాడు
ఊరీము = జ్యోతులు లేక కాంతి
ఊరీయేలు = దేవుడు నాకు వెలుగైయున్నాడు
ఊరు = వెలుగు
ఊలయి = నా ప్రధానులు లేక ప్రధానమైనది
ఊలాము = ముందటి భాగము

# ఎ

ఎక్రోనీయులు= ఎక్రోను గ్రామస్థులు
ఎక్రోను = రూపు మాపుట, నిర్మూలము చేయుట
ఎగ్బతానా = గుర్రముల చోటు లేక మృత్యుడైన సహోదరుడు
ఎగ్లయీము = రెండు సరస్సులు, రెండు చెరువులు
ఎగ్లా = పెయ్యదూడ
ఎగ్లోను = దూడ లేక కోడె, గుండ్రనిది లేక వలయము
ఎజ్బయి = దావీదు బలాఢ్యులలో నొకని తండ్రి
ఎజ్రా = సహాయము
ఎజ్రాహీయుడు= ఏతాను, హేమాను అను జ్ఞానవంతులైన కవీశ్వరుల వంశము
ఎజ్రీ = నా సహాయుడు, నా సహాయము
ఎజెము = ఎముక
ఎత్బయలు = దేవతయగు బయలుతోనున్నవాడు
ఎత్నాను = దానము
ఎతెరు = సమృద్ధి లేక సంపూర్ణత
ఎదెరు = మంద

ఎద్రెయి = మంచిమేత లేక బలము
ఎదోమీయుడు= ఏశావు సంతతివారిలో నొక జాతివాడు
ఎదోమీయులు= ఏశావు వంశస్థులలో నొక జాతివారు
ఎదోము = ఎర్రనిది
ఎనోషు = మర్త్యుడు లేక మానవుడు
ఎఫ్రా = సౌందర్యవంతుడు, ఆకర్షణశక్తి గలవాడు
ఎపప్రోదితు = మనోహరము లేక సౌందర్యవంతుడు
ఎప్పతా = తెరువబడును
ఎప్లాలు = విజ్ఞాపన లేక జాగ్రత్త గలవాడు
ఎపికూరీయులు = ఎపికూరస్ అను వాని శిష్యులు
ఎపైనెటు = సోత్రార్హుడు
ఎఫ్రాతా = ఫలవంతమైనది ఫలవంతమైన స్థలము యూదా గోత్ర స్వాస్థ్య మందలి బెత్లేహేమునకుండిన పురాతన నామము
ఎఫ్రాతీయుడు= బేత్లెహేము పట్టణస్థుడు
ఎఫ్రాయిమీయుడు = యోసేపు కుమారుడైన ఎఫ్రాయిము వంశస్థుడు
ఎఫ్రాయిము = రెండంతలు ఫలము
ఎఫెసు = సంపూర్ణమైన ఉద్దేశముగలది
ఎఫెస్దమ్మీము = రక్తపు పొలిమేర లేక కాలువల విశాలత
ఎఫ్రోను = దూడకు సంబంధించినది లేక పల్లెటూరు
ఎబ్యాసాపు = కూటమునకు తండ్రి
ఎబెదు = దాసుడు
ఎబెద్మెలెకు = రాజు దాసుడు
ఎబెనెజరు = సహాయార్థమైన రాయి

ఎబ్రోనా = దాటు స్థలము లేక సముద్రతీరము
ఎమ్మాయి = మనస్ఫూర్తియైన ఆశ
ఎరస్తు = ప్రియుడు
ఎరెకు = పొడుగు
ఎరుబ్బెషెతు = విగ్రహముతో పోరాడినవాడు
ఎఱ్ఱసముద్రము = ఐగుప్తునకు, అరేబియాకును మధ్యమున నున్న సముద్రము
ఎల్పయలు = దేవుడు కర్త, దేవుని బహుమానం
ఎలాదా = దేవుడు అలంకరించినవాడు
ఎలాశా = దేవుడు సృజించెను
ఎలీయాసాపు = దేవుడు సమకూర్చువాడు
ఎల్కానా = దేవుని స్వాధీనము లేక దేవుడు సృజించెను
ఎల్జాబాదు = దేవుడనుగ్రహించెను, దేవుడాధార ద్రవ్యమిచ్చెను
ఎల్దాదు = దేవుడే మిత్రుడు, దేవుడు ప్రేమించెను
ఎల్దాయా = దేవుడు పలిచినవాడు
ఎల్నాతాను = దేవుడు దాత
ఎల్నాయము = దేవుడు ఆనందకరుడు
ఎల్పాలెటు, ఎలీపెలెటు = దేవుడు తప్పించువాడు
ఎల్మాదాము = ప్రభువైన యేసు వంశావళిలోని వారిలోనొకడు
ఎల్యాకీము = దేవుడు స్థాపించినవాడు
ఎల్యాదా = దేవుడెరుగును, దేవుడు సర్వజ్ఞాని
ఎల్యాదు = దేవుడు సాక్షియై యున్నాడు
ఎల్యాశా = దేవుడు సృష్టికర్త
ఎల్యాషీబు = దేవుడు తిరిగి కట్టెను లేక దేవుడు ప్రతీకారము చేయువాడు
ఎల్యావహ్బా = దేవుడు దాచువాడు
ఎల్లానరు = దేవుడు శిక్షించువాడు
ఎల్సాఫాను = దేవుడు కాపాడువాడు
ఎల్హానా = దేవుడు కృపగలవాడు
ఎలియాజరు = దేవుడు సహాయకుడు
ఎలీకా = దేవుడు తృణీకరించెను
ఎలీదాదు = దేవుడు ప్రేమించువాడు
ఎలీపాలు = దేవుడు విమర్శకర్త
ఎలీపెలెటు = దేవుడు విడుదలచేయును లేక దేవుడు అపాయము నుండి తప్పించువాడు
ఎలీప్లేహు = దేవుడు ప్రసిద్ధుడు లేక ప్రతిష్ఠించువాడు దేవుడు
ఎలీఫజు = దేవుడు బలముగలవాడు లేక దేవుడు బంగారము నిర్మలము చేయును
ఎలీమెలెకు = దేవుడు నా రాజు
ఎలీయెజరు = సహాయకుడైన దేవుడు
ఎలీయేనై = దేవుని తట్టుకు నా కన్నులెత్తితిని
ఎలీయేలు = నా దేవుడు బలవంతుడు
ఎలీయ్యాతా = దేవుడు వచ్చియున్నాడు
ఎలీషా = దేవుడు రక్షకుడైయున్నాడు
ఎలీషాపాతు = దేవుడు తీర్పు తీర్చువాడు
ఎలీషాపాను = దేవుడు మరుగుజేసెను
ఎలీషామా = నా దేవుడు ఆలకించును
ఎలీషెబ = దేవుని ప్రమాణము
ఎలీసబెతు = దేవుని ప్రయాణము
ఎలీహు = ఆయనే దేవుడు లేక నా దేవుడు
ఎలీహూదు = యూదుల దేవుడు లేక మహత్యము గల దేవుడు
ఎలీహోదెపు = నా బహుమానము దేవుడు
ఎలుమ = తెలివి గల మాంత్రికుడు లేక గారడీవాడు
ఎలుజై = దేవుడు నా బలము

ఎలెపు = వెయ్యి లేక శిష్యుడు లేక ఎద్దు
ఎల్తెకే = దేవుడు భయంకరుడు లేక దేవుని యందలి భయము
ఎల్తెకోను = దేవుడు స్థిరపరచినవాడు లేక దేవుడు పునాదియై యున్నాడు
ఎల్కోనా = రాజైన ఆహాజు ప్రధానమంత్రి
ఎల్కోషు = దేవుని వలన కూర్చబడినది
ఎల్తోలదు = దేవుడు కన్నవాడు లేక జనము, జాతి
ఎల్యోయేనై = యెహోవా తట్టు నా కన్నులు చూచుచున్నవి
ఎవీ = నా ఆశ
ఎవీల్మెరోదకు = మార్దక్ దేవత సంబంధి
ఎష్బయులు = బయలు సంబంధి లేక ప్రభువు సంబంధి
ఎషాను = ఆనుకొనియుండుట లేక ఆధారం
ఎష్తాయులీయులు = ఎష్తాయులను గ్రామ నివాసులు
ఎష్తాయోలు = మనవి
ఎష్బాను = తెలివితేటలు గలవాడు, బుద్ధిమంతుడు
ఎష్టెమో = నా మాట వారు వినునట్లు చేసెదను లేక విధేయత
ఎష్కోలు = ద్రాక్షపండ్ల గెల - అబ్రాహామునకు సహాయకుడైన ఒక అమోరీయుడు
ఎష్కోలు = ద్రాక్షపండ్ల గెల - హెబ్రోను దగ్గరనున్న ఒక లోయ
ఎష్టోను = విశ్రాంతి
ఎస్తేరు = నక్షత్రము
ఎసోన్గెబెరు = ఒక బలవంతుని వెన్నెముక
ఎస్బోను = గాదు కుమారులలో నొకడు బెన్యామీను మనుమలలో నొకడు
ఎస్రోము = యూదా కుమారుడైన పెరెసు కుమారులలోనొకడు
ఎస్రోము = ప్రభువైన యేసు వంశావళిలోని వారిలో నొకడు

# ఏ

ఏకెరు = పరదేశి లేక చిగురు
ఏజెరు = సహాయకుడు
ఏతనీము = నిరంతరము
ఏతాము = స్థిరత, నిత్యత్వము
ఏతాము = హద్దు లేక వేట జంతువుల స్థలము
ఏథెన్సు = సంశయము లేక అనిశ్చయత్వము
ఏద = సాక్షి
ఏదెనీయులు = అష్షూరు సైన్యమును ఓడించిన ఒక జాతి వారు
ఏదేను = ఉల్లాసము, (1) యూదా రాజైన హిజ్కియా కాలమందలి ఒక లేవీయుడు, (2) దేవుడుఆదాము, హవ్వలు నివసించుట కిచ్చిన ఒక ఉద్యానవనము, (3) గెర్షోను వంశస్థులలో నొకడు
ఏదెరు = మంద, లేవి కుమారుడైన మోరారీ కుమారులలో నొకడు
ఏదేరు = మంద, బెత్లేహేము యొద్ద నున్న ఒక స్థలము
ఏన్‌రోగేలు = వేగుల వారి యూట లేక చాకలి వారి ఒక యూట
ఏన్‌షెమెషు = సూర్యుని ఊట
ఏన్‌హక్కోరె = మొర్రబెట్టినవాని ఊట లేక చాటించువాని ఊట
ఏన్‌హద్దా = సంతోషము గల ఊట లేక వడిగల ఊట
ఏన్‌హాసోరు = ఊరి యొక్క ఊట

ఏన్గన్నీము = తోట జలధార
(1) యూదాగోత్ర స్వాస్థ్యములోని పల్లమందున్నఒక పట్టణము
(2) ఇశ్శాఖారు గోత్ర స్థానమందు గెర్షోనీయుల కియ్యబడినొక పట్టణము
ఏన్తప్పయ = ఊపిరి తీయువాని యూట
ఏనాను = ఊట లేక కన్నులు గలది
ఏనాము = వారి యొక్క ఊట లేక రెండు ఊటలు
ఏనాయిము = బాహాటము
ఏన్మిష్పతు = విమర్శ లేక తీర్పు యొక్క ఊట
ఏన్రిమ్మోను = దానిమ్మపండ్ల యూట
ఏనెగ్లాయీము = రెండు దూడలయూట
ఏన్గెదీ = మేకపిల్ల యొక్క ఊట
ఏన్దోరు = నివాసుల యూట
ఏనయి = చీకటి కలిగించు ఛాయలు లేక అలసిపోయినవాడు
ఏఫెరు = జింక పిల్ల
ఏఫోదు = కప్ప లేక యాజకుని నడికట్టు
ఏబాలు = బోడి కొండ, ఎడారి స్థలము
(1) ఏశావు వంశస్థులలో నొక హోరీయుడు
(2) ఎఫ్రాయిము గోత్ర స్థాన మందలి ఒక కొండ
ఏబెరు = ఆవలి దేశస్థుడు (1) షేము మునిమనుమలలో నొకడు
(2) గాదు వంశస్థులలో నొకడు
(3) బెన్యామీనువంశస్థులలో వాడు
(4) బెన్యామీనువంశస్థులలో మరియొకడు
(5) నెహెమ్యా కాలమందలి యాజకుడు
ఏమీయులు = భయంకరమైన ప్రజ ఒక జాతి
ఏయిఫా = చీకటి

(1) అబ్రాహాము మనుమలలో నొకడు
(2) యూదావంశస్థుడైన కాలేబు యొక్క ఉపపత్ని
ఏరానీయులు= ఏరాను వంశస్థులు
ఏరాను = మెలకువ, ఎఫ్రాయిము మనుమలలోనొకడు
ఏరీ = మెలకువ పడువాడు, కావలివాడు, దాదు కుమరులలోనొకడు
ఏరీయులు = ఏరీ వంశస్థులు
ఏరు = మెలకువగ నుండుట
(1) యూదా జ్యేష్ఠ కుమారుడు
(2) యూదా మనుమలలో నొకడు
(3) ప్రభువైన యేసు వంశావళిలో నొకడు
ఏల్, ఎలోహేయి, ఇశ్రాయేలు = దేవుడు ఇశ్రాయేలు యొక్క దేవుడు
(1) షెకెము దగ్గర యాకోబు కట్టిన ఒక బలిపీఠము
ఏల్‌బేతలు = దేవుని మందిరము యొక్కదేవుడు
ఏలతు, ఎలతు= ఈతచెట్ల తోపు, ఎర్ర సముద్ర తీరమందలి ఒక రేవు
ఏలా = సింధూర వృక్షము
(1) ఏశావు సంతానపు నాయకులలో నొకడు
(2) సొలొమోను ఏలుబడి యందలి ఒక అధిపతి తండ్రి
(3) రాజైన బమోషా కుమారుడు; ఇశ్రాయేలు రాజులలో నొకడు
(4) ఇశ్రాయేలు కడపటి రాజైన హోషేయ తండ్రి
(5) యెపున్నె కుమారుడైన కాలేబు కుమారులలో నొకడు
(6) బెన్యామీను వంశస్థులలో నొకడు
ఏలా = సింధూర వృక్షము, యూదా గోత్ర స్వాస్థ్యమందలి ఒక లోయ
ఏలాము = పడుచుతనము లేక ఎత్తయినవాడు
ఏలాలే = ఆరోహణడైన దేవుడు లేక హెచ్చుగానుండు దేవుడు

ఏల్పారాను = వారి భూషణముల ప్రభావము లేక పారాను నొద్దనున్న సింధూర వృక్షము
ఏలీ = నా దేవుడు
ఏలీ, ఎలోయీ= నా దేవా
ఏలీము = ఈతచెట్లు, ఇశ్రాయేలీయులు సముద్రమును దాటిన తరువాత వారు దిగిన రెండవ స్థలము
ఎళ్లి
ఏలీయా = యెహోవా దేవుడు
ఏలీయాబు = నా దేవుడు తండ్రి
ఏలీయాము = దేవుడా కుటుంబములో చేరిన వాడు లేక ప్రజల దేవుడు
ఏలీయ్యా = నా దేవుడు యెహోవా
ఏలీషూవ = దేవుడు రక్షించును లేక దేవుడు ఐశ్వర్యవంతుడు
ఏలీసూరు = నా దేవుడు బండయైయున్నాడు
ఏలూలు = అభావత్వము, చేలను ఏరుకొను నెల యూదులలో ఆరవ మాసము
ఏలోనీయులు= జెబూలూను కుమారుడైన ఏలోను సంతతి వారు
ఏలోను = సింధూర వృక్షము
ఏలోన్బేధానాను= కృప గల దాత యొక్క గృహము నొద్దనున్న సింధూర వృక్షము, దాను గోత్ర స్థాన మందలి ఒక పట్టణము
ఏశావు = రోమము గల వాడు
ఏశెకు = జగడము, కలహము, గెరారు లోయలోని ఒక బావి
ఏషెకు = హింస; బలాత్కారము; సౌలు కుమారుడైన యోనాతాను వంశస్థులలో నొకడు
ఏనర్హద్దోను = అష్షూరను దేవత, సహోదరుని అనుగ్రహించెను లేక జయశాలి
ఏసెరు = ధననిధి లేక సహాయుడు
ఏసెలు = ఎడబాపు లేక నిర్గమము
ఏఫ్రోను = బలమైనది
ఏహీ = నా సహోదరుడు
ఏహూదు = ఐక్యత

# ఐ

ఐగుప్తీయుడు= ఐగుప్తు దేశీయుడు
ఐగుప్తీయురాలు = ఐగుప్తు దేశస్థురాలు
ఐగుప్తీయులు= ఐగుప్తు దేశస్థులు
ఐగుప్తు = రెండు ఇరుకు మార్గములు లేక రెండంతల యిబ్బంది, ఆఫ్రికా ఖండము నందు ఉత్తర భాగమున నైలునది ప్రవహించు ఒక గొప్ప దేశము
ఐతియొపీయులు = హాము కుమారుడైన కూషు వంశస్థులు
ఐతుకు = అదృష్టవంతుడు
ఐనెయ = స్తుతి
ఐనోను = ఊటలు

# ఒ

ఒక్రాను = బాధపరచువాడు లేక బాధపడువాడు
ఒత్ని = సమయోచితమైన మాటలు
ఒత్నీయేలు = దేవుని సింహము
ఒనేసిఫోరు = లాభము కలుగజేయువాడు
ఒనేసిము = ప్రయోజనకరమైనవాడు
ఒప్ని = ఉన్నత స్థలము లేక ఎగురుట
ఒఫ్రా = జింకపిల్ల రంగు, దుమ్ము రంగు
ఒఫ్రా = జింక
ఒబ్రీ = యెహోవా దాసుడు
ఒర్నాను = దావీదు కొక కళ్లము అమ్మిన ఒక ఎబూసీయుడు

ఒలుంపా = పరలోక సంబంధి

ఒహోలా = ఆమె స్వంత డేరా

ఒహోలీబా = నా డేరా ఆమెలో నున్నది

# ఓ

ఓగు = దీర్ఘదేహి

ఓజని = శ్రద్ధ

ఓజనీయులు = ఓజని వంశస్థులు

ఓజెము = బలము గలవాడు లేక త్వరగా చేయించును

ఓదేదు = తిరిగి చేర్చుట లేక చుట్టుకొనుట

ఓనాను = బలము, శక్తిగలవాడు

ఓనాము = బలము గలవాడు

ఓను = బలము లేక సూర్యుడు

ఓనో = బలమైనది

ఓపెలు = ఉబ్బినది లేక ఎత్తయిన స్థలము

ఓఫీరు = ఫలవంతమైనది

ఓబద్యా = యెహోవా దాసుడు

ఓబాలు, ఏబాలు = తారుమారు లేక దిగంబరత్వము

ఓబీలు = ఒంటెలను కాయువాడు

ఓబేదు = సేవకుడు

ఓబెదెదోము = ఎదోము సేవకుడు

ఓబోతు = తిత్తులు

ఓమారు = ఏశావు వంశస్థులలో నొకడు

ఓమెగ = గ్రీకు భాషయందలి కడపటి అక్షరము

ఓర్పా = జూలు లేక మెడ

ఓరెను = దేవదారు వృక్షము

ఓరేబు = కాకి, కాకోలము

ఓహదు = శ్రద్ధ పుచ్చుకొనుట

ఓహెలు = డేరా

# ఔ

ఔగుస్తు = పూజనీయుడు

# క

కందాకే = ఐతియోపీయుల రాణి

కజీబు = అబద్ధమైనది

కట్టాతు = స్వల్పమైనది, తగ్గింపబడినది

కద్మీయేలు = దేవుడ పురాతన కాలము నుండి యుండువాడు

కదొర్లాయోమెరు = పన కట్టుట లేక లయోమరను దేవతకు దాసుడు

కద్మోనీయులు= తూర్పు దేశస్థులు

కనజు = వేటాడుట

కనానీయుడు= కనాను దేశస్థుడు

కనానీయురాలు = కనాను దేశస్థురాలు

కనాను = పల్లము, పాలస్తీనా దేశము

కనిజ్జీయులు = కనజు వంశస్థులు

కప్పదొకియ = చిన్న ఆసియ

కపెర్నహూము = నహూము యొక్క ఊరు

కఫ్ = హెబ్రీ అక్షరములలో పదకొండవది

కఫ్తోరీయులు = ఫిలిష్తీయుల ముఖ్యపట్టణమైన కఫ్తోరు కాపురస్థులు

కబ్సెయేలు = దేవుడు సమకూర్చును

కబ్బోను = పాశము

కయప = ప్రభువైన యేసు విమర్శయందు అధిపతియైయుండిన ప్రధాన యాజకుడు

కయీనీయుడు = ఒక జాతివాడు

కయీను = సంపాద్యము, పొందుట

కర్కసు = కఠినుడు లేక బంధింపబడినవాడు

కర్కా = చరియ
కర్తాను = ఊళ్ళ జంట లేక కలిసికొను స్థలం
కర్మీ = ద్రాక్షతోటమాలి లేక ఫలవంతమైనది
కర్మీయులు = కర్మీ వంశస్థులు
కర్షు = మణికట్టు లేక ఫలము
కర్కెమీషు = ఫరాతు నది తీరమున నుండిన ఒక పట్టణము
కర్నెతీయుడు = దావీదు పరాక్రమశాలులలో హెన్రై జాతివాడు
కర్మెలీయుడు = ఫలవంతమైన పొలములోనివాడు
కర్మెలీయురాలు = కర్మెలు కాపురస్థురాలు
కర్మెలు = తోట, వనము, ఫలవంతమైన భూమి
కర్షెనా = రాజైన అహష్వేరోషు రాజ్యాధిపతులలో నొకడు
కర్కోరు = పునాది
కల్లయి = వేగిరము
కల్దీయ = బబులోను దేశమందలి దక్షిణభాగం
కల్దీయుడు = బబులోను దేశస్థుడు
కల్దీయులు = విద్య గలవారు
కల్నే, కల్నో = సంపూర్ణ ప్రలాపము
కల్కోలు = పోషణ
కస్లూహీయులు = క్షమాపణ పొందినవారు
కహోతీయులు= కహోతు వంశస్థులు
కహోతు = సంఘము లేక సభ
క్వర్తు = నాలుగవాడు

# కా

కాదేషు = ప్రతిష్ఠము
కాదేషు బర్నేయ = ప్రతిష్ఠితము
కానా = జమ్ముపాలెము
కాబూలు = గొడ్డు భూమి, ఊసర క్షేత్రము
కామోను = లేచుట, నిలువబడుట చోటు
కారేహ = బోడితల గలవాడు
కాలహు = పూర్ణ వయస్సు లేక స్థిరమైనది
కాలేబు = కుక్క లేక పరాక్రమశాలి
కాలేబుదైన ఎఫ్రాతా = బేత్లెహేము పట్టణము దగ్గర నుండిన ఒక గ్రామము
కాసిప్యా = యెహోవా యొక్క అభిలాష లేక ప్రకాశము, తెల్లని కాంతి

# కి

కింహోము = వారి వాంఛ, వారి ఆశ, గొప్ప ఆశ, అభిలాష
కిత్లీషు = వేరుపరచుట
కిత్తీము = అణిచి కొట్టువాడు
కిత్తీము = తుత్తినియలుగా కొట్టునవి
కిత్తీయులు = కిత్తీము సంతతివారు
కిత్రోను = కురచ
కిద్రోను = జెబూలూను గోత్ర స్థానమందలి ఒక పట్టణము
కిన్నెరతు = వీణ
కిబ్సాయిము = రెండు రాసులు
కిబ్రోతు హత్తావా = దురాశ యొక్కసమాధులు
కిర్యత్ హుచ్చోతు = వీధులు గల పట్టణము
కిర్యతర్బా = ఆర్బా పట్టణము, నలుగురి పట్టణం
కిర్యత్బయులు = కిర్యత్బాలు, బయలు యొక్క పట్టణం
కిర్యత్సన్నా = ముండ్ల పొదలు గల పట్టణము లేక ఉపదేశ పట్టణము
కిర్యతాయిము= రెండూరులు, రెండు పట్టణములు
కిర్యత్యారీము = అడవుల పురము
కిర్యతు = ఊరు
కిర్యత్సేఫరు = గ్రంధము యొక్క పట్టణము
కిర్యాతారీము = శత్రువుల పురము
కిల్మదు = పూర్ణ వస్త్రములు, పూర్ణ పరిమాణం
కిల్యాబు = తండ్రి వలన స్థిరపరచబడిన వాడు

కిలికియ = కంబళి, గొంగళి, చిన్న ఆసియలోని  ఒక రాష్ట్రము
కిల్యోను = కృషించుట, క్షీణించుట
కిష్యోను = గట్టితనము
కిస్లేవు = యూదుల మాసములలో తొమ్మిదవది
కిస్లోత్తాబోరు, కెసుల్లోతు, తాబోరు = తాబోరు నడుము
కిస్లోను = నమ్మిక, నిరీక్షణ
క్నీదు = చిన్న ఆసియ నైఋతి దిక్కున నుండిన ఒక పట్టణము
క్రిస్పు = ఉంగరపు వెండ్రుకటు గలవాడు

# కీ

కీదోను = బల్లెము, ఈటె, దేవునిమందసము నకు ప్రమాదము కలిగిన ఒక కళ్లము
కీనా = ప్రలాపగీతము.
కీయొను = గ్రీసు దేశమునకు సమీపముగా నున్న ద్వీపపుంజములలో ఒక లంక
కీర్యాతెశు, కీర్యాతెశెతు = ఇటుకల పురము
కీరు = ప్రాకారము
కీర్యోయాబు = కీర్యాతెశెతు అను మారుపేరు గలది
కీషీ, కీషు = ఉరి లేక విల్లు
కీషోను = తాబోరు కొండ నుండి బయలు దేరి కర్మెలు పర్వతమున కుత్తరపు దిక్కున పారు నొకయేరు
క్రీస్తు = అభిషిక్తుడు
క్రీస్తు విరోధి = అంత్యకాలమున క్రీస్తుకు విరోధముగా బయలుదేరిన నొక మహాధిపతి

# కు

కుప్ర = ప్రేమ లేక పుష్పము
కుప్రీయుడు = కుప్ర అను ద్వీపములోని ఒక కాపురస్థుడు
కుప్రీయులు = కుప్ర కాపురస్థులు
కురేనియు = ప్రభువైన యేసుక్రీస్తు పుట్టిన కాలమందు సిరియ దేశాధిపతి
కూరేనియడు= కురెనే దేశస్థులు
కురేనే = ఆఫ్రికా ఖండములోని ఉత్తర ప్రదేశమైన లిబ్యాయందలి ఒక పట్టణము

# కూ

కూజా = కొలత పాత్ర
కూతా = చితక గొట్టుట
కూను = స్థాపనము, స్థాపించబడినది
కూబీయులు = అల్లరిమూక
కూషన్రిషాతాయిము = రెట్టింపు కీడు కలుగజేయుట
కూషాయాషు= యెహోవా విల్లు
కూషీ = నల్లనివాడు
కూషీయుడు = హాము కుమారుడైన కూషు వంశస్థులలో ఒకడు
కూషు = నలుపు

# కృ

కృత్తిక = వృషభ నక్షత్ర సమూహములోని ఒక చిన్న రాశి

# కె

కెంక్రేయ = అణువులవంటిది

కెజీయా = లవంగిపట్ట లేక ఒక విధమైన చెట్టు
కెతూరా = సువాసన, సుగంధద్రవ్యము
కెదమా = తూర్పు దిక్కు
కెదెషు = పరిశుద్ధమైనది
కెదేమోతు = పురాతన స్థలములు
కెనన్యా = యెహోవా స్థిరుడు
కెనయనా = బాధపడినవాడు లేక ఫలము
కెనాతు = స్వాస్థము
కెనానీ = స్థిరుడు
కెనెజీయుడు = కనుజ వంశస్థుడు
కెపరమ్మోని = అమ్మోనియుల ఊరు
కెఫిరా = ఊరు
కెబారు = విస్తారము లేక కలిసికొనుట
కెమూయేలు = దేవుడు నిలుచును లేక దేవుని సభ
కెమోషు = జయశాలి
కెయీలా = వేరుపరచబడుట, ఆవరింపబడినది
కెరాను = సితారా
కెరీతు = లోయ
కెరీయోతు = పట్టణములు
కెరూబు = గట్టిగా చేపట్టినది లేక బలముగలది
కెరెంహప్పకు = కండ్ల కాటుక
కెరేతీయులు = నరికి వేయువారు
కెలాయి = పొట్టివాడు
కెలాలు = సంపూర్తి
కెలీటా = లోపము, దారిద్ర్యము
కెలూబు = పంజరము
కెలూబై = నా గంపలు లేక కుక్క కాబు అను మారు పేరు గలవాడు
కెలూహు = అన్య స్త్రీలను పెండ్లి చేసికొనిన యూదులలో నొకడు
కెసాలోను = నిరీక్షణ
కెసీలు = వెర్రివాడు
కెసుల్లోతు = నిరీక్షణ
కెసెదు = అబ్రాహాము సహోదరుడైన నాహోరు నాలుగవ కుమారుడు
కెహేలాతా = కూటము, కూడిక స్థలము
క్లెమెంతు = దయగలవాడు, కనికరము గలవాడు
క్లెయొపా = అందరివలన కీర్తి పొందినవాడు

# కే

కేదారీయులు = కేదారు వంశస్థులు
కేదారు = అంధకారము, నలుపు
కేనీయులు = కమ్మరివారు
కేఫా = రాయి
కేయినాను = సంపాద్యము లేక వారి కమ్మరి
కేయిను = కమ్మరివాడు
కేరోసు = వంగువాడు లేక పంటె
క్రేతీయులు = క్రేతు ద్వీప నివాసులు
క్రేతు = పుష్టి
క్రేస్కే = వృద్ధినొందువాడు, ఎదుగుచుండువాడు

# కై

కైసరయ = రోమా చక్రవర్తి పురము
కైసరు = రోమా చక్రవర్తి
క్రైస్తవుడు = క్రీస్తు శిష్యుడు
క్రైస్తవులు = క్రీస్తు శిష్యులు

## కొ

కొజ్జీ = మోసకత్తె, దుష్టురాలు
కొనన్యా = యెహోవా సృజించువాడు లేక స్థాపించువాడు
కొన్యా = యెహోవా స్థిరపరచెను
కొరాజీను = కపెర్నహోమునకు రెండు మైళ్ళ దూరమందలి ఒక పట్టణము
కొర్బాను = దేవార్పితము
కొరింథీయులు = కొరింథు పట్టణస్థులు
కొరింథు = వెక్కసముగా సంతృప్తినొందినది
కొర్నేలి = కొమ్ము సంబంధి
కొలస్సయి = చిన్న ఆసియలోని ఒక పట్టణము
కొలొస్సయులు= కొలొస్సయి పట్టణస్థులు
కొల్హోజె = అన్నిటిని చూచువాడు, ప్రదర్శకుడు

## కో

కోజు = ముల్లు
కోజేబాయీయులు = అబద్ధము, మోసము
కోరహీయులు= కోరహు వంశస్థులు
కోరహు = బట్టతలగలవాడు
కోరాషాను = పొగరాజు గుండము
కోరెషు = సూర్యుడు
కోరే = చాటించువాడు
కోలాయా = యెహోవా స్వరము
కోసాము = ప్రవచించుట
కోసు = కారాగృహము, చెరసాల
క్లోపా = యేసు తల్లియైన మరియ సహోదరియైన మరియ యొక్క భర్త
క్లోయె = పచ్చనిది, లేతగడ్డి

## కౌ

కౌద = ద్వీపము, లంక
క్లౌదియ = రోమా చక్రవర్తులలో నొకడు

## ఖో

ఖోఫ్ = హెబ్రీ భాషలో పందొమ్మిదవ అక్షరము

## గ

గజ్జాము = గొంగిళి పురుగు
గత్రిమ్మోను = దానిమ్మ పండ్లగానుగ
గత్షేమెను = బావి యొద్దనుండు ద్రాక్ష గానుగ
గదరేనీయులు = చివరను కలుగు ప్రతిఫలము
గదీ = అదృష్టవంతుడు
గదీయేలు = దేవుడు నాకు అదృష్టము
గబ్బతా = ఎత్తయిన స్థలము
గబ్బయి = పన్ను వసూలు చేయువాడు
గబ్రియేలు = దైవజనుడు లేక దేవుడు శక్తిమంతుడు
గమలీయేలు = దేవుని బహుమానము, దేవుడు ప్రతిఫలమిచ్చును
గర్మీయుడు = ఎముకలు బయటపడినవాడు
గలతీయ = పాలు గల స్థలము
గలతీయులు = గలతీయ ప్రదేశమందలి క్రైస్తవ సంఘస్థులు
గలిలయ = గుండ్రని, వలయము
గలిలయుడు = గలిలయ ప్రదేశస్థులు
గల్లియోను = యాజకుడు లేక నపుంసకుడు
గల్లీము = కుప్పలు లేక కెరటములు
గలేదు = సాక్షిగా నుండు రాళ్ళకుప్ప
గహము = మండుచున్నవాడు
గహరు = ఎజ్రాకాలమందలి నెతనీయులలో కొందరి పితురుడు

# గా

గాజా = బలమైన దుర్గము
గాజీయులు = గాజా కాపురస్థులు
గాజెరు = వేరుపడినది
గాజేజు = కత్తిరించువాడు
గాతాము = గిటక పారినవాడు
గాతీయులు = గాతు పట్టణస్థులు
గాతు = ద్రాక్ష గానుగ
గాదీ = నా సైన్యము, నా అదృష్టము
గాదీయుడు = గాదు వంశస్థుడు
గాదు = అదృష్టము
గామూలు = బహుమతి నొందినవాడు
గాయషు = తృణీకారము లేక వణకుట
గాయిము = భూమి మీద నుండుట,
భూనివాసీ
గారేబు = గజ్జి జిల
గాలాలు = దొర్లించువాడు
గాలు = అయిష్టము

# గి

గిజోనీయుడు= కత్తిరించువాడు
గిత్తయీాము = రెండు ద్రాక్ష గానుగలు
గిత్తహెపెరు = జెబులూను గోత్ర స్థానమందలి
ఒక
గ్రామం
గిత్తీత్ = గాతు సంబంధమైనది
గిత్తీయుడు(లు)= గాతు పట్టణస్థుడు(లు)
గిద్దల్తీ = దేవుడు హెచ్చించును లేక నేను
హెచ్చించితిని
గిద్దేలు = మిగుల గొప్పవాడు
గిదోము = నరికించుట
గిద్యోనీ = నరకుట
గిద్యోను = పడద్రోయువాడు
గిన్నెతోను = కాపుదల లేక తోటమాలి
గిబా = అగడ్తలు
గిబ్బారు = ఉన్నతుడు, యోధుడు
గిబియా, గిబ్యా= కొండ
గిబియోనీయుడు = గిబియోను కాపురస్థుడు
గిబియోను = కొండ, కొండ ప్రదేశము
గిబ్లీయులు = గెబలు కాపురస్థులు
గిబ్బెతోను = ఎత్తయిన స్థలము
గిమ్జోను = మేడిచెట్టున్న స్థలము
గిర్గాషీయులు= జిగటమట్టి నివాసులు
గిలలై = దొర్లుట లేక బరువుగలది
గిలాదీయుడు= గిలాదు వంశస్థుడు
గిలాదు = కరుకైనవాడు
గిలాదు = సాక్ష్యపు రాశి లేక బండలు
గిల్గాలు = చక్రము, దొరలుట, పొర్లుట
గిలో = దేశ భ్రష్టుడు
గిలోనీయుడు= దేశ భ్రష్టుడు
గిల్బోవ = పొంగుచున్న ఊట
గిష్పా = నెతేనీయుల ప్రధానులలో నొకడు
గిహోను = ఊట ఉబుకుట లేక సెలయేరు

# గీ

గీనతు = కాపుదల
గీమెల్ = హెబ్రీ భాషలోని మూడవ అక్షరం
గీహా = ఉబుకుట
గ్రీకు భాష = గ్రీసు దేశములో మాట్లాడు భాష
గ్రీసు, గ్రేసు = అస్థిరత

# గు

గుద్గోద = ఇశ్రాయేలీయుల అరణ్య ప్రయాణ
మందు దిగిన ఒక మకాము

గుజ్జపు గుమ్మము = యెరూషలేము గుమ్మము
లలో నొకటి

# గూ

గూనీ = రంగు వేసినవాడు

గూనీయులు = గూనీ వంశస్థులు

గూర్బయులు = బయలు యొక్క నివాసము

గూరు = కొదమ సింహము లేక నివాసం

# గె

గెజెరీయులు = గెజెరను గ్రామ నివాసులు

గెజెరు = వేరుపడినది

గెతెరు = గర్విష్ఠుడైన వేగులవాడు

గెత్సెమనే = నూనె గానుగ

గెదల్యా = యెహోవా గొప్పవాడు

గెదెరు = హద్దు, కంచె, ప్రాకారము

గెదెరోతాయిము = గొఱ్ఱెల రెండు దొడ్లు గల స్థలం

గెదెరోతు = మందల దొడ్లు

గెదేరా = గొఱ్ఱెల దొడ్డి

గెదేరాతీయుడు = గెదేరా గ్రామస్థుడు

గెదేరీయుడు = గెదేరా గ్రామస్థుడు

గెనుబతు = దొంగతనము

గెన్నెసరెతు = హసోరుతోట లేక వీణ

గెబ, గెబా = కొండ

గెబలు = కొండ

గెబెరు = బలవంతుడు, యోధుడు

గెమర్యా = యెహోవా కొనసాగించువాడు

గెమలి = నా ఒంటె, ఒంటెలు గలవాడు

గెయువేలు = దేవుని మహాత్మ్యము లేక దేవుని మహిమపరచుము

గెరసీనీయులు= గెరాసేనులు

గెరారు = నీటికుండలు

గెరిజీము = ఎడారి స్థలము

గెరూతు కింహోము = కింహోము నివాస స్థలము

గెర్షోనీయుడు(లు) = గెర్షోను వంశస్థుడు

గెర్షోనీయులు = గెర్షోను వంశస్థులు

గెర్షోను = ఇక్కడ పరదేశియైయున్నాడు

గెర్షోము = పరదేశి

గెలీలోతు = చుట్టున్న రాళ్ళ స్థలము

గెషూరీయులు= గెషూరు పట్టణస్థులు

గెషూరు = వంతెన

గెషెము = వర్షము, గాలివాన

# గే

గేషాను = మాలిన్యము

గేహాజీ = నా దర్శనపులోయ

గ్రేకులు, గ్రేకీయులు = గ్రీసు దేశస్థులు

# గొ

గొమొఱ్ఱా = దాన్యము

గొల్యాతు = పరదేశి

గొల్గొతా = కపాలస్థలము, పుర్రెస్థలము

# గో

గోగు = పర్వత శిఖరము

గోజాను = మాదీయుల రాజ్యమందుండిన ఒక నది

గోబు = గోయి, గుంట

గోమెరు = పూర్ణమైనది

గోయా = అంబాయని అరుచుట

గోయీయులు = జనములు

గోలాను = చుట్టు ప్రదేశము

గోషెను = సమీపించుట

గోషేను = కనాను దక్షిణ ప్రాంతమందలి ఒక ప్రదేశం

## జ

జంజుమ్మీయులు = గుసగుసలాడువారు లేక కుట్ర చేయువారు

జక్కయ్య = నిర్మలుడు, పవిత్రుడు

జక్కయి = నిర్మలుడు, పవిత్రుడు

జక్కూరు = జ్ఞాపకము చేయుట

జత్తూ = ప్రకాశము, మధురము

జప్నత్పనేహు = లోక రక్షకుడు, మర్మములు బయలు పరచువాడు

జబ్ది = నా కట్నము, నా దానము

జబ్దీయేలు = దేవుడు దానమిచ్చువాడు

జబ్బయి = ఝుంకారము లేక సంచారము

జబ్బూదు = ఇయ్యబడెను లేక జ్ఞాపకముంచ బడినవాడు

జయనన్నీము = రెండు డేరాలు లేక సంచారము

జయనాను = వారి మందలు

జవాను = భయము పుట్టించినది లేక తొందర పడినది

జహము = అసహ్యము

## జా

జాజా = సమృద్ధి లేక ప్రతిబింబము

జానోహ = మురికి నీరు

జాబాదు = దాత, దానము

జాబూదు = దానమిచ్చినవాడు

జాయిన్ = హెబ్రీ అక్షరములలో ఏడవది

జాయీరు = సూక్ష్మమైనది

జారీయులు = యూదా గోత్రమందలి ఒక కుటుంబపు వారు

జాలాపు = అందమైన నీడ

## జి

జిఖ్రీ = యెహోవా జ్ఞాపకము చేయును లేక జ్ఞాపకముంచు కొనదగిన వాడు

జిద్దీము = కొండప్రక్కలు

జిఫ్రోను = సువాసన

జిబ్యా = జింక, లేడి

జిబ్ది = నా కట్నము

జిమ్మా = ఆలోచన

జిమ్రాను, జిమ్రీ = అడవి మేకలు లేక కీర్తికెక్కినవాడు

జిల్ఫా = బొట్లుబొట్లుగా కారుట లేక బొట్టు

జిల్లెత్తై = యెహోవా నీడ

## జీ

జీజా = అతిశయము, బాహుళ్యము

జీజు = కాపుదల, రక్షణ

జీనా = పుష్టిగలది, సారవంతమైనది

జీఫా = పుటము వేయుట

జీఫీయులు = జీఫు అను గ్రామకాపురస్థులు

జీఫు = కంసాలి అగ్నిలో కరిగినది

జీఫు = పుటము వేయుట

జీయ = భయము చేత వణకువాడు

జీవ్ = పువ్వులు పూయు నెల

జీహా = ఎండ, కాల్చునది

## జూ

జూజేయులు = బలవంతులు, ఎత్తరులు

## జె

జెకర్యా, జెకెరు = యెహోవా స్మరించును

జెఫాతా = కావలి స్థానము

జెఫతు = కావలియుండుట
జెఫన్యా = యెహోవా దాచినవాడు
జెబద్యా = యెహోవా నా దానము
జెబహు = వధ, వధించబడువాడు
జెబాయీము = తెలియబడని ఒక స్థలము
జెబీనా = కొనబడినవాడు, క్రయధనము
జెబులు, జెబెలు = నివాసస్థలము
జెబూదా = దానము, అనుగ్రహింపబడినది
జెబూలూనీయుడు = జెబూలూను వంశస్థుడు
జెబూలూనీయులు = జెబూలూను గోత్రికులు
జెబూలూను = నివాస స్థలము
జెబెదయి = యెహోవా దానము
జెబోయిము = అడవి ప్రదేశము
జెమీరా = పాటకుడు
జెయేబు = తోడేలు
జెరహీయులు = జెరహు వంశస్థులు
జెరహు = చిగురు, అరుణోదయము
జెరహ్యా = యెహోవా లేపును లేక యెహోవా ప్రత్యక్షత
జెరీ = గుగ్గిలము
జెరుబ్బాబెలు = బబులోను చిగురు
జెరూహా = కుష్టరోగి లేక ముట్టబడినది
జెరెతు = ప్రకాశము
జెరెదు = పుష్టిగా నెదుగునది
జెరెషు = ఇబ్బంది గల విదేశి
జెరేదా = విరోధి యొక్క ఏలుబడి
జెరేదాతా = విరోధి ఏలిన స్థలము
జెలెకు = బండలోని సందు, బండ చీలిక
జెలోతే = ఆసక్తి గలవాడు లేక మతాభిమాని

# జే

జేతరు = వేగులవాడు
జేతాను = ఒలీవ చెట్టు
జేతాము = గెర్షోను వంశస్థులలో నొకడు
జేనా = జెయుస్ అను దేవత యొక్క దానము
జేరు = ఇరుకైన స్థలము లేక బండ

# జో

జొర్యా = కుష్టురోగము చేత పీడితమైనది
జోవహు = వ్యాపించుట, వృద్ధియగుట
జోఫై, సూఫు = కావలివాడు
జోఫరు = మోటువాడు, కిచకిచలాడువాడు
జోబేబా = సోమరి, నెమ్మదిగా చలించువాడు
జోహెలెతు = సర్పము, ప్రాకు పురుగు
జోహేతు = విడిపించుట

# ట

టబ్బాయోతు = ముద్దుల యొక్క ఉంగరములు
టబ్రిమ్మోను = రిమ్మోను దేవత
టర్వెలాయేలు = ఆశ్చర్యకరమైన కొండ ప్రదేశపు వారు
టల్మోను = బాధింపబడువాడు లేక హింసకుడు

# టా

టాపాతు = అలంకారము
టాబెయేలు = దేవుడు మంచివాడు

# టి

టిబ్బాతు = వధనశాల

## టె

టెకేల్ = రాజైన బెల్షాస్సరు నగరపు గోడ మీద వ్రాయబడిన కల్దీయుల మాటలలో నొకటి

టెబల్యాహు = యెహోవా కాపాడువాడు

టెబేతు = దయ, యూదుల పంచాగ మందలి పదియవ నెల

## టో

టోబదోనీయా= నా యేలినవాడైన యెహోవా దయాళుడు

టోబీయా = యెహోవా దయాళుడు

టోబు = ఫలవంతము

## త

తక్మోనీయుడు= నన్ను జ్ఞానవంతునిగా చేయుదువు

తత్తైనై = నా ఈవులు

తద్దయి = చంటిపాలు పీల్చుకొనుట లేక ప్రియమైన బిడ్డ

తద్మోరు = ఈతచెట్టుకు సంబంధించినది

తస్హెమెతు = ఆదరణ

తప్పూయ = రేగుపండు లేక ఊపిరితీయుట

తబితా = భక్తి గల స్త్రీ

తబ్బాతు = విశాలమగుట

తబేరా = మంట

తమ్మూజు = సిరియ దేశస్థుల దేవతలలో నొకటి

తరలా = తూయుట

తర్తాకు = గొలుసులచేతబంధింపబడినవాడు

తర్తాను = అష్షూరు రాజుల ఉద్యోగుస్థులలో నొకడు

తర్షీషు = ఒక రేవు పట్టణము

తరేయ = యుక్తి లేక ఎగిరిపోవును

తల్మయి = ధైర్యశాలి లేక చాళ్లకు సంబంధించినది

తలీతాకుమీ = బిడ్డా, లెమ్ము

తహనీయులు= ఎఫ్రాయిము కుమారుడైన తహను వంశస్థులు

తహపనేసు = కనికరముతో నిండిన చేతులు

తహషు = సముద్రమత్స్యము

తహ్తింహోద్షీ = గిలాదు ఉత్తర ప్రాంతమందలి ఒక పట్టణము

తహ్పెనేసు = ఐగుప్తు రాజులలో ఒకని భార్య

త్రకోనీతి = రాతి ప్రదేశము

## తా

తానాకు, తయానాకు = యొర్దాను నది పడమట లేవీయులకు నియమింపబడిన ఒక పట్టణము

తానాత్షీలోను= షిలో దగ్గర ఎఫ్రాయిము బెన్యామీనుల గోత్రముల స్వాస్థపు సరిహద్దు యందలి ఒక పట్టణము

తాబోరు = రాతిగని లేక ఉన్నతస్థలము

తామారు = ఈతచెట్టు

తారహు = శ్వాసము లేక సంచారము

తార్సు = ఒక తట్ట

తాహతు = దీనుడు, లోనైనవాడు, బదులు

## తి

తిక్వా = నిరీక్షణ

తిగ్లత్పిలేసరు = ఆశ్చర్యకరమైన నిబంధన భరించువాడు

తిజీయుడు = దావీదు పరాక్రమశాలియైన యోహా సహోదరుడు

తిదాలు = పై నుండి త్రోసివేయబడువాడు
తిప్సహు = రేవు
తిబ్నీ = ఇశ్రాయేలు వారిలో సగంమంది రాజుగా నియమింపగోరినవాడు
తిబెరి, తిబెరికైసరు = తిబెరునది దేవత
తిబెరియ = సముద్రము
తిమ్నత్సెరహు = మించిన భాగము
తిమ్నా, తిమ్నాతు= భాగము, వంతు
తిమ్నాయుడు = తిమ్నా కాపురస్థుడు
తమోతి = దేవుని ఘనపరచువాడు
తిర్హానా = వేగులవాడు
తిరాతీయులు= తిరహులో నివసించువాడు
తిర్సా = హర్ష, సంతోషదాయకము, ఉల్లాసము
తిర్హాకా, నిర్హాకా = భక్తిపరులను వెదకువాడు
తిష్బీయుడు = చెరపట్టుట
త్రిసత్రములు = రోమా పట్టణమునకు దక్షిణమున 32 మైళ్ల దూరమునుండిన ఒక స్థలము

## తీ

తీతియుయూస్తు = కొరింథు పట్టణస్థుడైన ఒక భక్తుడు
తీతు = పెంచువాడు
తీమయి = ఘనుడు, శ్రేష్ఠుడు
తీమోను = ఘనుడు, యోగ్యుడు
తీరసు = యాపెతు కుమారులలో నొకడు
తీర్యా = యెపున్నె కుమారుడైన కాలేబు వంశస్థులలో నొకడు
తీలోను = సణుగు, హేళన

## తు

తుకికు = అదృష్టవంతుడు
తుబాలు = నీవు తోడుకొని రాబడుదువు
తుబాలు = తెచ్చినది
తుమ్మీము = సంపూర్ణతలు
తుయతైర = శ్రమలవాసన
తురన్ను = ఏకచక్రవర్తి, నిరంశకుడు
త్రుపైనా, త్రుఫోసా = రోమా పట్టణమందు నివాసియైన ఒక క్రైస్తవ సహోదరి

## తూ

తూబల్కయీను = కయీను నిన్ను తోడుకొని వచ్చును
తూరీయులు = తూరు పట్టణస్థులు
తూరు = బండ

## తె

తెకోవ = బాకా ఆర్భాటము, బూరనూదుట
తెకోవీయుడు = తెకోవీయులు
తెబహు = వధ
తెమహు = లావు లేక నవ్వు
తెరహు = సంచారము లేక అడవిమేక
తెర్తియు = మూడవవాడు
తెర్తుల్లు = ముమ్మారు కలినపరచబడినవాడు
తెరెషు = భక్తి లేక స్వాస్థ్యము
తెలశ్శారు = అష్షూరు వారి కొండ
తెలహు = విరిగినది లేక క్రొత్త బలము కలిగించువాడు
తెలాయిము = గొర్రెపిల్లలు
తెలెము = బలాత్కారము
తెహిన్నా = కృపాయాచన లేక మనవి చేయుట

## తే

తేత్ = హెబ్రీ అక్షరములలో తొమ్మిదవది

తేబేను = ప్రకాశము
తేమనీ = కుడిపార్శ్వము
తేమా, తేమాను = దక్షిణము, దక్షిణదేశీయుడు లేక కుడిపార్శ్వము
తేమానీయుడు = తేమాను దేశస్థుడు
తేలాబీబు = కంకుల కుప్ప
తేల్మెలహు = ఉప్పు దిబ్బ

## తొ

తొలెమాయి = ఆషేరు గోత్రస్థానమందలి ఒక రేవు

## తో

తోకెను = కొలత లేక స్థాపనము
తోగర్మా = యాఫెతు మనుమలలో నొకడు
తోపెతు = ఉమ్మివేయుట
తోపెలు = సీనాయి అరణ్యమందలి ఒక స్థలం
తోమా = కవలవాడు
తోయహు, తోహు = దీనత్వము
తోయి, తోహూ= నీచుడు, సంచారము
తోలా = ఎర్ర రంగునిచ్చు పురుగు
తోలాదు = కనువారు
తోలాహీయులు = తోలా వంశస్థులు
త్రోఫిము = సత్తువ లేక పోషణ
త్రోయ = పౌలు దర్శించిన ఒక రేవు పట్టణం

## తౌ

తౌ = హెబ్రీ అక్షరములలో ఇరువది రెండవది

## ధూ

ధూదా = దేవుని వరము

## థె

థెయొఫిలు = దేవునికి ప్రియుడు
థెస్సలొనీక = అన్యాయము జయించినది
థెస్సలొనీకయులు = థెస్సలోనీక పట్టణస్థులైన విశ్వాసులు, క్రైస్తవ సంఘస్థులు

## ద

దదాను,దెదాను = వారి ప్రేమ లేక వారి గమనము
దన్నా = పల్లపుభూమి లేక విమర్శ
దబ్బాషతు = ఒంటె మూపురము
దమరి = పెయ్య లేక కాడివేసి కొనెడిది
దమస్కీయులు = దమస్కు పట్టణస్థులు
దమస్కు = గోనెపట్టలు నేయువాని నివాస స్థలము. సిరియ దేశమందలి ప్రాముఖ్యమైన పురాతన పురము
దర్ద, దార = జ్ఞానముత్యము
దర్యావేషు = విచారణకర్త, రాజు
దర్కోను = చెదరగొట్టుట
దల్మతియ = అద్రియ సముద్రపు తూర్పు తీరమున నుండిన ఒక రాష్ట్రము
దల్మనూతా = గలిలయ సముద్రతీరమందలి ఒక చిన్న గ్రామము
దల్ఫోను = ఏడ్చువాడు లేక గర్విష్ఠుడు

## దా

దాగోను = చేప, మత్స్యదేవత
దాతాను = వాని శాసనము
దానాయాను = న్యాయాధిపతి బాధించును
దానియేలు = దేవుడు నాకు న్యాయాధిపతియైయున్నాడు
దానీయులు = దాను వంశస్థులు

దాను = న్యాయాధిపతి
దాబెరతు = మేతబీడు
దార = బాహువు, చెయ్యి
దాలెత్ = హెబ్రీ అక్షరములలో నాలుగవది
దావీదు = ప్రియుడు

# ది

దిక్లా = ఈతచెట్టు, ఖర్జూర వృక్షము
దిదుమ = కవలవాడు
దిన్హాబా = తీర్పుతీర్చుము
దిబ్లయీము = ముద్దల జత
దిబ్లాతాయీము = ఇశ్రాయేలీయుల ప్రయాణ మందలి ఒక పట్టణము
దిబ్లాతు = గుండ్రని ముద్ద
దిబ్రీ = నా వాక్కు
దీబోను = క్షీణించుట
దీబోనుగాదు = గాదు క్షీణించును
దిమ్నా = పెంటకుప్ప
దిమోనా = యూదా గోత్రస్థానమందలి ఒక పట్టణము
దియొత్రెఫే = ద్యుపతి అను దేవత చేత పోషింపబడిన వాడు
దియొనూసియు = ద్రాక్షగానుగలో పూజ చేయువాడు
దిలాను = దోసకాయల చేను
దిషాను, దీషాను = నూర్చుట లేక గంతులు వేయుట
దిషోను = నూర్చువాడు లేక జింక

# దీ

దీజాహాబు = బంగారు సమృద్ధిగల స్థలము
దీనా = న్యాయపు తీర్పు
దీనాయీయులు = అష్షూరు గోత్రపువారు
దీమోను = నిశ్శబ్దము

# దు

దుమా = నిశ్శబ్దము
ద్యుపతి = బృహస్పతి, గ్రీకులకును, రోమీయులకును గల ఒక దేవత
ద్రుసిల్ల = మొదటి అగ్రిప్ప చిన్నకుమార్తెయగు ఫేలిక్సు భార్య

# దూ

దూమా = నిశ్శబ్దము
దూరా = నివాస స్థలము లేక గుండ్రము

# దె

దెకపొలి = పది పట్టణములు
దెకెరు = ఈటెతో పొడుచువాడు
దెదానీయులు= హాము వంశస్థులలో నొక జాతి
దెబీరు = దేవుని వాక్యము
దెబోరా = తేనెటీగ
దెయూవేలు, రగూయేలు = దేవుని దీవెన కోరువాడు
దెర్బే = చర్మపు పని
దెలాయ్యా = యెహోవా ఆకర్షించువాడు; యెహోవా రక్షించువాడు
దెలీలా = మధురము
దెహావేయులు= రోగులు

# దే

దేమా = ప్రజానురాగము గలవాడు
దేమేత్రి, దేమేత్రియు = వ్యవసాయ దేవతకు సంబంధుడు

## ధై

ధైవధ్యానము = కొన్ని కీర్తనలకు పైగా వ్రాయబడినది

## దో

దొర్కా = లేడి

## దో

దోతాను = నూతులు
దోదానీము = యాపెతు వంశస్థులలో నొకడు
దోదావాహు = యెహోవాకు ప్రియుడు
దోదై = నా ప్రేమ
దోదో = ప్రేమ
దోపకా = కట్టుట లేక పశువులను తోలుట
దోయేగు = పిరికివాడు
దోరు = నివాసస్థలము లేక గుండ్రము

## న

నగ్గయి = ప్రభువైన యేసు వంశావళి యందలి వారిలో నొకడు
నజరేతు = చిగురు రక్షించును
నజరేయుడు = నజరేతు గ్రామస్థుడు
నజరేయులు = ప్రభువైన యేసుక్రీస్తు శిష్యులు
నతనయేలు = దేవుని వరము
నప్తుహీయులు= ఐగుప్తు మధ్యప్రదేశపు జాతివారిలో నొక జాతివారు
నఫ్తాలి, నఫ్తాలీము= కుస్తిపట్టుట లేక పోరాడి గెలుచుట
నయమా = రమ్యమైనది, మధురము, మనోహరము
నయమాతీయుడు= నయమా గ్రామస్థుడు
నయమానీయులు = బెన్యామీను మనుమడైన నయమాను వంశస్థులు
నయమాను = మనోహరము
నయము = మనోహరము, అందము
నయరా = ఆడపిల్ల, చిన్నది, చిగురు
నయరై, పయరై = బాలుడు, యౌవనుడు
నయస్సోను = సోదెగాడు, ప్రధాని
నయోమి = మనోహరమైనది లేక నా సంతోషం
నహతు = విశ్రాంతి లేక దిగుచోట
నహబీ = దాచబడినది, నా దాగుచోటు
నహమానీ = ఆదరింపబడువాడు
నహము = ఆదరించువాడు
నహరాను = ఎఫ్రాయిము గోత్ర స్థానమందలి ఒక పట్టణము
నహరై = బుసకొట్టుట
నహలాలు = బీడుభూమి
నహలీయేలు = దేవుని లోయ
నహూము = ఆదరణ

## నా

నాకోను = స్థిరపచబడినవాడు
నాజరు, నాజీరు,
నాజీరులు = ప్రత్యేకింపబడినవాడు వ్రతము పట్టినవాడు, యెహోవాకు తన్ను తాను ప్రత్యేకించుకొనిన ఇశ్రాయేలీయుడు
నాతాను = దాత, దానముగా నిచ్చెను
నాదాబు = దాతృత్వము గలవాడు, ఇష్టపూర్వకముగా నిచ్చువాడు
నాపీషు = శ్వాసించుట
నాబాలు = అవివేకి, మోటువాడు
నాబోతు = అభివృద్ధి, ఫలము

నాయీను = పచ్చికబీడు
నాయోతు = నివాసములు
నారాతా = యెరికోపట్టణము దగ్గరనున్న ఒక గ్రామము
నార్కిస్సు = పుష్పము
నాహోషు = సర్పము
నాహోరు = బుసకొట్టుట

# ని

నింషి = నా ఆకర్షణ లేక చురుకుతనము గలవాడు
నికొపొలి = జయపురము
నిగెరు = నల్లనివాడు
నిబ్హాజు = చూచినది చెప్పదుము
నిబ్షాను = చదునుగా నుండి మెత్తని భూమి
నిమ్రా = పారుచున్న స్వచ్ఛమైన నీరు
నిమ్రీము = నారు మొక్కలు
నిమ్రోదు = తిరుగుబాటు చేయుదము
నిస్రోకు = ఆష్షూరీయులు పూజించెడి పక్షిరాజు

# నీ

నీకానోరు = విజయము, జయశాలి
నీకొదేము = ప్రజలను జయించువాడు
నీకొలాయితులు = నీకొలాను యొక్క శిష్యులు
నీకొలాను = ప్రజలను జయించువాడు
నీనెవె = నిలిచియుండు సంతానము
నీసాను = వసంత ఋతువు

# ను

నుంఫా = వైవాహికమైనది, పెండ్లి సంబంధమైనది

# నూ

నూన్ = హెబ్రీ అక్షరములలో పదునాలుగవది
నూను = చేప లేక నిరంతరము

# నె

నెకో = మొత్తినవాడు
నెకోదా = ప్రసిద్ధికెక్కినవాడు
నెజీయహు = శుద్ధియైనవాడు లేక అధ్యక్షుడు
నెటోపా = బొట్లుబొట్లుగా పడుట
నెటోపాతి = నెటోపా కాపురస్థుడు
నెతన్యా = యెహోవా దానము
నెతన్మెలకు = రాజుదానము లేక మోలెకు ఇచ్చినది
నెతయీము = మొక్కలు
నెతీనీయులు = ప్రతిష్ఠింపబడినవారు, అర్పింపబడినవాడు
నెదబ్యా = యెహోవా కార్యము సిద్ధించెను లేక యెహోవా దాతృత్వము
నెపెగు = చిగురు
నెఫీలియులు, నెఫీలులు = రాక్షసులు వంటి దీర్ఘదేహులలో నొక జాతి వ్యక్తులు
నెపూషేసీము, నెపూసీము = బబులోను నుండి యెరూషలేమునకు తిరిగి వచ్చిన నెతీనీయులలోని ఒక కుటుంబపువారు
నెఫ్తోయ = ఒక సందు
నెబల్లటు = రహస్యమైన బుద్ధిహీనత
నెబాతు = చూపు
నెబాయోతు = ఉన్నతస్థలములు లేక వ్యవసాయం
నెబుకద్నెజరు = హద్దులు కాపాడు నెబో
నెబూజరదాను = నెబో సంతానమనుగ్రహించును.
నెబూషజ్బాను = నెబో నన్ను రక్షించుము
నెబో = తెలుపు, బబులోను దేశపు దేవత

నెబో = తెలుపు లేక ప్రవచనము
నెమూయేలీయులు = నెమూయేలు వంశస్థులు
నెమూయేలు = దేవుడు నిద్రపుచ్చినవాడు
నెయపొలి = క్రొత్త పట్టణము
నెయర్యా = యెహోవా సేవకుడు లేక యెహోవా తొలగించువాడు
నెయీయేలు = దేవుని కదిలింపు లేక దేవుని నివాసం
నెర్గలు = గొప్ప యోధుడు
నెసీబు = దండుపాలెము
నెహెమ్యా = యెహోవా ఆదరించువాడు
నెహెలామీయుడు = యెహోవా యిర్మీయా నోట గద్దించిన షెమయా గోత్రపువాడు
నెషుష్టాను, నెముష్తా = ఇత్తడిరేకు
నెహూము, రెహూము = ఆదరణ

# నే

నేబై = నా ఫలములు
నేయా = ఉద్రేకము లేక సంచారము
నేర్గల్-షరేజర్ = ఓ నేర్గలూ, రాజును కాపాడుము
నేరి = ప్రభువైన యేసు వంశపితురులలో నొకడు
నేరియ = సముద్రపు దేవత
నేరీయా = యెహోవా నా దీపము
నేరు = దీపము, వెలుతురు

# నో

నో, నో అమోను= ఐగుప్తులో నైలునది రెండు గట్లయందు విగ్రహారాధన జరిగెడు ఒక పట్టణము
నోగహు = కాంతి, ప్రకాశము
నోదాబు = దాతృత్వము గలది
నోదాబువారు = ఘనత వహించినది
నోదు = తిరుగుట, సంచారము
నోపు, నొపు = మెంఫెను, నైలునది పడమటి తీరమందలి ఒక పురము
నోపహు = ఊదుట లేక ఉన్నతస్థలము
నోబహు = మొరుగుట
నోబు = ఫలము లేక ఉన్నతస్థలము
నోయా = ముఖస్తుతి, చలనము
నోవద్యా = యెహోవా ఎదురుపడెను
నోవహు = విశ్రాంతి, ఆదరణ
నోహా = విశ్రాంతి, నెమ్మది

# ప

పంపులియ = అన్య జాతులవారి దేశం
పగీయేలు = దేవుని కిసికొనుట
పతర = శాపములు చల్లుట
పత్మాసు = మెలితే ద్వీపమునకు పడమట 45 మైళ్ల దూరమున నున్న ఒక గొడులంక ప్రదేశము
పత్రుసీయులు= హాము కుమారుడైన నిస్రాయిము సంతతివారు
పత్రొబ = తండ్రి నడత
పత్రోను = దక్షిణము
పద్దనరాము = ఆరాములోని మైదానము
పనూయేలు = దేవుని సముఖము
పయర్రై = దావీదు పరాక్రమశాలులలో నొకడు
పరదైసు = వలము లేక ఉద్యానవనము
పర్షందాతా = పారసీక దేశస్థుల కిచ్చినవాడు లేక శాసనము మీరినవాడు
పర్మాకు = జెబూలూను గోత్ర ప్రధానియైన ఎలీషాఫాను తండ్రి
పర్యాయీము = బంగారము విస్తారముగా దొరికిన ఒక ప్రదేశము

పరిసయ్యుడు= ప్రత్యేకింపబడినవాడు
పరూయహు = అభివృద్ధినొందువాడు
పర్మెనాసు = నమ్మకస్థుడు, నిలిచియుండువాడు
పరోషు = మిన్నల్లి
పల్తీ = నా విడుదల
పల్తీయుడు = బేత్పెలెతు గ్రామస్థుడు
పల్తీయేలు = దేవుడు విడిపించును
పల్లు = కీర్తికెక్కినవాడు
పల్లువీయులు= పల్లు వంశస్థులు
పషూరు, పసూరు = తెల్లవాడై అభివృద్ధి నొందుట లేక స్వతంత్రుడు
పస్దమ్మీము, ఎఫెస్దమ్మీము = కర్తపు పొలిమేర లేక కాలువల విశాలత
పహత్మోయాబు= మోయాబు అధిపతి

# పా

పాదోను = ప్రాణక్రయధనము, స్వతంత్రము
పాపు = శ్రమ, బాధ
పాయు = గొర్రె అరుపు లేక మూలుగులు
పారసీక దేశం= విభజింపబడినది
పారసీకుడు = పారసీక దేశస్థుడు
పారా = పెయ్య
పారాను = బిలములున్న ప్రదేశము
పార్తీయులు = పార్తీయ దేశస్థులు
పాలాలు = మధ్యవర్తి లేక న్యాయవిమర్శకుడు
పాసకు = మాయమైపోవుట లేక కుంటుట
పాసెయ = చంచలుడు లేక కుంటివాడు

# పి

పితోము = కనుమ, సందు
పిబేసెతు = పిల్లిదేవి
పిరాతోనీయుడు= ఎత్తరి
పిరాతోను = ఎత్తు లేక శిబిరము
పిరాము = వేగముగలవాడు లేక అడవి గాడిద
పిల్దయి = తప్పించుకొనుట లేక రక్షణ సంబంధి
పిలాతు = ప్రభువైన యేసును సిలువ మరణమునకు అప్పగించిన యూదయప్రదేశాధిపతి
పిల్దాషు = అగ్నిజ్వాల
పిల్హా = బేధము లేక మొక్క
పిలొలొగు = వాక్యము ప్రేమించువాడు
పిస్గా = భూభాగము, శిఖరము
పిస్పా = ఆషేరు వంశస్థులలోనొకడు
పిసిదియ = నీతిని గూర్చిన సమ్మతి
ప్రిస్క, ప్రిస్కిల్ల = ముసలమ్మ, చిన్న ముసలమ్మ

# పీ

పీతోను = రాజైన సౌలు కుమారుడైన యోనాతాను మనుమలలోనొకడు
పీనోను = ఎదోము నాయకులలోనొకడు
పీషోను = సమృద్ధిగా పారునది
పీహహీరోతు = తుంగప్రదేశము, పచ్చిక బయలు

# పు

పుతోను = నాగమ్మయను దేవత
పుదే = లజ్జాశీలుడు, సిగ్గరి
పుర్రు = పౌలు సహాయకుడైన సోపత్రు యొక్క తండ్రి
పువ్వా, బువ్వా= చెదరిపోవుట
పువ్వీయులు = పువ్వా వంశస్థులు

# పూ

పూతీయులు = సరళత
పూతీయేలు = దేవుడు శిక్షించును
పూతు = బాధనొందినవాడు లేక విల్లు
పూనొను = ఎదోము తూర్పు ప్రదేశమందలి ఒక పట్టణము
పూయా = ప్రసవ వేదన కలిగిన స్త్రీ
పూరా = ఫలభరితమైన కొమ్మ
పూరు, పూరీము = చీట్లు వేయుట
పూలు = వివేకము గలవాడు, బలమైనది

# పె

పెంతెకొస్తు = 50వ దినము
పెకహు = విముక్తి
పెకహ్యా = యెహోవా విడిపించెను
పెకోదీయులు = కల్దీయులలో నొకజాతివారు
పెతహయా = యెహోవా విడిపించెను
పెతూయేలు = దేవుడు విశాలపరచును లేక దేవుని ధారాళత
పెదహేలు = దేవుడు రక్షకుడు
పెదాయా = యెహోవా విమోచకుడు
పెదాసూరు = బండ రక్షించును
పెనిన్నా = కెంపురత్నము లేక పగడము
పెతోరు = సందు
పెనూయేలు = దేవుని ముఖము
పెయుల్లెతై = కష్టతరము లేక నా పని
పెయోరు = సందు
పెర్గము = దుర్గము లేక అధిక వివాహము
పెరాజీము = సందులు ఒక కొండ
పెరిజ్జీయులు = పల్లెటూళ్లవారు
పెర్సిసు = పారసీకురాలు
పెరూదా = చెల్లాచెదరగుట
పెరెజ్ ఉజ్జా = ఉజ్జా అతిక్రమము
పెరెజు = పగలు లేక సందు లేక విభాగం
పెరెషు = వేరుపరచబడుట
పెరెసీయులు = యూదా కుమారుడైన పెరెసు వంశస్థులు
పెరెసు = బేధము లేక వేరుపరచబడుట
పెరేస్ = విభజింజబడినది
పెర్గే = దుర్గము లేక అధికమైన భూమి
పెలట్యా = యెహోవా విమోచించువాడు
పెలల్యా = యెహోవా న్యాయము తీర్చును
పెలాయా = యెహోవా ఘనపరచును
పెలెగు = బేధము, విభాగము చేయుట
పెలెటు = స్వతంత్రము
పెలేతీయులు = రాజైన దావీదు దేహ సంరక్షక సేనలో ఒక పటాలపువారు
పెలోనీయుడు= దావీదు పరాక్రమశాలులలో ఒకని కుటుంబ నామము
ప్లెగోను = మంట

# పే

పే = హెబ్రీ అక్షరములలో పదహేడవది
పేతురు = బండ, రాయి
పేలెతు = వేగిరము, తొందర
ప్రేతోర్యము = న్యాయాధిపతి, కచేరి, విమర్శశాల

# పొ

పొంతి = సముద్ర సంబంధి
పొంతు = సముద్రము
పొకెరెతు = లేళ్లను వేటాడువాడు
పొతియొులి = ఊటలు
పొప్లి = ప్రజానురాగముగలవాడు

ప్రాకోరు = నాట్యములను నడిపించువాడు లేక గాయకుల అధిపతి

# పో

పోతీఫరు, పోతీఫెర = సూర్యదేవత యొక్కదానము

పోరాతా = ఫలభరితమైనది

పోర్కియు = పంది సంబంధి

# పౌ

పౌలు = దీనుడు లేక చిన్నవాడు

# ఫ

ఫర్వరు = విడిచిపోవుట లేక వేగిరము

ఫరాతు (యూఫ్రటీసు) = ఫలవంతమైనది లేక తీపి

ఫరో = మహావంశము లేక సూర్యుడు

ఫరోనెకో, ఫరో= దిగంబరుడై మొత్తబడినవాడు

ఫరోహోఫ్ర = దిగంబరుడై కీడు కప్పివేయువాడు

# ఫి

ఫిలదెల్ఫియ = సహోదర ప్రేమ

ఫిలిప్పీ = ఫిలిప్పు పట్టణము

ఫిలిప్పీయులు = ఫిలిప్పీ పట్టణమందు నివసించిన క్రైస్తవ సంఘములు

ఫిలిప్పు = అశ్వప్రియుడు

ఫిలిష్తియ = వలసపోవుట

ఫిలిష్తీయుడు(లు) = కనాను దేశ నివాసులై హాము వంశస్థులగు నొక జాతివారు

ఫిలేతు = ప్రియుడు, ప్రేమింపదగినవాడు

ఫిలేమోను = ప్రేమగలవాడు

# ఫీ

ఫీకోలు = సర్వాధికారి

ఫీనిక్సు = ఖర్జూరపుచెట్టు

ఫీనెహాసు = జాలిగా మాటలాడు నోరు

ఫీనెహాసుగిరి = ప్రధానయాజకుడైన ఎలియాజరు పాతిపెట్టబడిన ఒక కొండ

ఫీబే = ప్రకాశించునది

# ఫు

ఫుగెల్లు = దేశదిమ్మరి

ఫుగియ = మాడిపోయినది

# ఫే

ఫేనీకే = కనాను దేశమందు తూర్పు సముద్ర తీరమందలి ఒక ముఖ్యమైన ప్రదేశము

ఫేలిక్సు = సంతోషముగలవాడు లేక శ్రేయస్కరుడు

ఫేస్తు = పండుగ మహోత్సవము

# ఫొ

ఫొర్మునాతు= అదృష్టవంతుడు

# బ

బక్బక్కరు = శ్రద్ధతో దర్యాప్తు చేయువాడు

బక్కీయాహు = వాయిద్యములను వాయించుటకు రాజైన దావీదు నియమించిన హేమాను కుమారులలోనొకడు

బక్బుక్యా = యెహోవా కూజా. యెహోవా కుమ్మరించునది

బజ్లీతు = దిగంబరత్వము

బత్షెబ = ప్రమాణము యొక్క కుమార్తె

బదదు, బెదదు = ఒంటరిగా నుండుట, వేరుపడుట
బబులోను = గందరగోళము
బయతాతు, బయలతు = యజమానురాలి స్థితి
బయానా = దు:ఖించుచున్నవాడు, విచారము గలవాడు
బయరా = మందబుద్ధి
బయల్ హానాను = ప్రభువు దయచూపువాడు
బయల్గాదు, బయల్దాదు = ప్రభువుయొక్కఅదృష్టం
బయల్తామారు= ఈతచెట్టు యొక్క ప్రభువు
బయల్దాసోరు = గ్రామపు ప్రభువు
బయల్షాలిషా = మూడవవంతుకు ప్రభువు
బయలీసు = సంతోషము గలవాడు, ఆనంద ప్రభువు
బయలు, బయలులు = ప్రభువు
బయలుహామోను= జనసమూహము యొక్క ప్రభువు
బయల్జెబూబు = ఈగల యజమానుడు
బయల్బెయోరు= తెరవబడిన సందు యొక్క ప్రభువు
బయల్బెరాజీము = ప్రాకారములలో దూరనిచ్చు ప్రభువు లేక ప్రవాహముల స్థలము
బయల్బెరీతు = నిబంధన యొక్క ప్రభువు
బయల్మెయోను = నివాసస్థలము యొక్క యజమానుడు
బయల్సెఫోను = జాగరూకత గల ప్రభువు
బయల్హెర్మోను = హెర్మోను యొక్క ప్రభువు
బయశేయా = యెహోవా చేసినది
బయిల, బయిలా యెహోదా = ప్రభువులు
బయెల్జెబూలు = ఈగల యాజమానుడు
బయెషా = ధైర్యశాలి, తొందరగలవాడు
బర్యేసు = యేసు కుమారుడు
బర్యోనా = యోహాను కుమారుడు

బరకీయ = యెహోవా ఆశీర్వదించును
బరకెయేలు = దేవుడాశీర్వదించును
బరబ్బ = తండ్రి యొక్క కుమారుడు
బర్నబా = హెచ్చరించువాడు
బర్సబ్బా = సబ్బా కుమారుడు
బర్జిల్లయి = ఇనుపవాడు, బలవంతుడు
బర్తీమయి = తీమయి కుమారుడు లేక ఘనుని కుమారుడు
బర్హూమీయుడు = సల్లవాని కుమారడు లేక యౌవనుడు
బర్తొలొమయి = తొలొమయి కుమారుడు
బర్కోను = రంగు పూయువాడు లేక కోసి వేయబడిన కుమారుడు
బలదాసు = కుమారుని అనుగ్రహించెను లేక అధికారము గలవాడు
బవ్వై = నాపోకలు లేక నా కోరికలు
బహూరీము = యౌవనస్థులు

## బా

బాకా = అంగలార్చు, ఏడ్పు
బానీ, బిన్నూయి = కట్టబడినది లేక నా కట్టడము
బాబెలు = గందరగోళము
బాయోత్బయలు = బయలు యొక్క ఉన్నత స్థలములు
బామోతు = ఉన్నత స్థలములు
బారాకు = మెరుపు
బారియహు = దేశదిమ్మరి
బారూకు = ధన్యుడు, శ్రేయస్కరుడు
బాలత్బెయేరు = బావి యొక్క యజమానురాలు
బాలా = యజమానురాలు
బాలాకు = నశింపజేయువాడు లేక వట్టిది
బాలాతా = యజమానురాలి స్థితి, ప్రభుత్వము
బాశెమతు = సుగంధము, సువాసన గలది

బాషాను = విశాలమైనది, ఫలవంతమైనది
బ్లాస్తు = చిగురు

# బి

బింహోలు = సున్నతి పొందినవాడు
బిక్రి = జ్యేష్టుడు, యౌవనుడు
బిగ్వయి = జెరుబ్బాబెలుతో కూడ యెరూషలేమునకు వచ్చిన ఒక ప్రధాని, నెహెమ్యా వ్రాయించిన నిబంధనకు ముద్ర వేసిన కొందరి వంశ ప్రధాని
బిగ్తా = ద్రాక్షగానుగలోనివాడు
బిగ్తాను = అదృష్ట దానము లేక వారి ద్రాక్ష గానుగలో నున్నవాడు
బిజ్తా = దోపుడు సొమ్ము
బిజ్యోత్యా = యెహోవా ఒలీవ స్థలము
బిత్యా = యెహోవా కుమార్తె
బితునియ = బితూని జాతివారిది
బిత్రోను = లోయ లేక విభజింపబడిన స్థలం
బిద్కరు = పొడుచుట
బిన్యా = సంచరించువాడు
బిన్నూయి = కట్టడము లేక కుటుంబికుడు
బిర్జాయోతు = గాయములు లేక సందులు లేక ఓలీవ గానుగ
బిర్షా = దౌర్జన్యము లేక మోటువాడు
బిల్గయి, బిల్గా = నా ఆదరణ, నా సంతోషము
బిల్దదు = వాదించువాడు, వివాదపుత్రుడు
బిలాము = జనుల ప్రభువు లేక ప్రజాధిపతి
బిల్షాను = కొండెములు చెప్పవాడు
బిల్హా = సిగ్గు లేక కృషించిపోవుట, క్షీణించుట, కృషించుట, లోతైనది
బిల్హాను = కృషించిపోవుట లేక సిగ్గు
బిలియాము = మనష్షే గోత్రస్థానములో నుండి లేవీయులకియ్యబడిన ఒక పట్టణము
బిష్లాము = సమాధానము గలవాడు

# బు

బుక్కీ = నాశనము లేక పారపోయబడినది
బుక్కీ = నా తెలివి, నా గ్రహింపు
బువ్వా = చెదరిపోవుట లేక ఉచ్ఛారణ

# బూ

బూజీ = బూజు సంతతివాడు లేక నిర్లక్ష్యం
బూజీయుడు = బూజు ప్రదేశమందలి ఒకకాపురస్థుడు
బూజు = తిరస్కారము, నిర్లక్ష్యము
బూనా = తెలివి, బుద్ధి
బూలు = వృద్ధి
బ్యూలా = పెండ్లి అయినది

# బె

బెకోరతు = జ్యేష్టత్వము
బెజయి = నా సన్న నారబట్టలు లేక ప్రకాశమానము
బెజెకు = నాటుట లేక మెరుపులు
బెటోనీము = యొర్దానునది తూర్పు దిక్కున గాదు గోత్రస్థానమందలి ఒక పట్టణము
బెతహు = నిశ్చయత, నమ్మకము
బేత్పయోరు = పెయోరు దేవత గృహము లేక తెరువబడిన నివాసము
బెతూయేలు = దేవుని నివాసము స్థలము, దేవుని యందు నివాసించుట
బెతూయేలు, బేతూలు = దేవుని నివాస స్థలము, షిమ్యోను గోత్ర స్థాన మందలి ఒక పట్టణము
బెతెను = గర్భము లేక ఉన్నత స్థలము
బెత్యేషిమోతు = ఎడారి భూమి నివాసము
బెదాను = దాసుడైనవాడు

బెన్నమ్మి = నా జనుల కుమారుడు
బెన్హదదు = హదదు కుమారుడు, చీట్లు వేయువాని కుమారుడు
బెన్హయీలు = బలవంతుడైన కుమారుడు
బెనాయా = యెహోవా కట్టినవాడు
బెన్యామీనీయుడు = బెన్యామీను గోత్రికుడు
బెన్యామీను = కుడిచేతి కుమారుడు
బెన్హానాను = దయగలవాని కుమారుడు
బెనీను = మన కుమారుడు, మన వంశస్థుడు
బెనేబెరకు = మెరపు పుత్రులు
బెనేయాకాను = యాకాను కుమారులు లేక తెలివి గల కుమారులు
బెనో = అతని కుమారుడు
బెనోనీ = దు:ఖము గల నా కుమారుడు
బెన్జోహేతు = విడుదల పుత్రుడు
బెయల్యా = యెహోవా ప్రభువే
బెమాలోతు = యజమానురాండ్లు
బెయెల్యాదా, ఎల్యాదా = ప్రభువెరుగువాడు
బెయెష్టెరాను = అష్టార్తె యొక్క ఆలయము
బెయేర్ లహాయిరోయి = నన్ను చూచువాని జీవజలపు బావి
బెయేర = బావి
బెయేరి = నా బావి లేక వ్యాఖ్యాన కర్త
బెయెర్షెబా = ప్రయాణపు బావి, సాక్ష్యార్థపు బావి
బెయేరేలీము = యోధుల బావి
బెయేరోతీయుడు (లు) = బావుల గలవాడు
బెయేరోతు = బావులు
బెయోను = ఓను నివాసము
బెయోరు = దహనము లేక దివిటీ
బెరక్యా = యెహోవా ఆశీర్వదించినవాడు
బెరయ = అవతలి ప్రదేశము

బెరా = శ్రేష్ఠము
బెరాకా = ఆశీర్వాదము
బెరాయా = యెహోవా సృజించినవాడు
బెరీతు = నిబంధన
బెరీయా = కీడులో నున్నవాడు లేక కేకతో వచ్చినవాడు
బెరీయానీయులు, బెరీయులు = బెరీయా వంశస్థులు
బెర్నీకే = దోపుడు సొమ్ము నెత్తుకొని పోయిన జయశాలిని
బెరెదు = వడగండ్లు
బెరోతీయుడు = ఆయుధములు మోయువాడైన సహరై వంశపు పేరు
బెరోదక్సలదాను = ప్రభువు కాని హింసకారకుడు
బెల = నాశనము, మ్రింగువేయుట
బెల్షస్సరు = బేలు దేవత రాజును కాపాడునుగాక
బెలియాలు = పనికిమాలిన వాడు
బెలీయులు = బెల వంశస్థులు
బెల్తెషాజరు = బేలు దేవతా, రాజు ప్రాణరక్షకుడవు (లేక) నాథుని నాయకుడు
బెసలేలు = దేవుని నీడలోనివాడు, దేవుని కాపుదల
బెసోద్యా = యెహోవా నెళవైనవాడు లేక యెహోవా యందు నమ్మికనుంచువాడు
బెసోరు = ఆతురత

# బే

బేకరీయులు = బేకరు వంశస్థులు
బేకరు = జ్యేష్ఠుడు లేక చిన్న ఒంటె
బేత్ = హెబ్రీ అక్షరములో రెండవది
బేత్ దిబ్లాతయీము = రెండు అంజూరపు బిళ్లలు గల గృహము
బేత్ హక్కెరెము = ద్రాక్షతోటల స్థలము

బేత్‌హోగ్లా = కౌజుపిట్టలు నివసించు స్థలము
బేత్‌హోరోను = గుహల స్థలము, తొర్రల స్థలము
బేతజ్మావెతు = అజ్మావెతు నివాసము
బేతనాతు = అనాతు అను దేవాలయము
బేతనియ = బీదల నివాసము లేక ఖర్జూరపు పండ్ల ఉనికి
బేతనోతు = ప్రతిధ్వనుల యొక్క గృహము
బేతరాబా = మైదానమందలి గృహము
బేతర్బేలు = ఆర్బేలు యొక్క ఇల్లు లేక దేవుని ఆవరణ గృహము
బేత్తపూయ = ఫలముల గృహము, ఫలవృక్షముల స్థలమ
బేత్పగే = అంజూరపు గృహము
బేత్పస్సెసు = చెదరగొట్టు గృహము, నాశనస్థలం
బేత్బయల్మెయోను = యజమానుని నివాస గృహం
బేత్మయకా = మయకా యొక్క ఇల్లు లేక హింసల గృహము
బేత్మర్కాబోతు = రథముల గృహము
బేత్సయిదా = బెస్త వారి గృహము లేక వలల స్థలం
బేతారాము = ఉన్నత గృహము
బేతావెసు = శూన్య నివాసము
బేత్కారు = వేత స్థలము లేక గొర్రెపిల్ల నివాసం
బేత్గాదేరు = గోడలు గల గృహము
బేత్గామూలు = పరిపూర్ణత గల గృహము
బేత్దాగోను = దాగోను నివాసము
బేత్బారా = భోజన గృహము
బేత్రాఫా = రాక్షస గృహము
బేత్షాను = నిర్భయము గల గృహము
బేత్హారాను = ఉన్నత గృహము, బలమైన ఇల్లు
బేత్నిమ్రా = స్వచ్ఛమైన నీళ్ళు గల గృహము
బేత్పిత్తా = తుమ్మచెట్లు గల గృహము
బేత్జీరీ = సృష్టికర్త నివాస స్థలము లేక పట్టణ గృహము
బేత్సూరు = బండ గల ఇల్లు, బండ స్థలము
బేతెస్ద = కనికర గృహము
బేత్పెలెతు = తప్పించుకొను గృహము
బేత్మెయోను = నివాస గృహము
బేత్లెబాయోతు = ఆడ సింహముల నివాసము
బేత్లెయప్ర = పల్లెటూరి యిల్లు
బేత్లెహేమీయుడు = బేత్లెహేము పట్టణస్థుడు
బేత్లెహేము = ఆహారపు గృహము, రొట్టెల యిల్లు
బేత్షెమెషు = సూర్యుని గృహము
బేత్షెయాను = నిర్భయము గల నివాస స్థలము
బేతేజెలు = పొరుగు వాని ఇల్లు
బేతేమెకు = లోయలోని ఇల్లు
బేతేలీయుడు = బేతేలు గ్రామస్థుడు
బేతేలు = దేవుని నివాసము, దేవుని ఇల్లు
బేత్రెహోబు = విశాలమైన గృహము
బేద్యా = యెహోవా కాపుదలలోని వాడు, యెహోవా దాసుడు
బేను = కుమారుడు
బేబై = బబులోను నుండి తిరిగి వచ్చిన కొందరి వంశ పితురుడు
బేరీ = నా బావి, బావి గలవాడు
బేరోతా = బావుల స్థలము
బేరొతై = నా బావులు
బేలు = నాథుడు, ప్రభువు
బేసాయి = అణచి త్రొక్కుట
బేసెరు = ఆయుధములు లేక యుద్ధము యొక్క బలములు

# బొ

బొస్కతు = రాళ్ళు గల ఉన్నత స్థలము
బొస్రా = గొర్రె దొడ్డి
బొస్సేసు = కాంతి గల స్థలము

# బో

బోకీము = ఏడ్పు ఏడ్పువారిది
బోకెరు = జ్యేష్ఠకుమారుడు
బోయజు = బలవంతుడు లేక వేగిరముగా పోవువాడు
బోయనేర్గెసు = ఉరిమెడు వారు
బోహను = చేతి బొటనవ్రేలు

# మ

మంచిరేవులు = క్రేతు ద్వీపమందలి ఒక రేవుపట్టణం
మక్నద్బయి = తగ్గించినవాడు, కృంగజేసినవాడు
మక్బన్నయి = అంగీపి ధరించుకొనినవాడు
మకెలోతు = కూటములు
మక్కేదా = గొల్లలు దిగు స్థలము
మక్తేషు = రోలు
మక్పేలా = భాగము
మక్బేనా = పాశము లేక దుప్పట లేక అంగీని ధరించువాడు
మగదాసు = గోపురము
మగ్దలేనే మరియ = మగదాను కాపురస్థురాలైన మరియ
మగ్దీయేలు = దేవుని ఘనత
మగ్పీయాషు = చిమ్మెటలు చంపువాడు
మగ్బీషు = కూడుట
మత్తతా = దానము, ఈవి
మత్తత్తా = ఇచ్చుట, యెహోవా దానము
మత్తతీయ = యెహోవా దానము
మత్తతు = దానము
మత్తన్యా = యెహోవా దానము
మత్తయి = యెహోవా దానము
మత్లబ్బేను = కుమారుని మరణము, ఒక రాగము యొక్క పేరు
మత్తాను = దానము
మత్తీయ = యెహోవా దానము
మతూషాయేలు = దేవుని సంబంధుల మరణము
మత్తైనై = నా దానములు
మత్రేదు = తరిమించుట, ముందుకు సాగిపోవుట
మత్రీ = వాన సంబంధి
మద్మన్నా = పెంటకుప్ప, పేడకుప్ప
మనయేసు = ఆదరణకర్త
మనష్షీయులు = మనష్షే గోత్రికులు
మనష్షే = మరచిపోవునట్లు చేయువాడు
మనహతీయులు = యూదా సంతానములోని ఒక వంశపువారు
మనహదు = విశ్రాంతి, విశ్రాంతి స్థలము
మమ్రే = సింధూర వృక్షము లేక పుష్టికరం
మయకా = నొక్కుట, బాధించుట
మయజ్యా = యెహోవా ఆదరణకర్త
మయజు = ఆలోచనకర్త లేక కోపము
మయతు = ఇప్పటి నుండి
మయద్యా = యెహోవా అలంకరించువాడు
మయదై = నా భూషణము
మయశెయా = యెహోవా పని
మరలా = వణకు
మరియ = చేదు లేక తిరుగుబాటు
మర్శేనా = ముండ్లపొద చేదు
మలాకీ = నా దూత
మల్కాము = వారి రాజు
మల్కీయా = రాజు యెహోవాయే, యెహోవా ఏలుచున్నాడు
మల్కీయేలీయులు = మల్కీయేలు వంశస్థులు
మల్కీయేలు = నా రాజు దేవుడే

మల్కీరాము = రాజు హెచ్చయినవాడు
మల్కీషూవ, మెల్కీషూవ = రాజు ధనము, రాజు రక్షణ
మల్కు = రాజు, ఆలోచనకర్త
మల్లూకు = రాజు సంబంధి, ఏలినవాడు
మల్లోతి = నెరవేర్చినది నేనే
మశ్మా = ఇష్మాయేలు కుమారులలోనొకడు
మశ్రేకా = శ్రేష్ఠమైన ద్రాక్షవల్లి లేక నదులస్థానం
మశై = నా పనులు
మస్సా = శోధన
మహజీయోతు = దర్శనము
మహతు = పట్టుకొనుట, లాగివేయుట
మహనయీము= రెండు దండులు
మహనెదాను = దాను గోత్రికుల దండుపేట
మహరై = త్వరపడువాడు
మహలతు = పాడుట లేక సాధువు
మహలతు లయన్నోత్ = ఒక రాగము యొక్క పేరు
మహలలేలు = దేవుని వైభవము
మహలా = వ్యాధి లేక సాత్వికము
మహలి = బలహీనుడు, సాత్వికుడు
మహలీయులు = మహలి సంతతివారు
మహవీయుడు = ప్రకటించువాడు
మహసేయా = యెహోవా ఆశ్రయమైయున్నాడు
మహుయామేలు = దేవునిచేత మొత్తబడిన వాడు
మహేతబేలు = దేవుని శ్రేష్ఠమైన పని
మహేరుషాలాల్ హాష్బజ్ = కొల్లపెట్టబడును, త్వరగా దోపుడు సొమ్ము అగును
మహోలు = నాట్యము
మహ్లోను = వ్యాధి, రోగి

# మా

మాకస్సు = అంతము, హద్దు
మాకీ = నా దారిద్ర్యము
మాకీరీయులు= మాకీరు వంశస్థులు
మాకీరు = అమ్మబడినవాడు
మాగోగు = హెచ్చియుండుట లేక కప్పుకొనుట
మాగోర్ మిస్సాబీ = భయము ఈ చుట్టు పట్లలో నున్నది లేక నలుదిక్కుల భయము కలుగచేయువాడు
మాదయి = నా దుస్తులు, నా కొలతలు
మాధ్య = మధ్యప్రదేశము
మాదీయుడు = నా కొలత, మధ్యపస్థానము
మాదీయులు = మాధ్యరాజ్య సంబంధులు
మాదోను = పోరాటము, పోటీ, కలహము
మానోహ = విశ్రాంతి
మాయకాతీయుడు= మయకా గ్రామస్థుడు
మాయి = జాలి గల నా హృదయము
మాయోకు = నొక్కుట, పిండివేయుట లేక దరిద్రుడు
మయోనీయులు = ఇశ్రాయేలీయులను బాధపరచిన ఒక జాతివారు
మాయోను = నివాసము
మార్త = ఇల్లాలు
మారా = చేదు
మారాతు = చెట్లు లేని దేశము
మార్కు = సుత్తె
మారేషా = స్వాధీనము, ప్రధానత్వము
మారోతు = చేదు
మాషాలు = ఉపమానము
మాషు, మెషెకు= వెడలిపోయినవాడు
మాసిదోనియ= గ్రీసు దేశపు ఉత్తర ప్రాంతమందలి ఒక ప్రదేశము
మాహలతు = ఒక రాగము యొక్క పేరు
మాహోలు = నాట్యము
మ్నాసోను = వాకీల్, కుప్రీయ నివాసులైన క్రైస్తవ సహోదరులలోనొకడు

# మి

మిక్మషు = చాటుగా నుండెడిది
మిక్రి = నా ధర కొనబడినవాడు
మిక్కెతా, మిక్మెతాతు = దాగుచోటు లేక మృతుని దారిద్ర్యము
మిక్నేయాహు = యెహోవా సంపాద్యము
మిక్లోతు = పుడకలు లేక చిగురులు
మిగ్దల్ ఏదరు = మందల గోపురము
మిగ్దలేలు = దేవుని గోపురము
మిగ్దోల్గాదు = గాదు గోపురము
మిగ్దోలు = గోపురము
మిగ్రోను = కొండ అంచు
మిజ్జ = భయము
మిత్కా = మధురము, తీపి
మిత్నీయుడు = జెట్టియైనవాడు లేక మితేను గ్రామస్థుడు
మితులేనే = తగ్గింపబడినది
మిత్రేదాతు = శాసనశేషము లేక సూర్యుని దేవత ఇచ్చిన దానము
మిద్యానీయుడు = మిద్యాను వంశస్థులు
మిద్యాను = కలహము, జగడము
మిద్దీను = కొలత, విశాలత
మిన్యామీను = కుడిచేతి నుండి
మిన్నీ = ఆరారాతు కొండ సమీపమందలి ఒక ప్రదేశము
మిన్నీతు = పంచిపెట్టుట
మిప్కాదు = నియామక స్థలము కూడుకొను స్థలము
మిబ్శాము = సువాసన, సుగంధము
మిబ్సారు = ప్రాకారము
మిబ్హారు = శ్రేష్ఠుడు
మిర్మా = మోసము
మిర్యాము = తిరుగుబాటు చేయునది
మిలలై = నా వాక్కులు, వాక్చాతుర్యము గలవాడు
మిల్కా = రాణి
మిలేతు = పంచబడినది
మిల్కోము = రాజు, రాజ్యమేలుట
మిల్లో = పూడ్చబడినది
మిశ్రేపొత్మాయిము = నీటి ప్రవాహములు
మిష్మన్నా = సత్తువ, కొవ్వుపట్టినవాడు
మిషాము = వారి శుద్ధీకరణము వారు పవిత్ర పరచబడుదురు
మిషాయేలు = దేవుని వంటి వాడెవడు
మిష్మా = వినబడినది, కబురు, కీర్తి
మిష్రాయీయులు = కిర్యత్యాహారీము అను యూదా గోత్రికులలో ఒక జాతివారు
మిషెయులు = ప్రార్థన, విచారణ
మిసారు = చిన్నది, స్వల్పమైనది
మిస్పా, మిస్పే = కావలి గోపురము
మిస్రాయిము = రెట్టింపుగా బిగిసినది
మిస్పెరేతు = లేఖికుడు, లెక్క

# మీ

మీకా = యెహోవాను పోలి ఎవడున్నాడు
మీకాయా = యెహోవాను పోలినవాడెవడు
మీకాలు = దేవుని పోలిన వాడెవడు
మీఖాయేలు = దేవుని పోలిన వాడెవడు
మీయామీను = కుడిచేతి నుండి

# ము

ముప్పీము = ఆడించుట, వణుకుట
ముసియ = మూసివేయుట

# మూ

మూర = బోళము

మూషి = శోధింపబడెను, లాగబడెను

మూషీయులు= మూషీ వంశస్థులు

# మృ

మృగశీర్ష = ఒక నక్షత్ర సమూహము

# మె

మెకేరాతీయుడు = త్రవ్వువాడు

మెకోనా = పునాది, ఆధారము

మెగిద్దో, మెగిద్దోను = గుంపులు కూడు స్థలము

మెజోబాయా = ఊరు, తెలియబడని ఊరు

మెతూషెల = ఈటె గలవాడు లేక అతడు చనిపోగా అది పంపబడును

మెతెగమ్మ = తల్లి పట్టణము యొక్క కళ్లెము

మెదాను = వివేకము, విమర్శన

మెనహేము = ఆదరణకర్త

మెన్నా = ప్రభువైన యేసు వంశావళి యందలి వారిలో నొకడు

మెనే, మెనే = లెక్కించును

మెఫీబోషెతు = సిగ్గుకరము, నాశనకరమైన అవమానము

మెబున్నయి = నా కట్టడములు, కట్టబడినవి

మెమూకాను = వారి దారిద్ర్యము

మెయానోతై = నా నివాసములు

మెయోనీయులు = అరేబియా దేశమునకు నైఋతి దిక్కున నివసించిన ఒక జాతివారు

మెరాతయీమయులు = రెట్టింపైన తిరుగుబాటు

మెరాయా = తిరుగుబాటు

మెరాయోతు = తిరుగుబాటులు

మెరారి = చేదు, కష్టతరమైన జీవి

మెరారీయుడు= మెరారి వంశస్థులు

మెరీబ్బయలు = బయలు యొక్క జగడము, బయలు యొక్క తిరుగుబాటు

మెరీబా = పోరాటము, వివాదము

మెరెదు = తిరుగబాటు

మెరెను = చెమ్మ లేక యోగ్యుడు

మెరేమోతు = దిబ్బలు, ఉన్నతస్థలములు

మెరోదకు = తిరుగుబాటు

మెరోదక్బలాదను = మెరోదక్ అను దేవత కుమారుని నిచ్చెను

మెలట్యా = యెహోవా రక్షించును, విడుదల చేయును

మెలాదా = పుట్టుక

మెలితే = తేనె వంటిది

మెలీకూ = నన్ను రాజుగా నియమించి యున్నారు

మెల్కీ = నా రాజు, యెహోవా రాజు

మెల్కీషూవ = నా రాజు రక్షకుడు లేక రాజు ధనము

మెల్కీసెదెకు = నీతిరాజు

మెలెకు = రాజు

మెలెయా = నా ప్రియమిత్రుడు

మెషిల్లేమీతు = బహుమతి

మెషిల్లేమోతె = బహుమానములు లేక సమాధానపడుట

మెషుల్లాము = సమాధానపడినవాడు, స్నేహితుడు లేక జీతము

మెషుల్లెమెతు = స్నేహితురాలు లేక సమాధానపడుట

మెషెకు = క్రయము, తెలియబడని స్థలము

మెషెలెమ్యా = యెహోవా ప్రతిఫలమిచ్చును

మెషేజబెయేలు = దేవుడు విడిపించువాడు

మెషోబాబు = తిరిగి చేర్చబడుట, విడుదల చేయబడుట
మెస్సీయ = అభిషక్తుడు
మెసొపొతమియ = హెచ్చియునన్నది, ఉన్నతమైనది
మెహీదా = కీర్తికెక్కినవాడు
మెహీరు = ధర, ఖరీదు
మెహూనీము = నివాస స్థలములు
మెహూనీయులు = నివాస స్థలములు
మెహూమాను= రాజైన అహష్వేరోషు ఉపచారకులైన షండులలో నొకడు
మెహేతబేలు = దేవుడు మేలుచేయువాడు, దేవుడు ఆశీర్వదించును
మహోలతీయుడు = అబేల్మెహోలా కాపురస్థుడు

# మే

మేజాహాబు = బంగారు జలములు
మేదాదు = ప్రేమగలవాడు
మేదెబా = శాంతకరమైన జలములు
మేన్ = హెబ్రీ అక్షరములలో పదమూడవది
మెఫాతు = సౌందర్యము, ప్రకాశము
మేయర్కోను = పచ్చని నీరు
మేయా, హమ్మేయా = నూరు
మేరబు = అభివృద్ధి
మేరా = గుహ
మేరోజు = ఆశ్రయము
మేరోనోతీయుడు = మెరోనోతువాడు లేక సంతోషము
మేరోము = ఉన్నత స్థలము, ఎత్తుట
మేషా = విడుదల చేయునది, రక్షణ
మేషా = అరేబియా దేశపు అగ్నేయమూల లోని ఒక స్థలము
మేషాకు = శాంతికరమైన జలములు

# మొ

మొర్దకై = కొద్దిపాటి మనుష్యుడు లేక హింసింపబడిన వాని చేదు
మొలీదు = కన్నవాడు, పుట్టించువాడు

# మో

మోజా = బయలుదేరుట, గమనము
మోయాబీయులు = మోయాబు వంశస్థులు
మోయాబు = తండ్రి ఎవడు
మోరష్తియుడు= ప్రవక్తయైన మీకా జాతి పేరు
మోరీయా = యెహోవా చూచుకొనును
మోరెషెత్గతు = గాతు స్వాస్థ్యము
మోరే = బోధకుడు
మోలాదు = పుట్టుక
మోలెకు, మొలోకు = రాజు
మోషే = నీళ్లలో నుండి తీయబడినవాడు
మోసేరు = దాస్యము శిక్ష
మోసేరోతు = బంధకములు

# య

యంబ్రే = నురుగు వైద్యుడు
యకాను = తొందర చేయువాడు
యగర్‌శాహదూతా = సాక్ష్యపు దిబ్బ, సాక్షుల కుప్ప
యజన్యా = యెహోవా ఆలకించువాడు
యత్తీరు = శ్రేష్ఠత
యత్నీయేలు = దేవదానములిచ్చువాడు
యతేతు = మేకు, డేరామేకు
యద్దయి = నా ప్రియుడు, స్నేహితుడు
యదాయ = యెహోవా మెచ్చుకొనును లేక యెహోవా స్తోత్రము
యదీద్యా = యెహోవాకు ప్రియుడు

యద్దూవ = పరిచయుడు లేక తెలివితేటలు గలవాడు
యన్న = ప్రభువైన యేసు వంశావళిలోని వారిలో నొకడు
యన్నే = బాధపరచిన వాడు
యప్లేటు = ఆయన తప్పించుగాక
యప్లేతీయులు= యప్లేతు గ్రామస్థులు
యబ్నె = కట్టుట, కట్టించుట
యబ్నెయేలు = కట్టువాడు దేవుడే
యబ్బేజు = దు:ఖము లేక వేదన కలుగజేయువాడు
యబ్బోకు = పోయుట, పారుట
యమ్లేకు = యెహోవా ఏలువాడు, రాజు ఏర్పరచును
యరా = తేనెపట్టు లేక వెల్లడిచేయువాడు
యర్హా = పోట్లాడువాడు
యర్మూతు = ఉన్నత స్థలము
యరోబాము = జనులు విస్తరించెను లేక జనులు పోట్లాడుదురుగాక
యహకానీయులు = యహకాను వంశస్థులు
యహకాను = తెలివిగలవాడు లేక తిరుగులాడు
యహకోబా = మోసగాడు
యహజ్యా = యెహోవా బయలుపరచును
యహజీయాహు = యెహోవా బలపరచినవాడు
యహజీయేలు = దేవుడు చూచును, దేవుడు బలపరచును
యహజేర = అతడు మళ్లించునుగాక
యహతు = ఐక్యత, ఉజ్జీవము
యహదీయేలు = దేవుడు సంతోషపరచును
యహదో = ఐక్యత
యహనై = ప్రత్యుత్తర మిచ్చువాడు
యహరెష్యా = యెహోవా మంచమిచ్చువాడు
యహరేయోరెగీము = సాలివారి యడవి
యహలా = కొండ మేక, లేడి
యహలేలీయులు = జెబూలూను గోత్రికులలో ఒక కుటుంబపు వారు
యహలేలు = దేవుడు కఠినముగా బాధపరచును లేక దేవుని నిరీక్షణ
యహశావు = కర్త లేక నిర్వాహకుడు లేక యెహోవా చేయును
యహశీయేలు = దేవుడే పంచిపెట్టును, దేవుడు నిర్వహించును
యహసయేలీయులు = నఫ్తాలి గోత్రికుడైన యహసయేలు వంశస్థులు
యహసయేలు= దేవుడు చేయును లేక దేవుడు పంచి పెట్టును
యహ్మాయి = యెహోవా కాపాడును లేక పుష్టించిన వాడు

# యా

యాకీనీయులు = షిమ్యోను గోత్రికుడైన యాకీను వంశస్థులు
యాకీను = స్థాపించుట, స్థిరపరచుట
యాకీము = లేవనెత్తువాడు
యాకె = విధేయుడగుట, భక్తిగలవాడు
యాకోబు = మడిమె పట్టుకొనినవాడు, మోసపరచువాడు
యాగూరు = సత్రము, నివాసస్థలము
యాజరు = సహాయకరము లేక బలపరచబడినది
యాజీజు = విస్తరింపజేయువాడు లేక తిరుగులాడువాడు
యాదా = ఎరుగువాడు, ఆయన యెరుగును
యాదోను = ఆయన పరిపాలన చేయును లేక తీర్పు తీర్చును

యానీము = నిద్ర
యానోయహు= నఫ్తాలి గోత్ర స్థానమందలి ఒక పట్టణము
యానోహో = విశ్రాంతి
యాపెతు = సౌందర్యము లేక వ్యాపించుట
యావో = న్యాయమనుసరించుట
యాఫీయ = ప్రకాశించువాడు, ప్రకాశమైనది
యాబాలు = నది, ఏరు
యాబీను = కనుగొనువాడు, తెలివిగలవాడు
యాబేషు, యాబేష్గిలాదు = నీళ్ళు లేనిది, ఎండిపోయినది
యామీనీయులు = షిమ్యోను కుమారుడైన యామీను వంశస్థులు
యామీను = కుడిచెయ్యి
యాయరు = వనము, అడవి, తెలియబడని ఒక స్థలము
యాయీరీయుడు = యాయీరు వంశస్థులలో నొకడు
యాయీరు = వెలిగించువాడు, మేలు కొలుపువాడు
యాయీరు = వెలిగించును
యాయీరు బాషాను = అర్గోబు అను ప్రదేశము యొక్క మారుపేరు
యాయేలు = అడవి మేక
యారీబు = పోరాడువాడు
యారీము = అడవులు
యారేబు = పోట్లాడువాడు, కలహకారుడు
యారోయ = అమావాస్య లేక చంద్రుని కాంతితో ప్రకాశించువాడు
యాలాము, యగ్లాము = దాచబడిన వాడు
యాలోను = మూర్ఖుడు లేక నిలిచియుండు వాడు
యాషాబాము = జనులు తిరిగి వచ్చెదరు
యాషారు = యదార్థవంతుడు, నీతిమంతుడు
యాషారు గ్రంథము = ఒక పద్యముల పుస్తకము
యాషూబిలెహెము = రొట్టె తిరిగివచ్చును
యాషూబీయులు = ఇశ్శాఖారు కుమారుడైన యాషూబు వంశస్థులు
యాషూబు = తిరిగివచ్చువాడు
యాషేను = నిద్రించుట
యాసోను = స్వస్థపరచుట
యాహజు = త్రొక్కబడినది

# యి

యిగ్దల్యా = యెహోవా మహాగొప్పవాడు
యిజ్జీయా = యెహోవా ప్రోక్షించును లేక ఉల్లసించును
యిజ్రీ = కల్పించువాడు
యిత్నాను = ఎడతెగనిది
యిత్రో = ఆయన ఘనత, ఆయన మహోన్నత్యము
యిద్లాపు = కరిగిపోవువాడు, ఏడ్చువాడు
యిప్తా = విడిపించును, తెరచును
యిప్తాయేలు = దేవుడు తీయించును
యిబ్శాము = సుందరుడు, సువాసనగలవాడు
యిమ్నా, ఇమ్నా = దేవుడు భాగము పెట్టును లేక కుడిచేతివాడు
యిమ్నీయులు= యిమ్నా వంశస్థులు
యిర్మీయా = యెహోవా నియమించువాడు, యెహోవా స్థాపించువాడు

# యు

యుట్ట = విశాలమైనది
యుబూలు = మంచి సలహానిచ్చువాడు
యువొదియ = సువాసన, మంచి ప్రయాణము

# యూ

యూకలు = సమర్థుడు, శక్తిమంతుడు

యూదయ = యూదా ప్రదేశము, స్తోత్రము

యూదా = స్తోత్రము, సుత్తించుట

యూదుడు(రాలు)= యూద వంశస్థుడు (రాలు), ఇశ్రాయేలీయుడు (రాలు)

యూదులు = హెబ్రీయులు, యుదా వంశస్థులు

యూనీకే = సద్విజయము గల భాగ్యవతి

యూనీయ = యౌవన స్వభావము గలవాడు

యూఫ్రటీసు = ఫరాతు నది

యూబాలు = ప్రవాహము, సంచారము

యూరై = నా బోధకుడు

యూలి = రోమము గలవాడు

యూలియా = రోమా క్రైస్తవ సంఘుస్థురాండ్లలో నొకతె

యూషబెస్హెదు= దయ తిరిగిపుట్టును లేక ఉపకారమునకు ప్రత్యుపకారము చేయుట

యూషు, యెయూషు = సహాయకుడు

యూస్తు = నీతిమంతుడు, న్యాయస్థుడు

# యె

యెకమ్యా = యెహోవా సమకూర్చువాడు, యెహోవా నిలుచుండువాడు

యెకబ్జెయేలు= దేవుడు సమకూర్చును

యెకూతీయేలు = దైవభక్తి, దేవుని నమస్కరించుట

యెక్మెయాము= జనులను స్థిరపరచుట, జనులను సమకూర్చుట

యెకోన్యా = స్థిరపరచువాడు యెహోవా

యెకొల్యా = యెహోవా జయించును, యెహోవాకు జయము

యెజన్యా = యెహోవా ఆలకించును, యెహోవా నిశ్చయించును.

యెజీయేలు = దేవుడు చూచును లేక దేవుడు ప్రోక్షించువాడు

యెజెబెలు = వ్యభిచారి, పెండ్లి కాని స్త్రీ

యెజ్రెయేలీయుడు = యెజ్రెయేలు పట్టణస్థులలో నొకడు

యెజ్రెయేలు = దేవుడు విత్తును

యెత్లా = వ్రేలాడుట లేక ఎత్తయిన చోటు

యెత్నీ = నా కూలి లేక దానము

యెతూరు = ఏర్పాటు చేయువాడు

యెతెరు, ఎతెరు = శేషము, సమృద్ధి

యెదాయా = యెహోవా మెచ్చుకొనును లేక యెహోవాకు స్తోత్రము

యెదీదా = ప్రియురాలు

యెదీయవేలు= దేవుడు తెలియజేయువాడు లేక దేవునికి తెలియును

యెదూతూను= స్తోత్రము

యెదూతును = ఒక రాగము యొక్క పేరు

యెఫ్తా = తెరచువాడు, ఎదిరించువాడు

యెపున్నె = సిద్ధపరచబడినవారు, ప్రత్యేకపరచబడిన వారు

యెబూసీయుడు(లు) = యోబూను లేక ఎబూసి గ్రామస్థులు

యెబూను, యెబూసీ = కళ్లము

యెబురెక్యా = యెహోవా దీవించును

యెమీమా = పావురము, పవిత్రురాలు

యెముయేలు= దేవుడు వెలుగైయున్నాడు

యెమెక్కెసీను= కెసీసులోయ

యెయతిరయి= నా లాభము, నా అంజెలు

యెరహు = చంద్రమూర్తి

యెరామ్మెయేలు = దేవుడు కనికరము గల వాడు

యెరికో = సువాసన గల స్థలము
యెరీబై = జగడములు
యెరీమోతు = ఉన్నత స్థలము
యెరీయా = యెహోవా చూచును లేక యెహోవా భయము
యెరీయేలు = దేవుడు చూచును
యెరీయోతు = హెస్రోను కుమారుడైన కాలేబు భార్యలలో నొకతె
యెరుబ్బయలు= బయలు పోరాడును
యెరూవేలు = దేవుడు స్థాపించినది
యెరూషలేము= సమాధాన స్వాస్థ్యము
యెరూషా = స్వాస్థ్యము
యెరెదు = క్రిందికి ప్రవహించుట
యెరేమై = ఎత్తు లేక నన్ను హెచ్చించుము
యెరేమోతు = ఎత్తయినది
యెరోహాము = ఆయన కనికరించును లేక కనికరము నొందువాడు
యెపుయేలు = దేవుని ధనము
యోపూజు = ఆలోచన కర్త
యెశీమీయేలు= దేవుడు వేసెను
యెషయా = యెహోవా యొక్క రక్షణ యెహోవా రక్షకుడు
యెష్షయి = యెహోవా ఉన్నాడు
యెషానా = పురాతనమైనది
యెషారేల్యా = దేవుని దృష్టికి నీతిగలవాడు
యెషీమోను = ఎడారి స్థలము
యెషీయా = యెహోవా ఉన్నాడు లేక యెహోవా బదులిచ్చినవాడు
యెషీషై = వృద్ధుని సంబంధించినది
యెష్షీయా = యెహోవా ఉన్నాడు, యెహోవా బదులిచ్చువాడు
యెషూరూను= నీతిమంతుడు, యదార్థవంతుడు

యెషెబాబు = తండ్రి నివాసము
యెషోహాయా= యెహోవా తగ్గించిన వాడు
యెహల్లెలేలు = దేవుని స్తుతించువాడు
యెహిజ్కియా= యెహోవా బలవంతుడు
యెహీయా = యెహోవా సజీవుడు
యెహీయే(లీ)లు= దేవుడు సజీవుడు
యెహుకలు, యూకలు = యెహోవా జయశాలి యెహోవా శక్తిమంతుడు
యెహూదు = స్తోత్రము
యెహుబ్బా = దాచబడినవాడు
యెహూ = ఆయన యెహోవా
యెహూది = యూదుడు
యెహూదీతు = యూదురాలు
యెహూదీయా = యూదురాలు లేక యెహోవా స్తుతినొందుగాక
యెహూషు = సహాయుడు, సమకూర్చువాడు
యెహెజ్కేలు = దేవుడు బలపరచువాడు
యెహెద్యాహు = యెహోవా సంతోషపరచువాడు
యెహోజాదాకు = యెహోవా నీతిమంతడు
యెహోజాబాదు = యెహోవా ఇచ్చును
యెహోనాతాను= యెహోవా దాత
యెహోనాదాబు= యెహోవా ఘనుడు లేక యెహోవా దాతృత్వముగా నిచ్చువాడు
యెహోయాదా= యెహోవా యెరుగును, యెహోవా బయలుపరచును
యెహోయద్దాను = యెహోవా సంతోషపరచును
యెహోయాహాజు = యెహోవా పట్టుకొనును
యెహోయాకీను = యెహోవా స్థాపించును
యెహోయారీబు = యెహోవా వాదించును
యెహోయాషు= యెహోవా ప్రాపకుడు
యెహోరాము = యెహోవా మహోన్నతుడు
యెహోవా = నేనున్నవాడను, శాశ్వతుడైన

దేవుడు
యెహోవా నిస్సీ= యెహోవా నా ధ్వజము
యెహోవా యీరే = యెహోవా చూచుకొనును
యెహోవా సమాధానకర్త = గిద్యోను కట్టిన ఒక బలిపీఠము
యెహోషబతు= యెహోవా ప్రమాణము
యెహోషాపాతు= యెహోవా న్యాయాధిపతి
యెహోషాపాతు లోయ = యెరూషలేమునకు తూర్పువైపున నున్న ఒక లోయ
యెహోషువా = యెహోవా రక్షకుడు
యెహోషెబ = యెహోవా ప్రమాణము చేయువాడు
యెహోవానాను= యెహోవా కృపగలవాడు
యెహ్దాయి = ఆయన నియమించువాడు, ఆయన నడిపించువాడు

# యే

యేషెరు = నీతిమంతుడు, యదార్థవంతుడు
యేషువ = యెహోవా సహాయకుడే
యేషూవ = యెహోవా రక్షకుడు
యేసు = యెహోవా రక్షకుడు
యేసుక్రీస్తు = అభిషక్తుడైన రక్షకుడు
అభిషక్తుడయిన వాడు యేసు అను జగద్రక్షకుడు
యేసెరీయులు= యేసెరు వంశస్థులు
యేసెరు = నిర్మాణము

# యొ

యొక్తయేలు = దేవునికి లోబడును
యొక్తాను = తక్కువవాడు, చిన్నవాడు
యొక్షాను = వేటకాడు లేక స్థాపకుడు
యొక్దెయాము = జనుల మంట, జనుల కోపము
యొక్మెయాము= ప్రజల స్వాధీనము, జనము సమకూర్చబడును, జనము స్థాపింపబడును
యొగ్లి = చెరపట్టబడిన వాడు
యొగ్బెహ = ఎత్తయినది
యొట్బ = రమ్యమైనది
యొత్బాతా = రమ్యమైనది
యొప్పే = అందమైనది
యొర్దాను = అవరోహణము, క్రిందికి పారునది
యొష్బెకాషా = కఠినత్వమందు ఆసీనుడైనవాడు

# యో

యోకీమీయులు = యెహోవా లేపువారు
యోకెబెదు = యెహోవా మహాత్మ్యము గలవాడు
యోజాకారు = యెహోవా జ్ఞాపకముంచుకొనును
యోజాదాకు = యెహోవా నీతిమంతుడు
యోజాబాదు = యెహోవా ఇచ్చెను
యోతాము = యెహోవా పరిపూర్ణుడు
యోద్ = హెబ్రీ అక్షరములలో పదియవది
యోనతేలెమ్ రెహోకీమ్ = మౌనమైన గువ్వ, ఒక రాగము యొక్క పేరు
యోనా = పావురము, గువ్వ
యోనాతాను = యెహోవా అనుగ్రమించెను
యోనాము = యెహోవా దయచూపినవాడు
యోబాబు = గోలచేయుట లేక బూరధ్వని
యోబు = దేవుని తట్టు తిరుగువాడు
యోయాకీము = యెహోవా స్థాపించువాడు
యోయాదా = యెహోవా యెరుగును
యోయారీబు= యెహోవా వాదించును
యోరా = ఉపదేశకుడు లేక కోతకాలమందు పుట్టినవాడు
యోరాము = యెహోవా మహోన్నతుడు
యోరీము = యెహోవా హెచ్చించినవాడు
యోర్కెయాము = స్థిరత లేక జనులు వ్యాపకము
యోవాబు = యెహోవా తండ్రియైయున్నాడు

యోవాషు = యెహోవా ప్రాపకుడు, యెహోవా బలముగలవాడు
యోవాహు = యెహోవా సహోదరుడైయున్నాడు
యోవేదు = యెహోవా సాక్షియైయున్నాడు
యోవేలు = యెహోవా దేవుడు
యోశేఖు = ప్రభువైన యేసు వంశావళిలోని వారిలో నొకడు
యోషవ్యా = యెహోవా యథార్థవంతుడు; యెహోవా వర్ధిల్ల చేయువాడు
యోషా = వర్ధిల్లినవాడు లేక యథార్థత
యోషిబ్యా = యెహోవా నివసింపచేయువాడు
యోషీయా = యెహోవా బాగుచేయువాడు లేక పోషించువాడు
యోషూబు = ఇశ్శాఖారు మూడవ కుమారుడు
యోషేబెష్షెబెతు = ఆసీనుడైనవాడు
యోసిప్యా = యెహోవా కలుపును
యోసే, యోసేపు = కూడబెట్టుట, అభివృద్ధినొందుట
యోహన్న = యెహోవా దయాళుడు
యోహా = యెహోవా సజీవుడు
యోహాన్న = యెహోవా కృపగలవాడు
యోహానాను = యెహోవా కృపగలవాడు
యోహాను = యెహోవాదానము, యెహోవాకృప
యోహాహాజు = యెహోవా పట్టుకొనెను, యెహోవా సహాయము చేయును
యోహెజరు = యెహోవా సహాయకుడు
యోహేలా = ఆయన సహాయము చేయుగాక లేక ప్రయోజనకరమైనవాడు

# ర

రక్కతు = సముద్రము లేక గట్టు
రక్తపు పొలము, రక్తభూమి = ఇస్కరియోతు యూదా తన ద్రోహము వలన సంపాదించిన వెండి రూకలతో కొనబడిన కుమ్మరి వారి పొలము
రక్కోను = సన్నిధి లేక తీరము
రగూయేలు, రెయూవేలు = దేవుని స్నేహితుడు
రద్దయి = లోపరచుకొనుట, యెహోవా లోపరచును
రబ్బా = గొప్పది
రబ్సాకే = ప్రధానుల యధిపతిరి
రబ్సారీసు = ప్రధాన నపుంసకుడు
రబ్బీ = బోధకుడా
రబ్బీతు = సమూహములు, విస్తరించుట
రబ్బూనీ = నా ప్రధాన బోధకుడు
రమ్యా = యెహోవా హెచ్చయినవాడు
రయమ్యా = యెహోవా ఉరుమును, యెహోవా వణించును
రయూ = సహవాసము, స్నేహము
రయూమా = లేవనెత్తబడినవాడు లేక ముత్యం
రసికకావ్యము = ఒక కీర్తన యొక్క పేరు
రహము = జాలిగలవాడు, దయగలవాడు
రహెబోతు = విశాలత
రహోబో = విశాలత

# రా

రాకాలు = వ్యాపారము, వర్తకము
రాకెము = బుట్టాపని లేక స్నేహము
రాపా = భయంకరుడు లేక ఎత్తరియైన వాడు లేక స్వస్థపరచువాడు
రావు = భయము పుట్టించువాడు లేక స్వస్థత నొందినవాడు
రామత = ఉన్నత స్థలము
రామతయిమ్సోఫీము = కావలి వారి రెండు ఉన్నత స్థలములు
రామత్మిజ్పె = కావలి వారి ఎత్తయిన గోపురము

రామత్లెహీ = దవడ ఎముక గల కొండ
రామసేను = సూర్యపుత్రుడు
రామా = ఉన్నతస్థలము
రామాతీయుడు = రామాతు కాపురస్థుడు
రాము = ఉన్నతుడు, ఎత్తయినవాడు
రామోతు = ఉన్నత స్థలములు
రామోత్గిలాదు = గిలాదులోని రామోతు
రామా = ఉరుము
రాయమా = ఉరుము, వణకుట
రాహాబు = విశాలత లేక గర్వము
రాహేలు = గొర్రె, గొర్రెపిల్ల

# రి

రిజెయా = సంతోషము
రిత్మా = పసుపు పువ్వులు గల ఒక చెట్టు
రిన్నా = సంతోషకరమైన ఆర్భాటము
రిబ్కా = కట్టుట లేక ఉచ్చుతాడు
రిబ్లా = సారవంతమైన స్థలము
రిమ్మోను = దానిమ్మపండు లేక ఉరుమువాడు
రిమ్మోనుపారెను = దానిమ్మ పండ్ల నందు
రిస్సా = వేడెక్కిన రాయి, రాళ్లస్థలము

# రీ

రీఫతు = నలుగ గొట్టుట లేక స్వస్థపరచుట
రీబై = జగడగొండి
రీసా = పాటు లేక వాన లేక చెమ్మ

# రూ

రూతు = సంతృప్తినొందినది లేక స్నేహము లేక సౌందర్యము
రూఫు = ఎర్రనివాడు
రూబేనీయుడు = రూబేను వంశస్థులలోనొకడు
రూబేనీయులు= యాకోబు జ్యేష్ఠ కుమారుడైన రూబేను వంశస్థులు
రూబేను = ఇదిగో ఒక కుమారుడు
రూమా = హెచ్చింపు

# రె

రెగెము = స్నేహితుడు
రెగెమ్మెలెకు = రాజును రాళ్లతో చంపుట లేక రాజు స్నేహితుడు
రెజీను = ప్రభుత్వము, ప్రాముఖ్యత
రెజెపులు = రెజెపు పట్టణస్థులు
రెజోను = యువరాజు
రెఫాయా, రాపా = యెహోవా స్వస్థపరచును
రెఫాయిములు = ఎత్తరులు, రాక్షసులు
రెవహు = ధనము లేక స్వస్థత
రెఫాయీము = మృతులు లేక రాక్షసులు
రెఫాయేలు = దేవుడు స్వస్థపరచువాడు
రెఫీదీము = ప్రాపులు, మైదానములు
రెమల్యా = యెహోవా అలంకరించును
రెమెతు = ఉన్నత స్థలము
రెయేలాయా = యెహోవా వణికించును
రెవాయా = యెహోవా చూచువాడు
రెషెపు = మంట లేక తొందర
రెసెను = దుర్గము లేక కళ్లెము
రెహబాము = జనులు విస్తరింతురు, జనులను విశాలపరచువాడు
రెహబ్యా = యెహోవా విశాలపరచును; యెహోవా వృద్ధి నొందించును
రెహూకీమ్ = ఒక రాగము యొక్క పేరు
రెహూము = జాలిగలవాడు
రెహోబు = విశాలత; విశాలమైన వీధి

# రే

రేకా = దయ, ప్రీతి
రేకాబీయులు = రేకాబు వంశస్థులు
రేకాబు = రౌతుడు, సవారి చేయువాడు
రేకెము = నానావిధములైన లేక బుట్టాపని స్నేహము
రేగియు = సందు
రేబ = నాలుగవ వంతు
రేయీా = నా స్నేహితుడు
రేష్ = హెబ్రీ అక్షరములలో 20వది
రేసా = యెహోవా స్వస్థపరచినవాడు

# రొ

రొంఫా = జీవము లేనిది, క్షీణించినది
రొదు, రొదె = గులాబి పువ్వు

# రో

రోగా = అల్లరి, తొందర
రోగెలీము = చాకలివారి రేవు
రోమమ్తీయెజరు = గొప్ప చేసితివి, హెచ్చించితివి
రోమా = బలము
రోమా భాష = రోమీయులు మాట్లాడిన భాష
రోమీయుడు (లు) = రోమా రాజ్య ప్రజలు
రోషు = ప్రధాని, అధిపతి

# ల

లక్కూము = అభ్యంతరము
లద్దా = క్రమము
లద్దాను = చక్కగా అమర్చబడినది
లప్పిదోతు = దివిటీలు, దీపములు
లయిషు = సింహము
లవొదికయ = ప్రజాధిక్కత ఫుగ్రియ ప్రదేశమందలి ఒక ముఖ్యమైన పట్టణము
లస్సారోను = షారోను మైదానము
లసైయ = క్రేతు ద్వీపమందలి ఒక పట్టణము
లహదు = బాధపరచబడినవాడు లేక ఆర్భాటము
లహ్మాను = వారి ఆహారము లేక కాంతి గల స్థలము
లహ్మి = నా రొట్టె, బేత్లెహేము వాడు

# లా

లాకీషు = నరుని నడత లేక పట్టుకొనుట, కష్టతరము
లాజరు = దేవ సహాయము
లాబాను = తెల్లనివాడు
లామా = ఎందుకు (హెబ్రీ పదము)
లామెద్ = హెబ్రీ అక్షరములలో పన్నెండువది
లాయీాషు = సింహము
లాయేలు = దేవునికి ప్రతిష్ఠితము
లాషా = సందు లేక గ్రుడ్డితనము కలిగించేది

# లి

లికీ = నా బోధ, జ్ఞానవంతుడు
లిను = సన్ననారు
లిబ్నా = తెలుపు
లిబియ = బాధపరచబడినది
లిబ్నీ = తెల్లనిది; శుద్ధిగలవాడు
లిబ్నీయులు = లిబ్నీ వంశస్థులు
లిబెర్తీనులు = స్వతంత్రులు

## లు

లుకయొనియ= తోడేళ్లు గల ప్రదేశము
లుకియ = లుకుస్ అను వాని స్థలము
లుద్ద = ప్రసవవేదన
లుస్త్ర = లుకయొనియ రాష్ట్రమందలి ఒక పట్టణము
లుసానియ = దు:ఖోపశమనము

## లూ

లూకా = వెలుగిచ్చువాడు
లూకియ = వెలుగు, కాంతి
లూజు = బాదమిచెట్టు లేక వ్యతిరిక్తము
లూదియ, లూదు = దివిటీ
లూదీయులు = దివిటీలు
లూబీయులు = ఉత్తరపు ఆఫ్రికాఖండ నివాసులైన ఒక జాతివారు
లూసియ = విడుదల చేయువాడు
లూహీతు = బల్లవంటిది, చెక్కలతో చేయబడినది

## లె

లెతూషీయులు= హింసింపబడినవాడు
లెబ్బయి = గంగాళము లేక హృదయము
లెబానా = తెలుపు లేక చంద్రుడు
లెబానోను = తెలుపు
లెబాయోతు = ఆడసింహములు
లెబోనా = సాంబ్రాణి
లెమెకు = అవరోహణుడగుట లేక బలము గలవాడు
లెయుమీయులు = జనములు
లెషెము = దుర్గము
లెహాబీయులు= మంటలు, ఎర్రరంగు

## లే

లేకా = సొమ్ము లేక కూడబెట్టబడినది
లేయా = అడవి ఆవు లేక అలసట
లేవి, లేవీ = హత్తుకొని యుండువాడు
లేవీయుడు = యాకోబు కుమారుడైన లేవి వంశస్థులలో నొకడు
లేవీయులు = యాకోబు కుమారులైన లేవీ వంశస్థులు
లేహీ = దవడ

## లో

లోఅమ్మీ = నాజనులు కానివారు
లోతాను = పై కప్పు
లోతు = దాచబడినవాడు, చుట్టబడినది
లోదు = ప్రసవ వేదన
లోదెబారు = మేత లేని స్థలము
లోయి = తిమోతి యొక్క అవ్వ
లోరూహామా = జాలి పొందినది

## వ

వన్యా = అన్య స్త్రీలను పెండ్లి చేసికొనిన వారిలో నొకడు
వష్తి = ఎందుకు క్షీణించిపోవుచున్నావు
వష్నీ = రెండవ వాడు

## వా

వాపెసీ = ఎందుకు మాయమైపోతివి లేక ధనవంతుడు
వావ్ = హెబ్రీ అక్షరములలో అరవది
వాహేబు = వచ్చియిమ్ము

# వీ

వీణనాదనహిత గీతము = వాద్యములలో పాడదగిన కీర్తన

# వై

వైజాతా = వారిని ప్రోక్షించెను

# శ

శమ్లా = వస్త్రమును కట్టుకొనుట
శర్సెకీము = నపుంసకుల అధిపతి
శల్మా = స్థిరత లేక వస్త్రములు
శల్మాను = వస్త్రములు

# శా

శాకారు = జీతము, సరకులు
శారాయి = నా యువరాణి
శారా = యువరాణి, రాజకుమారి
శారాపీయులు = మండుచున్నవారు, ప్రకాశించుచున్నవారు
శారీదు = ఆశ్రయము, తప్పించుకొనువాడు

# శి

శిత్నా = కక్షలు, ద్వేషము

# శూ

శూకోతీయులు = లేఖికుల వంశపు వారు

# శె

శెనీరు = కవచము లేక శిఖరము
శెబాటు = యూదుల సంవత్సర మందలి పదునకొండవ మాసము
శెయిరా = మేక
శెయొరీము = యవల ధాన్యము లేక గడ్డములు పెంచుకొనినవారు
శెరహు = సమృద్ధి, విశాలత
శెరయా = యెహోవా మానక పనిచేయువాడు, యెహోవా యువరాజు
శెరత్షహరు = తెల్లవారుజామున కలుగు కాంతి

# శే

శేయీరు = రోమముగలది, చెట్లు గల ప్రాంతం

# శో

శోకో = కంచె, కొమ్మ
శోబాలు = ప్రవహించుట
శోరేకు = శ్రేష్ఠమైన ద్రాక్షల లోయ

# ష

షంషెరై = వీరుడు, శూరుడు
షద్రకు = లేతస్తనములు లేక చంద్రదేవతా నియమము
షపో = నునుపు
షబ్బెతై = నా విశ్రాంతి దినములు, విశ్రాంతి దినమున పుట్టినవాడు
షమ్గరు = క్రుంగినవాడు, పారిపోయినవాడు
షమ్మయి = కీర్తికెక్కినవాడు
షమ్మా = నాశనము, పాడు
షమ్మూయ, షిమ్యా, షెమయా = ఆలకించువాడు, వినబడినది
షమ్హూతు = హెచ్చింపు, ప్రసిద్ధి
షమెరు = కాపాడువాడు
షమ్మోతు = నాశనము లేక కీర్తి
షయపు = ఎగిరినవాడు లేక సాంగత్యము
షయలీము = నక్కలు

షయల్బీను, షయల్బీము = నక్కలు
షయల్బోనీయుడు = షయల్బోను కాపురస్థుడు
షయష్గజు = విడటీయబడినవాని సహాయుడు
షరాయిము = రెండు సందులు, రెండు గుమ్మములు
షరెజెరు = రాజును కాయువాడు, ధణము చూచినవాడు
షల్మనేసరు = షల్మాను దేవత ముఖ్యమైనది
షల్మయి = నా వస్త్రములు లేక నా సమాధాన బలులు
షల్మాను = వారి సమాధానబలులు
షల్లూను = పాడగుట
షల్లూము = ప్రతీకారము చేయు
షల్లెకెతు = వెళ్ల గొట్టుట, తొలగించుట
షన్నా = లోయవట్టిదే లేక ప్రభావము
షహచీమా = ఉన్నత స్థలములు
షహరయీము= తెల్లబారుట లేక రెండు సూర్యోదయములు

# షా

షాక్యా = యెహోవా యాగమనము, యెహోవా కీర్తి
షాగే = మార్గము తప్పిపోవుట
షాపాతు = న్యాయాధిపతి, తీర్పరి
షాపాము = చురుకుదనము గల పడుచువాడు
షాపీరు = సొగసైనది
షాపెరు = సొగసుదనము
షాఫాను = పొట్టికుందేలు లేక యుక్తిపరుడు
షామా = ఆలకించువాడు
షామీరు = కావలియుండుట, కాపాడుట
షామ్మై = తెల్లబారినది
షారాయి = నా స్వతంత్రత
షారారు = బలవంతుడు
షారూహెను = కృపా నివాసము
షారోనీయుడు = షారోను దేశస్థుడు
షారోను = మైదానము
షాలిషా = మూడంతలు
షాలేము = సమాధానము లేక పూర్ణత
షావూలీయులు = షిమ్యోను గోత్రికుడైన షావూలు వంశస్థులు
షావూలు = అడగబడినవాడు
షావే = లోయ
షావే కిర్యతాయిము = రెండు పట్టణముల యొక్క లోయ
షాషకు = మీదపడువాడు లేక పరుగులిడువాడు

# షి

షిక్రోను = త్రాగుబోతు తనము
షిట్రయి = యెహోవా తీర్మానము చేసికొనును లేక నా ఉద్యోగస్థులు
షిత్తీము = తుమ్మచెట్లు
షినాబు = తండ్రిపిల్ల
షిప్తాను = న్యాయ విమర్శకు సంబంధమైనది లేక తీర్పరి
షిపి = విస్తారమైనది
షిప్మోతు = పెదవులు
షిఫ్రా = సౌందర్యము
షిబ్మా = రూబేను గోత్రస్థానమందలి ఒక పట్టణము
షిబ్బోలెతు = నది
షిమ్షయి = ఎండగలది లేక తేజస్సు లేక సూర్యుడు

షిమాతు = సమాచారము, వదంతి
షిమ్యా = సమాచారము, కీర్తి, వదంతి
షిమ్యాతీయులు = యుబ్బేజులో కాపురముండిన లేఖికుల వంశపువారిలో నొక జాతివారు
షిమ్రాతు = కాపుదల, కావలియుండుట
షిమీ = ప్రఖ్యాతిగలవాడు లేక యెహోవా కీర్తి
షిమీయులు = గెర్షోను కుమారుడైన షిమీ వంశస్థులు
షిమ్రీ = మెలుకువగా నుండుట, కావలివాడు
షిమ్రీతు = కావలియుండుట
షిమ్యోనీయులు = షిమ్యోను గోత్రికులు
షిమ్యోను = ఆలకించువాడు
షిమ్రోనీయులు = ఇశ్శాఖారు కుమారుడైన షిమ్రోను వంశస్థులు
షిమ్రోను = కావలివాడు
షిమ్రోన్మెరోను = గలిలయ ప్రదేశమందలి ఒకపట్టణం
షిర్యోను = కవచము
షిల్షా = త్రిత్వము, మూడవవాడు
షిల్హిము = ఈటెలు, ఊటలు
షిల్హీ = ఆయుధములు గలవాడు, ఈటె గలవాడు
షిల్లేమీయులు= షిల్లేము వంశస్థులు
షిల్లేము = ప్రతిఫలము
షిలోని = సమాధానకర్త లేక షిలోహునివాసి
షిలోనీయుడు= షిలోహు నివాసి
షిలోనీయులు= షిలోహు గ్రామస్థులు
షిలోహు = సమాధానకర్త, విశ్రాంతి, నెమ్మది, శాంతి

# షీ

షీజా = తీవ్రమైన మక్కువ లేక శోభ
షీన్ = హెబ్రీ అక్షరములలో నిరువది యొకటవది
షీనారు = బబులోను దేశమంతయు
షీమోను = ఆలకించువాడు, వెలచెప్పవాడు
షీషకు = సన్ననార మీద ఆత్యాశగలవాడు
షీషా = తెలుపు, ప్రసిద్ధి, ఘనత
షీహూర్లిబ్నాతు= నల్ల ప్రవాహము
షీహోరు = నల్లనిది

# షు

షుప్పీము = సర్పము లేక దిగంబరములు

# షూ

షూతలహీయులు = ఎఫ్రాయము వంశస్థుడైన షూతలహు సంతతివారు
షూతలహు = క్రొత్తగా నియమింపబడినవాడు
షూనీ = నా విశ్రాంతి
షూనీయులు = షూనీ వంశస్థులు
షూనేమీయురాలు = షూనెము కాపురస్థురాలు
షూనేము = రెండు విశ్రాంతి స్థలములు
షూపామీయులు = షూపాము వంశస్థులు
షూపాము = సర్పము లేక వస్త్రహీనత
షూబాయేలు = దేవుని ద్వితీయాగమనము
షూయా = ధనము, వర్ధిల్లుట
షూయాలు = నక్క
షూరు = గోడ
షూలమ్మీతీ = షూలెము కాపురస్థురాలు
షూవహు, షూయ = పల్లము లేక చింత
షూషన్కాయులు = షూషన్ పట్టణస్థులు

షూషను = లిల్లిపుష్పము
షూషనేదూతు= సాక్ష్యము కొరకైన తామర పుష్పము
షూషామీయులు = షూషాము వంశస్థులు
షూషాము = దాను కుమారులలో నొకడు
షూహీయుడు= కెతూరా కుమారుడైన షూవహు వంశస్థులలోనొకడు

# షె

షెకన్యా = యెహోవా నివాసస్థలము
షెకెమీయులు = గిలాదు కుమారుడైన షెకెము వంశస్థులు
షెకెము = భుజము
షెతర్బోజ్నయి = నక్షత్ర ప్రభావము లేక తిరస్కరించిన వారిని పరీక్షించువాడు
షెతారు = నక్షత్రము లేక పరీక్షించువాడు
షెదేయూరు = సర్వశక్తుడు ప్రకాశించును, కాంతి గల రొమ్ము
షెనజ్జరు = చంద్ర దేవతా, రక్షించుము
షెపాము = ఇశ్రాయేలీయుల సరిహద్దుల యందలి ఒక స్థలము
షెఫూపా = ఒక సర్పము
షెపో = అతని దిగంబరత్వము లేక నునుపు
షెఫట్య, షెఫటయా = యెహోవా తీర్పు తీర్చువాడు
షెబ = ఒట్టు, నిబంధన, ప్రమాణము
షెబన్యా = యెహోవా తిరిగి రప్పించెను యెహోవా బలపరచెను
షెబాము = చలి
షెబాయూయులు = అబ్రాహాము మనుమడైన షేబ సంతతివారు
షేబారీము = ముక్కలు లేక సందులు
షెబ్నా = సాత్వికము, యౌవనము
షెబూయేలు = దేవుడు పట్టినవాడు
షెబెరు = సందు, విరుగగొట్టుట
షెమ = కీర్తి
హెమయా = యెహోవా ఆలకించెను
షెమర్యా = యెహోవా కాపాడెను
షెమాయా = కీర్తి లేక ఆలకించువాడు
షెమీదా = తెలివి వలన కలుగు కీర్తి
షెమీదాయీయులు = షెమీదా వంశస్థులు
షెమీరామోతు = ఎత్తయిన నామము
షెమూయేలు = దేవుని నామము
షెమెదు = కావలియుండుట
షెమెరు = ద్రాక్షరసపు మడ్డి
షెమేబెరు = వీరుని కీర్తి, ఎరుగని వాని కీర్తి
షెయర్యా = యెహోవా ఘనపరచును
షెయార్యాషూబు = శేషభాగము తిరిగివచ్చును
షెయాలు = విన్నపము చేయుట
షెయెరా = బంధువురాలు
షెరెజెరు = ధనము చూచినవాడు
షరెషు = ఒక వేరు లేక ఐక్యత
షెలవు = సాగదీయుట లేక ఉత్పత్తి
షెలా = శాంతి లేక మనవి
షెలుమీయేలు = దేవునితో సమాధానము కలుగుట
షెలెమ్యా = యెహోవా ప్రతిఫలమిచ్చును లేక యెహోవా సమాధానార్థబలి
షెలెషు = మూడంతలు
షెలోమి = నెమ్మదిగలవాడు, చిత్తశాంతి గలవాడు
షెలోమీతు = సమాధానము, శాంతి
షెలోమోతు = సమాధానము, శాంతి
షెవా = వ్యర్థమైనది లేక డంబము
షెహర్యా = యెహోవా అరుణోదయము వలె వచ్చును లేక ఉదయమున యెహోవా వెదుకును

# షే

షేతు = నియమింపబడినవాడు లేక ప్రతిఫలము
షేను = పల్లు, పల్లువంటి బండ
షేబ = ఒట్టు, ప్రమాణము
షేము = పేరు, నామము
షేరేబ్యా = యెహోవా వణకు పుట్టించును
షేలహు = చిగురు లేక ప్రార్థన
షేలాహీయులు = షేలా వంశస్థులు
షేషకు = సన్ననారబట్ట
షేషయి = తెల్లనివి లేక నా సన్ననార బట్టలు
షేష్బజ్జరు = శ్రమలయందలి సన్ననార వస్త్రము
షేషాను = వారి సన్ననార బట్టలు

# షో

షోపకు, షోబకు = దిమ్మరించువాడు, కుమ్మరించువాడు
షోపాను = దిగంబరత్వము
షోబయి = చెరపట్టినవాడు
షోబాబు = వెనుకతీయుట లేక తప్పింపబడుట
షోబీ = చెరపట్టినవాడు
షోబేకు = బైరాగి లేక విడిచిపోవుట
షోమేరు = కావలివాడు
షోమ్రోనీయులు = సమరయులు
షోమ్రోను = కావలియుండుట
షోషనీయులు= తామరపుష్పములు,మరియొకరాగం
షోషన్నీమ్ ఏడూత్ = సాక్ష్యము నిమిత్తమైన తామర పుష్పములు, మరియొకరాగం
షోహము = ఆకుపచ్చరంగు గల ఒక రత్నము

# స

సద్దూకయ్యులు = నీతిమంతులు, పునరుత్థానమును, దూతలను, ఆత్మలు లేరని బోధించునొక శాఖ వారు
సన్బల్లటు = రహస్యమైన ముల్లు
సన్సన్నా = ముళ్లు
సన్హేరీబు = పాడుచేయబడిన ముండ్లపొద
సప్తర్షి నక్షత్రములు = ఆకాశమందలి ఒక ముఖ్యమైన నక్షత్ర సముదాయము
సపారా = జనసంఖ్య
సప్పీరా = నీలకాంతము లేక సొగసుదనము
సపు, సిప్పయి = పళ్లెము, గంగాళము
సబక్తానీ = నన్ను విడనాడితివా
సబ్తకా = ఆసనము చుట్టుకొనినవాడు
సబ్తా = గదిని చుట్టుకొనిన వారు
సమరయ = షోమ్రోను
సమరయుడు= సమరయ దేశస్థుడు
సమరయులు = ఇశ్రాయేలీయుల అన్యులతో వియ్యమందుట వలన పుట్టిన మిశ్రిత జనులు
సమ్గర్నెబో = నెబో దేవత యొక్క పూజారి
సమూయేలు = దేవునికి మ్రొక్కుకొని అడుగబడిన వాడు
సమొత్రాకే = ఒక చిన్న ద్వీపముప
సమొను = ఎఫెసు పట్టణ సమీపమందలి ఒక ద్వీపము
సమ్సోను = ఎండగలవాడు, సూర్యుని పోలినవాడు, ప్రకాశించువాడు
సరేరాతు = ఇరుకు
సర్గోను = పెంకుతనము గలవాడు లేక స్థిరపరచుబడినవాడు
సలమీ = కుప్ర ద్వీపమందలి ఒక ముఖ్యమైన పట్టణము

సల్లయి, సల్లూ= ఎత్తబడినవాడు లేక తృణీకరించువాడు
సల్కా = గాదు గోత్రస్థానమందలి ఒకపట్టణం
సల్మానా = పోలిక
సలీము = సంపూర్ణత
సల్మున్నా = నీడలేనిది లేక కాపుదలలేనివాడు
సల్లు = ఎత్తబడినవాడు, లేవదీసి యున్నవాడు
సలోమే = సమాధానము
సల్మోను = నీడగలది లేక ప్రదేశమందలి ఒక కొండ
సల్మోనే = క్రేతు ద్వీపమందలి ఒక అగ్రము

# సా

స్టాకు = వెన్ను, కంకు
సాతాను = అపవాది, విరోధి, నేరము మోపువాడు, దేవునికి విరోధులైన దురాత్మలలో ప్రధానుడు
సాదె = హెబ్రీ అక్షరములలో
పదునెమిదవది
సాదోకు = నీతిమంతుడు
సాపోను = ఉత్తరపు దిక్కు
సామెహ్ = హెబ్రీ అక్షరములలో పదునైదవది
సార్థీస్ = ఎర్రనిది
సారెతాను = వారి దు:ఖము
సారెపతు = కంసాలి అగ్ని గల స్థలము
సాలూ = దౌర్భాగ్యుడు లేక తూయబడినవాడు
స్వాతి = పదిహనవ నక్షత్రము

# సి

సిక్లగు = వంగుట
సిత్రీ = నా ఆశ్రయము
సిద్కియా = యెహోవా నీతి
సిద్దీము = ప్రక్కలు, చాళ్లు
సినీయులు = కనానీయులలో ఒక జాతి వారు
సిప్పయి = నా గడపలు లేక నా పళ్లెములు
సిప్పోరా = పిచ్చుక, పిట్ట
సిప్యోను = కావలియుండుట లేక సర్పము
సిబ్రయీము = నిరీక్షనణ
సిబ్మా = రూబేను గోత్రస్థానమందలి ఒక పట్టణం
సిబ్బెకై = నా పొదలు లేక చిక్కుపడుట
సిబ్యోను = సివంగి లేక బందిపోటు దొంగ
సిమియ = యెహోవా చేత వినబడినవాడు
సిరా = దారి నుండి తప్పకొనుట
సిరి = లక్ష్మిదేవతచ ధనము
సిరియ = ఉన్నతమైనది
సిరియనులు = సిరియ దేశస్థులు
సిల్లా = నీడ, చాటు, చువ్వ, బుట్ట, తూనిక
సిల్వాను = అడవి ప్రదేశము గలవాడు
సిలోయము = ఈటె లేక పంపబడినవాడు
సిస్మాయీ = వాన కోవెల లేక యెహోవా ప్రసిద్ది గలవాడు

# సీ

సీదోనీయులు= సీదోను పట్టణస్థులు
సీదోను = వేటాడుట లేక చేపలు పట్టుట
సీదోను = వేటాడు స్థలము లేక చేపలు పట్టు స్థలము
సీనాయి = చంద్ర దేవతకు సంబంధించినది
సీనీయులు = కనానీయులలో ఒక జాతి వారు
సీను = ముల్లు లేక బురద
సీబా = నియమింపబడినవాడు
సీమోను = ఆలకించుట
సీయహా = సమాజము, సభ
సీయోను = ఎత్తయిన స్థలము
సీయోరు = చిన్నది

సీల = అడవి ప్రదేశస్థుడు
సీవాను = యూదుల సంవత్సరమందలి ఏడవ నెల
సీసెరా = ధ్యానము
సీహోను = కుంచె లేక తుడుచుట

# సు

సుంటుకే = సౌభాగ్యవతి
సుక్కీయులు = గుడిసెలలో నివసించువారు
సుక్కోతు = పర్ణశాలలు, పాకలు
సుక్కోత్బెనోతు = కుమార్తె పర్ణశాలలు
సుఖారు = సమరయ దేశ పట్టణములలో నొకటి
సున్నతిగిరి = యెహోషువా ఇశ్రాయేలీయుడైన పురుషులకు సున్నతి చేయించిన స్థలము
సుమయోను = ఆలకించుట
సురోఫెనికయ= సిరియ దేశమందలి ఒక ప్రాంతం
స్మూర్న = బోళము

# సూ

సూపు = తేనెపట్టు
సూయ = చెత్త లేక ధనము
సూయారు = చిన్నతనము లేక తగ్గింపు
సూర్తిన్ = ఇసుక దిబ్బ
సూరీయేలు = దేవుడే నా బండ
సూరీషదాయి= సర్వశక్తుడు నా బండ
సూరు = బండ
సూరు = ప్రదేశము
సూసన్న = లిల్లి పుష్పము
సూసీ = నా గుర్రము, గుర్రపు రౌతు

# సె

సెకాకా = కంచె
సెకుందు = రెండవవాడు
సెగూబు = హెచ్చింపబడినవాడు, ఎత్తబడినవాడు
సెతూరు = మరుగుచేయబడినవాడు
సెదాదు = వాలుచోటు
సెనాను = వారి మందలు
సెనాయా = ముండ్లపొద, ముళ్లకంప
సెనూయా = ముండ్ల గలది లేక పగ
సెనే = ముల్లు
సెవర్వయీము= రెట్టింపు
సెవర్వీయులు= సెవర్వయీము కాపురస్థులు
సెపో = కావలికాయుము
సెపోనీయులు= సెపోను వంశస్థులు
సెపోను = కాచుకొనువాడు, కావలివాడు
సెఫారాదు = స్పెయిన్ దేశము
సెబా = ఒట్టు, ప్రమాణము
సెబా = త్రాగుము
సెబాయీయులు = కూషు కుమారుడైన సెబా వంశస్థులు
సెమక్యా = యెహోవా పోషించును
సెమరాయిము= రెండుమారులు కోయుట
సెమారీయులు= కనాను దేశమందు కాపురముండిన ఒక పురాతన జాతివారు
సెరాపులు = మండుచున్నవారు
సెర్గిపౌలు = భూమిలో పుట్టినవాడు
సెరూగు = చిగురు లేక పెనవేసికొనియుండుట
సెరూయా = చీలినది లేక గుగ్గిలము
సెరెదీయులు = సెరెదు వంశస్థులు
సెరెదు = భయము లేక విడుదల
సెరోరు = ఒక కట్ట, ఒక మూట
సెల = బండ
సెలహమ్మెలెకోతు = విభాగింపబడిన బండ లేక భయ విముక్తి శిల

సెల్లహు = ఎండలోని నీడ
సెలా = ఆగి ధ్యానించుకొనుము
సెలూకయ = తెల్లకాంతి
సెలెదు = హెచ్చింపు లేక వెనుకతీయుట
సెలోపెహాదు = భయము వలని ఛాయ
సెవేనే = ప్రదేశము
స్కెవ = ఆలోచనలు తెలిసికొనువాడు
స్తెఫను = కిరీటము
స్పెయిను = యూరోపు ఖండమందు నైఋతి దిక్కున 700మైళ్ల పొడుగును, 500మైళ్ళ వెడల్పు ను గల విశాలమైన దేశము

# సే

సేఖూ = ఎత్తయిన స్థలము, కావలి స్థలము
సేలా = ప్రక్క

# సొ

సొటయి = తప్పిపోయిన నేను, తిరిగి పోయినవాడు
సొదొమ = సంకెళ్ళచేత బంధింపబడినది
సొరాతీయులు = సొరా గ్రామస్థులు
సొలొమోను = సమాధానకర్త

# సో

సో = మురుగుచేయబడినవాడు
సోపత్రు = రక్షించు తండ్రి లేక కులీనుడు
సోపెరెతు = లేఖికుడు
సోబా = మకాము
సోయను = వెడలిపోవుట లేక తీసివేయుట
సోయరు = చిన్నది, తగ్గింపు
సోరీ = నెళవైనవాడు, నా స్నేహితుడు
సోసిపత్రు = రక్షకుడైన తండ్రి లేక తండ్రి రక్షించును
సోస్తెనేసు = బలవంతుడైన రక్షకుడు లేక మంచి బలశాలి
సోహరు = తెలుపు లేక ప్రకాశమైనది లేక ఖ్యాతి
స్తోయికులు = గ్రీకు తత్వశాస్త్రులలోని ఒక తెగవారు

# సౌ

సౌలు = దేవుని వలన అడగబడినవాడు

# హ

హకల్యా = యెహోవా కొరకుఎదురుచూచుట లేక యెహోవా అగోచరుడు
హక్కాటాను = అందరిలో చిన్నవాడు
హకీలా = చీకటిగలది
హకూపా = వంగిపోయెను లేక మాస శాసనము
హక్కోజు = చురుకువాడు లేక ముల్లు
హక్మోని = జ్ఞానవంతుడు
హగ్గయి = నా ఉత్సవము, నా పండుగలు
హగాబు = మిడత
హగ్గీ = పండుగ, నా పండుగ
హగ్గీతు = పండుగ నాచరించుట
హగ్గీయా = యెహోవా పండుగ
హగ్గీయులు = హగ్గీ వంశస్థులు
హగ్రీయులు = యొర్దాను నది పడమట కాపురముండిన ఒక జాతి వారు
హగ్రీయుడు = దేశదిమ్మరి, సంచరించువాడు
హజర్షవలు = నక్కల ఊరు
హజర్సూసా = ఆడ గుఱ్ఱముల ఊరు
హజాయా = యెహోవా చూచినవాడు
హజాయేలు = దేవుడు చూచినవాడు
హజీయేలు = దేవుని దర్శనము

| | | | |
|---|---|---|---|
| హజ్జెలెల్పోని | = నా తట్లు తిరుగువాడు, ఆశ్రయమిచ్చుగాక | హనోకీయులు | = రూబేను జ్యేష్ఠ కుమారుడైన హనోకు వంశస్థులు |
| హజేరోతు | = దండు పేటలు | హనోకు | = ప్రతిష్ఠితుడు లేక ఉపదేశకుడు |
| హజో | = అతనికి కలిగిన దర్శనము లేక దీర్ఘదర్శకుడు | హనోకు | = ఉపదేశము |
| | | హపరాయిము | = రెండు గోతులు |
| హటీపా | = పట్టుబడువాడు | హప్పిస్సేసు | = చెదరగొట్టబడుట |
| హట్టీలు | = అదురుచున్నవాడు, సందేహపడువాడు | హబక్కూకు | = ప్రేమతో కౌగిలించుకొనుట |
| | | హబజ్జిన్యా | = యెహోవా ముల్ల మరుగుచేయుట |
| హట్టూషు | = సభగా సమకూర్చబడినవారు లేక ప్రతివాది | హబాయ్యా | = యెహోవా దాచిపెట్టుట |
| | | హమ్మతు | = వేడిజలములూరెడి స్థలము |
| హతతు | = భీతి లేక విభ్రాంతి నొందినవాడు | హమాతీయులు | = హమాతు పట్టణస్థులు లేక కోట నివాసులు |
| హతాకు | = ఎందుకు కొట్టుదువు | | |
| హదద్రిమ్మోను | = రెండు దేవతల పేరులు | హమాతు | = కోట లేక వేడినీళ్ల ఊట |
| హదదు | = నలుగగొట్టుట లేక వాడిగలవాడు | హమాతుసోబా | = హమాతు పూర్ణమైన పేరు |
| హదదెజరు | = హదదు సహాయకుడు | హమూటలు | = మంచును పోలినది |
| హదరు | = ఘనత లేక ఆదరించునది లేక శక్తిమంతుడు | హమ్మూయేలు | = దేవుని వేడిమి నొందినవాడు |
| | | హమ్మెదాతా | = హోమ్మిచ్చిన దానము లేక చంద్రపుత్రుడు |
| హాదెజరు | = సహాయకుని గౌరవము | | |
| హదస్సా | = గొంజిచెట్టు | హమ్మేయా గోపురము | = యెరూషలేము పట్టణమందలి ఒక గోపురము |
| హదాషా | = నూతనపరచుట | | |
| హద్రాకు | = అంత:పురము | హమోనా | = సమూహము |
| హద్లాయి | = బలహీనుడు, అశ్రద్ధగలవాడు | హమోన్గోగు | = గోగు సమూహము |
| హదీదు | = కొన లేక పదునుపట్టుట | హమోరు | = పెద్దగాడిద, మగ గాడిద |
| హదీదు | = పదునుగా వున్నది | హమ్మోత్దోరు | = నఫ్తాలి గోత్ర స్వాస్థ్యములో ఒక ఆశ్రయ పట్టణముగా నియమింపబడిన ఒక స్థలం |
| హదోరము | = వారి ఘనత లేక ఉన్నతుడైన ప్రియుడు | | |
| | | హమ్మోను | = వేడిజలముల గల చోటు |
| హనన్యా | = యహోవా కృపగలవాడు | హమ్మోలెకెతు | = రాణి |
| హనన్యేలు | = బహనన్యేలు కట్టిన ఒక గోపురము | హరయీము | = సిరియ దేశమందలి ఒక పట్టణం |
| హనమేలు | = దేవుని జాలి, దేవుని కృపస్థలము | హర్హయా | = యెహోవా అగ్ని అంటించినవాడు లేక యెహోవా కాపాడువాడు |
| హనానీ | = కృపగలవాడు | | |
| హన్నా | = దయగలది, కృప | హర్హషు | = శోభిల్లినవాడు లేక మండినవాడు |
| హన్నాతోను | = దయతో చూడబడినది | హరాదా | = భయము |
| హన్నీయేలు | = దేవుని కృప, దేవుని అనుగ్రహము | హరారీయుడు | = కొండ నివాసి, కొండ దేశసుధడు |

హర్షా = కల్పితుడు, చిత్రకారుడు

హరీపీయుడు= హరీపు దేశస్థుడు

హరీపు = తొలకరి వర్షములు

హరూమపు = యెరూషలేము గోడ బాగుచేసిన వారిలో ఒకని తండ్రి

హర్హూరు = ఖ్యాతి లేక జ్వరము

హర్నెపెరు = ఆషేరు వంశస్థులలో నొకడు

హరోదీయుడు = హరోదు గ్రామస్థుడు

హరోదు = భయము

హరోషెతు = చెక్కుపని లేక అడవి గలిలయలోని ఒక ప్రదేశము

హర్హోనా = గాడిదలను తోలువాడు

హాలి = హారము, భూషణము

హల్హూలు = సందులతో నిండినది

హల్లోహేషు = మంత్రగాడు లేక గుసగుసలాడువాడు

హవ్వ = జీవమిచ్చునది, జీవము, మొదటిస్త్రీ

హవ్రాను = పల్లపు ప్రాంతము

హవీలా = వేదన లేక వలయము లేక ఇసుకభూమి

హశూపా = దిగంబరుడు, బయలుపరచబడినది

హషబ్నా = కల్పనాశక్తి లేక యెహోవా మిత్రుడు

హషబ్నెయా = యెహోవా సంకల్పము లేక యెహోవా మిత్రుడు

హషబ్యా = యెహోవా నియమించెను

హష్బద్దానా = విచారించుట యందు నిదానము గలవాడు

హషుబా = ఘనత నొందువాడు లేక సాంగత్యము

హష్షూబు =విచారించువాడు

హష్మోనా = ఫలవంతమైన స్థలము

హసద్యా = యెహోవా కనికరముగలవాడు

హసరద్దారు = అద్దారు ఊరు

హసర్గద్దా = అదృష్టమైనది

హసర్మావెతు = మరణావరణము

హససర్షువలు= నక్కల ఊరు

హసరేనాను = ఊటలు గల ఊరు

హససోన్ తామారు = ఈతచెట్లును శుద్ధిచేయుట

హస్సెనా = ముండ్లపొదలు

# హా

హాగరు = సంచరించుట, పారిపోవుట

హాగాబు = మిడుత లేక వంగినవాడు

హాగ్గీయులు = గాదు కుమారుడైన హగ్గీ వంశస్థులు

హాజేరు = రాబోవు కాలమున కనాను దేశపు సరిహద్దుల యదుండు ఒక స్థలము

హానాను = దయ గల దాత, కనికరము గలవాడు

హానూను = కృపగలవాడు లేక అనుగ్రహము పొందినవాడు

హానేషు = ఐగుప్తు దేశమందలి ఒక స్థలము

హాబోరు = సంయుక్తమైనది

హామాను = ప్రసిద్ధి నొందినవాడు

హాము = అల్లకల్లోలము లేక నల్లవాడు

హాము = గలిబిలి లేక సమూహము

హామూలీయులు = యూదా మనువడైన హామూలు సంతతివారు

హాయహష్తారీ= అహస్తారివాడు

హాయి = కుప్ప

హార్‌మెగిద్దోను= మెగిద్దో పర్వతము

హారా = కొండ ప్రదేశము, తెలియబడని ఒక స్థలము

హారాను = వారి దహనము

హారీపు = నింద లేక వరదృతువు

హారీము = ప్రతిష్ఠించినవాడు లేక చితుకముక్కు గలవాడు
హారుము = ఉన్నతుడు లేక గర్విష్ఠుడు
హారూను = శుద్ధిగలవాడు లేక చురుకైనవాడు
హారెతు = చెక్కుట
హారేపు = నిందార్హుడు లేక పీకివేయుట
హారోయే = దీర్ఘదర్శి
హాలహు = బాధ
హాలాకు = నున్నవి కొండ
హాసోరు = కంచె, దొడ్డి
హాసోరు, హద్దాత్త, క్రొత్త హాసోరు = యూదా గోత్ర స్థానమందలి ఒక పట్టణము
హాషుము = ప్రకాశించుట లేక స్థితి గలవాడు
హాషేము = నిర్జనముగా చేయుట, పాడుచేయుట

# హి

హిందూ దేశము = ఇండియా
హిగ్గాయోను = గంభీరధ్వని లేక ధ్యానము
హిజికి = నా బలాఢ్యుడు, నా బలము
హిజ్కియా = యెహోవా బలముగలవాడు లేక యెహోవాయే నా బలము
హిత్తీయుడు = కనాను కుమారుడైన హేతు వంశస్థులు
హిద్దయి = సంతోషము గలవాడు లేక నాశబ్దం
హిద్దెకెలు = టైగ్రిస్ నది
హిన్నోము = ఉచితార్థము లేక తన్ను నిద్రమత్తుగా చేసికొనుట
హియెరాపొలి = యాజకుల పట్టణము
హిల్కీయా = యెహోవాయే నా స్వాస్థ్యము
హిల్లేలు = స్తుతించినవాడు
హివ్వీయుడు = గ్రామస్థులు లేక జీవజలధారలు

# హీ

హీయేలు = దేవుడు సజీవుడు
హీరా = ఘనత వహించినవాడు
హీరాము = పారిపోయిన రంగు
హీలేను = యూదా గోత్ర స్వాస్థ్యములో నుండి లేవీయుల కియ్యబడిన ఒక పట్టణము

# హు

హుక్కోకు = నొసటి వ్రాత
హుప్పా = కప్ప, కాపుదల
హుప్పీము = పై కప్ప లేక కాపుదల
హుమ్తా = బల్లులు ఉనికి
హుమెనైయు = వివాహ దేవతకు సంబంధించినది
హుల్దా = అడవిపిల్లి, ముంగిస
హుషాతీయుడు= హూషా నివాసి లేక యూదా వంశస్థుడైన హూషా సంతతివాడు
హుషాము = ఆతురత, తొందర
హుషీము = తొందరపడువాడు లేక భాగ్యవంతుడు

# హూ

హూరాము = ఘనుడు, స్వతంత్రుడు
హూరి = నా ప్రకాశముల ఏక నా బట్టలు నేయువాడు
హూరు = తెలుపు, ప్రకాశము
హూరై = నా తెల్లనిబట్టలు లేక స్వతంత్రుడు
హూలు = గుండ్రము లేక వలయము
హూషాయీయులు = ఆతురత లేక యోగము
హూషై = వేగము గలవాడు, తొందరగా పనిచేయువాడు

# హె

హెజీరు = పంది

హెజ్యోను = దర్శనము

హెజ్రో, హస్రై = కంచెవేసినవాడు, అతని ఆవరణం

హెత్లోను = దుర్గము

హెఫ్సీబా = ఇష్టురాలు

హెపెరీయులు= గిలాదు కుమారుడైన హెపెరు వంశస్థులు

హెపెరు = గొయ్యి, గుంట

హెబ్రీ భాష = యూదుల భాష

హెబ్రీయుడు = అద్దరి నుండి వచ్చినవాడు

హెబ్రీయులు = అబ్రాహాము వంశస్థులు

హెబెరీయులు= అషేరు వంశస్థుడైన హెబెరు వంశస్థులు

హెబెరు = సహవాసము, సమూహము

హెబ్రోనీయులు = కహాతు కుమారుడైన హెబ్రోను వంశస్థులు

హెబ్రోను = సహవాసము లేక వాగు

హెమ్దాను = సొగసు లేక మనోహరము

హెర్మా = ద్విభాషి లేక అదృష్టము కలుగ జేయువాడు

హెరెషు = శిల్పి, చిత్రకారుడు

హెరెసు = సూర్యుడు

హెర్మే = ద్విభాషి లేక అదృష్టము కలుగ జేయువాడు

హెర్మొగెనే = హెర్మే సంతతివాడు లేక అదృష్టమైన జననము

హెరోదియోను= పరాక్రమము గలవాడు

హెర్మోను = పరిశుద్ధమైనది

హెలకీయులు= మనష్షే గోత్రికుడైన హెలెకు వంశస్థులలోనొకడు

హెలకు = భాగము, వంతు

హెల్కత్హస్సూరీము = పదునుకత్తులు, వాడి గల కత్తుల పొలము

హెల్కతు = నునుపు

హెల్కయి = నున్ననిది లేక నా వంతులు

హెల్దయి = నా కాలము లేక బలముగలది

హెలా = వ్యాధి లేక తప్పు

హెల్బా = ఫలవంతమైన ప్రదేశము

హెలెపు = మార్పు

హెల్బోను = ఫలవంతమైనది

హెష్బోను = తెలివి

హెష్మోను = ఫలవంతమైన దేశము

హెసెదు = కనికరముగలవాడు

హెస్రోనీయులు = హెస్రోను వంశస్థులు

హెస్రోను = కంచెతో చుట్టబడినది

# హే

హే = హెబ్రీ అక్షరములలో అయిదవది

హేగే = ధ్యానము

హేత్ = హెబ్రీ అక్షరములలో నెనిమిదవది

హేతు = భయము, భయంకరుడు

హేన = కదలింపబడినది లేక పల్లము

హేనాదాదు = హోదాదు అనుగ్రహము

హేను = కృప, కటాక్షము, అనుగ్రహము

హేబెలు = అస్థిరత, వ్యర్థమైనది

హేమాను = నమ్మదగినవాడు, కుడిచేతివాడు

హేయమను పర్వతము = యూదా ప్రజలు అపవిత్రపరచిన నొక కొండ

హేరోదియ = శూరురాలు

హేరోదీయులు = యూదులలో రాజ్యాంగ సంబంధమైన ఒక శాఖ

హేరోదు = శూరుడు

హేలాము = యొర్దాను నదికిని, ఫరాతు నదికిని మయము నందలి ఒక గ్రామము
హేలీ = ఉన్నతుడు
హేలెదు = యుగము, లోకము
హేలెబు = క్రొవ్వు
హేలెము = మొత్తువాడు, దెబ్బ లేక స్వప్నము
హేలెస్సు = యుద్ధసన్నద్ధుడు లేక చురుకుదనము
హేలోను = బలవంతుడు లేక వేదనపడినవాడు

## హెు

హెుగ్లా = కౌజుపిట్ట, కొండకాటిగాడు పక్షి
హెురొనయీము = రెండు లోయలు

## హో

హోఫ్నీ = నా పిడికిలి
హోతాను = ముద్ర
హోతాము = ముద్ర లేక నిశ్చయించు శక్తి
హోతీరు = సమృద్ధి, హెచ్చింపు
హోదవ్యా = యెహోవా మహిమ లేక యెహోవా ఘనపరచును
హోదీయా = యెహోవా నా మహిమ
హోదు = మహాత్మ్యము
హోదెషు = అమావాస్య
హోబా = పొంచియుండు స్థలము
హోబాబు = ప్రియుడు, ప్రేమగలవాడు
హోమాము = చితుకగొట్టబడిన వాడు లేక లయపరచువాడు
హోర్ హగ్గిద్గాదు = చీలిన కొండ
హోరాము = ఉన్నతుడు
హోర్మా = ప్రతిష్ఠితమైనది లేక నిర్మూలమైనది

హోరీ = ఘనుడు లేక గుహ నివాసి
హోరీయులు = హోరీ వంశస్థులు
హోరు = మిద్యాను రాజులలో నొకడు
హోరేబు = ఎడారి
హోరేము = ప్రతిష్ఠించబడినది
హోరోనీయుడు= మోయాబు దేశమందలి హోరొనయిము పట్టణస్థుడు
హోలోను = ఇసుక ప్రదేశము
హోషయా = యెహోవా రక్షించుము
హోషామా = వినువాడు యెహోవా
హోషేయ = రక్షణ లేక యెహోవా రక్షించును
హోసన్నా = యెహోవా ఆలకించుము లేక రక్షించమని ప్రార్థించుచున్నాము
హోసా = ఆశ్రయమందు చొచ్చుట
హోసా = నమ్మకము, ఆశ్రయము
హోహాము = అయ్యో నలుగ గొట్టినవాడు